RNI No. APTEL/2006/17880 www.bharathasakthi.com



# భారత శక్తి®

తెలుగు దినపత్రిక
VOICE OF INDIAN
Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal



సంపుటి: 19 సంచిక:199 హైదరాబాద్, ఆదివారం, 9 ఫిబ్రవరి 2025 పేజీలు: 12 వెల: 1.00

## ఢిల్లీ అభివృద్ధిని పరుగులు తీయిస్తా: మోదీ

న్యూఢిల్లీ: దశాబ్దం పాటు పాలన సాగించిన ''ఆప్'' ప్రభుత్వానికి ఉద్వాసన పలికి ఢిల్లీ ఓటర్లు బీజేపీకి పట్టం కట్టారు. 70 సీట్లలో బీజేపీ 48 సీట్లలో ఘనవిజయం సాధించడంతో పార్టీ



ప్రధాన కార్యాలయంలో శనవారం సాయంత్రం విజయోత్సవం నిర్వహించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి పెద్దఎత్తున కార్యకర్తలు, నాయకులు స్వాగతం పలికారు. పార్టీ కార్యకర్తలు జెండాలు ఊపుతూ, నినాదాలు హోరెత్తింది. కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, ఇతర సీనియర్ నేతలు ఈ విజయోత్సవంలో పాల్గొన్నారు.

ప్రధానమంత్రి "యమునా మాయి కీ జై" అనే నినాదంతో తన ప్రసంగాన్ని ప్రారంభించారు. ఆప్‌దా ప్రభుత్వం నుంచి విముక్తులై బీజేపీ పాలనా శకం ప్రారంభం కానుండటంతో ఢిల్లీ ప్రజలు ఎంతో ఉపశమనంతో, ఉల్లాసంగా ఉన్నారని అన్నారు. ''21వ శతాబ్దంలో సేవ చేసుకునే భాగ్యం కల్పించాలని ఢిల్లీ వాసులందరికీ లేఖ రాశాను. ఈరోజు ఢిల్లీ ప్రజలంతా నాపై విశ్వాసం ఉంచినందుకు శిరస్సు వంచి అభివాదం చేస్తున్నాను. ప్రజలంతా ఎంతో ప్రేమతో ఆశీర్వదించారు. ఇందుకు ప్రతిగా ఢిల్లీ శ్రీఘ్ర అభివృద్ధికి పాటుపడతానిని హామీ ఇస్తున్నాను'' అని మోదీ అన్నారు.

అభివృద్ధి, విజన్, నమ్మకం గెలిచింది

అభివృద్ధి, విజన్, నమ్మకానికి దక్కిన విజయమే ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో సాధించిన విజయమని మోదీ అన్నారు. గందరగోళం, దురహంకారం, వంచనా రాజకీయాలను ఢిల్లీ ప్రజలు ఈరోజు తిప్పికొట్టారని, ఈ విజయం అవిశ్రాంతంగా పోరాడిన ప్రతి బీజేపీ కార్యకర్తకు దక్కుతుందని అభినందించారు. మార్పు కోరుతూ ఢిల్లీ ప్రజలు ఇచ్చిన తీర్పు కేవలం సిటీగా పరిమితం కాదని, యావద్దేశానికి వర్తించే చరిత్రాత్మక తీర్పు అని మోదీ శ్లాఘించారు. భిన్న సంస్కృతులకు నిలయమైన ఢిల్లీని 'మినీ హిందుస్థాన్' అని కొనియాడారు.

## అరవింద్ కేజ్రీవాల్ ఓటమి.. ఢిల్లీ ఎన్నికల్లో సంచలనం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8,(న్యూస్ పల్స్)

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో సంచలనాలు చోటు చేసుకుంటున్నాయి. ఆమ్ ఆద్మీ పార్టీ నేషనల్ కన్వీనర్, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఓటమి పాలయ్యారు. న్యూఢిల్లీ నియోజకవర్గంలో పోటీ చేసిన అరవింద్ కేజ్రీవాల్.. బీజేపీ అభ్యర్థి పర్వేష్ వర్మ చేతిలో పరాజయం పాలయ్యారు. 3182 ఓట్ల తేడాతో కేజ్రీవాల్‌ను పర్వేష్ వర్మ ఓడించారు. మరోవైపు.. ఢిల్లీ మాజీ ఉపముఖ్యమంత్రి మనీష్ సిసోడియా, మాజీ మంత్రి సత్యేందర్ జైన్ కూడా ఓటమి చెందారు. ఢిల్లీ మద్యం పాలసీ కేసులో భాగంగా అరెస్ట్ అయి జైలుకు వెళ్లిన ఈ ముగ్గురు నేతలు ఓటమి పాలు కావడం.. ఆ పార్టీని కోలుకోలేని దెబ్బకొట్టినట్లయింది. ఈ ముగ్గురు నేతలు ఎన్నికల కౌంటింగ్ ప్రారంభం నుంచి ఓసారి ఆధిక్యంలోకి.. మరోసారి వెనుకంజలోకి వెళ్లడం గమనార్హం.మరోవైపు.. జంగ్‌పురా నియోజకవర్గం నుంచి పోటీ చేసిన మనీష్ సిసోడియా కూడా ఘోర పరాజయాన్ని మూటగట్టుకున్నారు. బీజేపీ అభ్యర్థి తర్వీందర్ సింగ్ మార్వా చేతిలో మనీష్ సిసోడియా ఓడిపోయారు. ఇక షాకూర్ బస్తీ నియోజకవర్గం నుంచి పోటీ చేసిన మరో మాజీ మంత్రి సత్యేందర్ జైన్ కూడా ఘోర ఓటమిని చవి చూశారు. దాదాపు 20 వేల ఓట్ల తేడాతో బీజేపీ అభ్యర్థి కర్నైల్ సింగ్ చేతిలో సత్యేందర్ జైన్ పరాభవం పాలయ్యారు.ఢిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌ను ఓడించిన పర్వేష్ వర్మ.. బీజేపీ ముఖ్యమంత్రి రేసులో ఉండటం గమనార్హం. ఢిల్లీలో బీజేపీ గెలుపు ఖరారు కావడంతో.. అరవింద్ కేజ్రీవాల్‌ను ఓడించిన పర్వేష్ వర్మకు సీఎం సీటు దక్కే అవకాశాలు ఉన్నాయని బీజేపీ వర్గాల్లో తెగ చర్చ జరుగుతోంది. ఢిల్లీలో ఆమ్‌ఆద్మీపై బీజేపీ దూకుడుగా ప్రచారం చేసింది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో విపక్షాల అనైక్యత కూడా బీజేపీకి కలిసివచ్చింది.



ఇండియా కూటమి ఓట్ల చీలికతో బీజేపీ లాభపడింది. ఆమ్‌ఆద్మీకి, కాంగ్రెస్‌కి కలిపి 50శాతం వరకు ఓట్ షేరింగ్ వచ్చాయి. కానీ విడివిడిగా పోటీపడటంతో ఆమ్‌ఆద్మీ ఓడిపోయింది. బీజేపీ కంటే ఇండియా కూటమికి ఎక్కువ ఓట్లు వచ్చినా విడిగా పోటీచేయడం వల్ల ఫలితం మారింది.ఈ నేపథ్యంలోనే బీజేపీ అగ్రనేత, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాతో పర్వేష్ వర్మ భేటీ కావడం ఇప్పుడు ఢిల్లీ రాజకీయాల్లో కీలక పరిణామంగా మారింది. దీంతో ఢిల్లీ సీఎం ఆయనే అనే ఊహాగానాలకు బలం చేకూరింది.

ఒమర్ అబ్దుల్లా ట్వీట్

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రారంభ ట్రెండ్స్‌లో, భారతీయ జనతా పార్టీ మెజారిటీ సాధిస్తున్నట్లు కనిపిస్తోంది. అదే సమయంలో, ఆమ్ ఆద్మీ పార్టీ బీజేపీ నుంచి గట్టి పోటీని ఎదుర్కొంటోంది.బీజేపీ 43 స్థానాల్లో, ఆప్ 26 స్థానాల్లో ఆధిక్యంలో ఉన్నాయి. కాంగ్రెస్ ఒక స్థానంలో ఆధిక్యంలో ఉంది. ఢిల్లీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి 36 సీట్లు అవసరం. ఈ నేపథ్యంలో ఢిల్లీలో ప్రభుత్వ ఏర్పాటుకు కావల్సిన మేజిక్ ఫిగర్‌ను బీజేపీ దాటేసినట్లు కనిపిస్తుంది. అయితే తుది ఫలితాల ఏ విధంగా ఉంటాయన్నదీ ఆసక్తికరంగా మారింది.ఢిల్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వం పేలవమైన పనితీరుపై ప్రతిపక్ష వర్గాల మధ్య మేధోమథనం తీవ్రమైంది. ఇండియా అలయన్స్‌లో ముఖ్యమైన భాగస్వామి అయిన నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ నేత, జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఢిల్లీ ఫలితాలపై సోషల్ మీడియా వేదికగా పోస్ట్‌ను పంచుకున్నారు. గతంలో ట్విట్టర్‌లో ఉండే చీ లో ఒక ఐతిట ని షేర్ చేసిన ఒమర్ అబ్దుల్లా, "మీలో మీరు మరింత పోరాడండి" అని రాశారు. దీని ద్వారా, ఎన్నికల సమయంలో ఇండియా అలయన్స్‌లో స్పష్టంగా కనిపించిన విభేదాలపై ఆయన వ్యంగ్య వ్యాఖ్య చేశారు. ఇంకా కొట్లాడుకోండి, ఇంకా దారుణ ఫలితాలు చూస్తారంటూ ఒమర్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఢిల్లీ ఫలితాలపై స్పందిస్తూ.. రామాయణం వీడియోని షేర్ చేశారు ఒమర్ అబ్దుల్లా..

## సీఎం రేసులో పర్వేష్ వర్మ


న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8, (న్యూస్ పల్స్)

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో న్యూ ఢిల్లీ నియోజకవర్గం నుండి భారతీయ జనతా పార్టీ అభ్యర్థి పర్వేష్ సాహిబ్ సింగ్ వర్మ మాజీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్‌ను ఓడించారు. పర్వేష్ వర్మ తొలిసారిగా మే 2014లో 16వ లోక్‌సభకు ఎన్నికయ్యారు. ఆ తర్వాత 2019 జాతీయ ఎన్నికలలో తిరిగి ఎన్నికయ్యారు. గత లోక్‌సభ ఎన్నికలకు దూరంగా ఉన్న పర్వేష్ వర్మ.. తాజా ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో న్యూ ఢిల్లీ నియోజకవర్గం నుంచి బీజేపీ అభ్యర్థిగా బరిలోకి దిగి, ఆప్ అధినేత కేజ్రీవాల్‌పై విజయం సాధించారు.బీజేపీ సీనియర్ నేత, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి సాహిబ్ సింగ్ వర్మ కుమారుడే పర్వేష్ వర్మ. దేశ రాజధానిలోని అత్యంత ప్రభావవంతమైన రాజకీయ కుటుంబాలలో ఒకరు. అతని మామ ఆజాద్ సింగ్ ప్రస్తుతం ఉత్తర ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్‌గా ఉన్నారు. 1977 నవంబర్ 7న జన్మించిన వర్మ, ఆర్కే పురంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో చదువుకున్నారు. ఆ తర్వాత ఢిల్లీ విశ్వవిద్యాలయంలోని కిరోరి మాల్ కాలేజీలో చేరారు. ఫోర్ స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ నుండి మాస్టర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ డిగ్రీని కూడా పొందారు.తొలిసారిగా 2013 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ టికెట్‌పై మెహ్రౌలి నియోజకవర్గం నుండి పోటీ చేశారు. మెహ్రౌలి నియోజకవర్గం నుండి పోటీ చేసి కాంగ్రెస్ ప్రత్యర్థి యోగానంద్ శాస్త్రిని ఓడించారు. ఆయన 2014 లోక్‌సభ ఎన్నికల్లో పశ్చిమ ఢిల్లీ నియోజకవర్గం నుండి ఎంపీగా విజయం సాధించారు. 2019లో తిరిగి ఇదే నియోజకవర్గాన్ని మరోసారి నిలబెట్టుకున్నారు.

## బీజేపీకి చంద్రబాబు బూస్ట్...

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8, (న్యూస్ పల్స్)

ఢిల్లీ ఎన్నికల ఫలితాలు ఒక్కొక్కటిగా వెలువడుతున్నాయి. బీజేపీ వర్సెస్ ఆమ్ ఆద్మీ పార్టీల మధ్య ఉత్కంఠ భరితంగా ఫలితాలు వెలువడుతున్నాయి. అయితే ఇక్కడే ఏపీ సీఎం చంద్రబాబు పేరు మార్మోగుతోంది. ఢిల్లీ ఎన్నికలకు బాబు ప్రచారం సాగించిన విషయం తెలిసిందే. బాబు ప్రచారం సాగించిన నియోజకవర్గాల్లో అక్కడి బీజేపీ అభ్యర్థులు ఫలితాలలో ముందంజలో ఉన్నారు. దీనితో ఢిల్లీ ఫలితాలలో బాబు హవా సాగుతోందని అక్కడి మీడియా కోడై కూస్తోంది. మహారాష్ట్ర ఎన్నికలకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రచారం సాగించి బీజేపీకి అక్కడ బూస్ట్ ఇస్తే, ఢిల్లీలో బాబు కూడ బీజేపీకి బూస్ట్ ఇచ్చారని ఆయా పార్టీల క్యాడర్ ప్రచారం సాగిస్తోంది.మహారాష్ట్ర ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటిన విషయం తెలిసిందే. అక్కడి ఎన్నికల ప్రచారంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు. అక్కడే స్థిరపడ్డ తెలుగువారిని ఉద్దేశించి పవన్ చేసిన ప్రసంగం నాడు వైరల్ గా మారింది. పవన్ చేసిన ప్రసంగమే తమ



గెలుపుకు కారణమని అక్కడి ఎమ్మెల్యేలు కూడ పవన్ ఫోటోతో ఫ్లెక్సీలు కూడ వేశారు. అలా మహారాష్ట్ర ఎన్నికల్లో పవన్ సత్తా చాటితే, ఢిల్లీ ఎన్నికల్లో సీఎం చంద్రబాబు హవా సాగిందని ప్రచారం ఊపందుకుంది.ఢిల్లీ ఎన్నికలను బీజేపీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న విషయం అందరికీ తెలిసిందే. ఆమ్ ఆద్మీ వర్సెస్ బీజేపీ మధ్య ఎన్నికల సమరం రసవత్తరంగా సాగింది. అయితే ఇక్కడే ఢిల్లీలో స్థిరపడ్డ తెలుగువారిని ఆకర్షించేందుకు బీజేపీ పెద్ద ప్లాన్ వేసింది. మహారాష్ట్ర లో పవన్ ను రంగంలోకి దింపిన బీజేపీ, ఢిల్లీ ప్రచారానికి సీఎం చంద్రబాబును రంగంలోకి దింపింది. ఢిల్లీలోని షాదారా, విశ్వాస్ నగర్, సంగం విహార్, సహాద్ర వంటి ప్రాంతాల్లో బీజేపీకి మద్దతుగా ప్రచారం సాగించారు బాబు. ఈ నేపథ్యంలో బాబు ట్రెండ్ తో ఆయా స్థానాల్లో బీజేపీ అభ్యర్థులు ఫలితాలలో ముందంజలో ఉన్నారట.బాబు తన ప్రచారంలో.. బీజేపీ చేపట్టిన అభివృద్ధి పథకాలపై ప్రసంగించారు. అలాగే గత ప్రభుత్వ హయాంలో ప్రజలు ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నారని, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీకి పట్టం కట్టాలని బాబు ప్రచారం సాగించారు. తెలుగు వారు స్థిరపడ్డ ప్రాంతాలు కావడంతో బాబు చేసిన ప్రచారం బీజేపీకి బూస్ట్ ఇచ్చిందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. మొత్తం మీద ఏపీ సీఎం చంద్రబాబు ఢిల్లీ ఫలితాలలో తన మార్క్ చూపినట్లేనని ప్రచారం సాగుతోంది.

## పక్కా ప్లాన్... మధ్య తరగతి ప్రజలు

### కమలానికి కలిసొచ్చిన కాలం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8, (న్యూస్ పల్స్)

మూడు పర్యాయాలు దేశంలో అధికారాన్ని దక్కించుకున్నా? దేశ రాజధాని ఢిల్లీలో మాత్రం జెండా ఎగరవేయలేకపోయిన భారతీయ జనతా పార్టీ.. ఈసారి మాత్రం అనుకున్న లక్ష్యాన్ని చేరుకుంది. మూడోసారి అధికారంలోకి వచ్చినప్పటి నుంచే ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు కోసం పక్కా ప్రణాళికతో ముందుకు సాగిన బీజేపీ.. ఈసారి ఆప్‌కు ఏ మాత్రం ఛాన్స్ ఇవ్వకుండా అధికారాన్ని తమ సొంతం చేసుకుంది. ఇందుకోసం పక్కా సోషల్ ఇంజినీరింగ్ చేపట్టడంతో పాటు ఆప్‌కు ధీటుగా హామీలను ఇచ్చింది కమలం పార్టీ.ఇక ఇండియా కూటమి చీలిక కూడా ఢిల్లీలో ఆప్‌కు నష్టం కలిగించిందని ఫలితాల సరళి స్పష్టం చేస్తోంది. ఈ ఎన్నికల్లో ఆప్‌తో పొత్తుకు కాంగ్రెస్ ముందుకొచ్చినా.. అందుకు కేజ్రీవాల్ నో చెప్పారు. దీంతో కాంగ్రెస్ సొంతంగా పోటీ చేసింది. దాదాపు 7శాతానికి పైగా ఓటింగ్‌ను దక్కించుకుంది. ప్రభుత్వ వ్యతిరేక ఓటును కాంగ్రెస్ ఎంతో కొంత చీల్చడం కూడా బీజేపీకి కలిసొచ్చింది. ఆప్, కాంగ్రెస్‌కి కలిపి 50శాతం వరకు ఓట్ షేరింగ్ వచ్చినట్టు కనిపిస్తోంది. ఇక సొంతంగా పోటీ చేసిన బీజేపీ 48శాతం ఓట్లతో 40కి పైగా సీట్లను గెలుచుకుంది. బీజేపీ కంటే ఇండియా కూటమికి ఎక్కువ ఓట్లు వచ్చినా విడివిడిగా పోటీచేయడం వల్ల గెలుపు సాధ్యంకాలేదు.ఇక గెలుపు కోసం క్షేత్రస్థాయిలోనూ బీజేపీ పక్కా వ్యూహంతో ముందుకు సాగింది. ప్రతి బూత్‌లో కనీసం 50శాతం ఓట్లు సాధించేలా కార్యకర్తలకు లక్ష్యాన్ని నిర్దేశించింది. అసెంబ్లీ స్థాయిలో గతంలో సాధించిన కంటే 20 వేల ఓట్లను అధికంగా సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ మేరకు పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అధిష్ఠానం దిశానిర్దేశం చేసింది. గత కొన్ని నెలలుగా బూత్ స్థాయిలో ఓటర్ల జాబితాను బీజేపీ క్షుణ్ణంగా పరిశీలించింది. పార్టీ అనుకూల, వ్యతిరేక ఓటర్లపై కచ్చితమైన అంచనాకు వచ్చింది. తద్వారా వ్యతిరేక ఓటర్లను తమవైపు ఆకర్షించేందుకు వారితో చర్చలు జరిపేందుకు ఆ పార్టీకి అవకాశం





దక్కింది.ఇక కరోనా సమయంలో ఇతర రాష్ట్రాలకు చెందిన చాలా మంది ఢిల్లీ వదలి తమ స్వస్థలాలకు వెళ్లిపోయారు. ఓటర్ల జాబితా ప్రకారం పార్టీ కార్యకర్తలు వారందరికీ ఫోన్లు చేసి ఓటు వేసేందుకు పిలిపించారు. వీరిలో ప్రధానంగా ఉత్తర్రప్రదేశ్, బిహార్, ఝార్ఖండ్, ఉత్తరాఖండ్ నుంచి వచ్చి దిల్లీలో ఉంటున్న ప్రజలపై బీజేపీ దృష్టి సారించింది. వారి ఓట్లను చాలా కీలకంగా భావించిన పార్టీ అధిష్ఠానం ఆయా రాష్ట్రాలకు చెందిన నేతలను ప్రచారకర్తలుగా నియమించింది. ఇది కూడా బీజేపీ గెలుపులో కీలకమనే చెప్పాలి.బూత్, నియోజకవర్గ స్థాయిలో పరిస్థితులను గమనించేందుకు జాతీయ స్థాయి నాయకులకు పార్టీ అధిష్ఠానం కీలక బాధ్యతలు అప్పగించింది. కేంద్ర మంత్రులు, పక్క రాష్ట్రాల్లోని పార్టీ ముఖ్య నేతలకు నిర్దిష్టమైన బాధ్యతలు అప్పగించింది. కేంద్రమంత్రులు ఒక్కొక్కరికీ రెండు నియోజకవర్గాలను కేటాయించి అక్కడ తీసుకుంటున్న ప్రతి నిర్ణయానికీ వారే బాధ్యులని స్పష్టం చేసింది. క్షేత్ర స్థాయిలో పని చేసే బృందం ప్రతిరోజూ అధిష్ఠానానికి నివేదిక ఇచ్చేలా స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గాన్ని ఃఏఖ కొన్ని క్లస్టర్లుగా విభజించింది. వీటిలో మురికివాడలు, అనధికార కాలనీలు, వీధి వ్యాపారులు ఎక్కువగా నివసించే ప్రాంతాలపై దృష్టి సారించింది. ప్రతి ఇంటికీ వెళ్లి వారి సమస్యలు తెలుసుకొని, అధికారంలోకి వస్తే వాటిని పరిష్కరిస్తామని స్పష్టమైన హామీలు ఇస్తోంది. ఈ ప్రక్రియలో ఆర్ఎస్ఎస్ కీలకంగా వ్యవహరించింది.ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కమల వికాసానికి ఆ పార్టీ ఆ ఇచ్చిన హామీలు అత్యంత కీలకమని చెప్పాలి. గతంలో ఎన్నడూ లేని విధంగా సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ తమ మేనిఫెస్టోనూ ప్రకటించింది బీజేపీ. ఓటర్లను తమ వైపు తిప్పుకునేందుకు మూడు విడతల్లో మేనిఫెస్టో ప్రకటించిన కమలం పార్టీ ఎన్నడూ లేనంతగా హామీల వర్షం కురిపించింది. పేద కుటుంబాలకు 500 రూపాయలకే వంట గ్యాస్ సిలిండర్, గర్భిణీలకు 21 వేల ఆర్థిక సాయం, సీనియర్ సిటిజన్లకు రూ.2,500 పెన్షన్, వితంతువులు, నిరుపేద మహిళల రూ.2,500 పెన్షన్, అటల్ క్యాంటిన్లతో 5 రూపాయలకే భోజనం, ఆటో–టాక్సీ డ్రైవర్లకు సంక్షేమ బోర్డు, రూ.10 లక్షల జీవిత బీమా, గృహ కార్మికులకు సంక్షేమ బోర్డు, రూ.10 లక్షల జీవిత బీమా, ఢిల్లీ ప్రభుత్వ ఉద్యోగాల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు, స్వయం సహాయక బృందాల్లో పనిచేసే మహిళలకు ?1 లక్ష వరకు వడ్డీ లేని రుణాలు వంటి హామీలతో ఓటర్లను ఆకట్టుకుంది. వీటితో పాటు యమునా నది ప్రక్షాళన వంటి మరికొన్ని హామీలు ఇచ్చింది.కేంద్ర బడ్జెట్‌లో పన్ను మినహాయింపుల అంశం మధ్యతరగతి ఓటర్లు బీజేపీ వైపు మొగ్గేలా చేసినట్టు ఫలితాల సరళిని బట్టి అర్థమవుతోంది. మధ్యతరగతి ఎక్కువగా ఉన్న ఢిల్లీలో బీజేపీకి స్పష్టమైన మెజారిటీ దక్కింది. ఇక ఆప్ ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకత కూడా బీజేపీకి బాగానే కలిసొచ్చింది. ఢిల్లీ లిక్కర్‌స్కామ్, శీష్‌మహల్ వివాదం, అవినీతి, యమునా కాలుష్యం వివాదం ఆప్‌కు ఉన్న క్లీన్ ఇమేజ్‌ను దెబ్బతీసింది. దీనికి తోడు కేజ్రీవాల్ మానసపుత్రికలైన మొహల్లా హాస్పిటల్స్, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యకు ఈసారి ఓటర్లు పట్టం కట్టలేదు

భారత శక్తి
VOICE OF INDIAN

## ప్రపంచాన్ని కుదిపేస్తున్న డీప్ సీక్

డీప్ సీక్ మార్కెట్ లోకి రావడంతోనే సంచలనం రేపింది. వస్తూనే అమెరికా స్టాక్ మార్కెట్ ను గడగడలాడించింది. దీంతో యూఎస్ టెక్ స్టాక్ లను భారీగా అమ్ముకోవాల్సి వచ్చింది. డీప్ సీక్ దెబ్బకు ఎన్విడియా, ఓరాకిల్ తో సహా అనేక మంది బిలియనీర్లు భారీ నష్టాల భారిన పడ్డారు. ఒక రకంగా చెప్పాలంటే చైనా కు చెందిన డీప్ సీక్ ఏఐని చూసి అమెరికా కూడా భయపడింది. చైనాకు చెందిన లియాంగ్ వెన్ ఫెంగ్ అనే వ్యాపారవేత్త ఏఐ కంపెనీ డీప్ సీక్ ఏర్పాటు చేశారు. చైనా తక్కువ ఖర్చుతో డీప్ సీక్ ఏఐని తయారు చేసి ఉచితంగా అందించింది. దీంతో ప్రపంచంలోని టాప్ టెక్ కంపెనీల స్టాక్ పతనమయ్యాయి. ఇంతటి సంచలనం రేపిన డీప్ సీక్ ఏఐ వాడకాన్ని పలు దేశాలు నిషేధించాయి. చైనా తీసుకువచ్చిన డీప్ సీక్ ఏఐ ప్రపంచ వ్యాప్తంగా ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ పరిశ్రమను కుదిపేసింది. చాట్ జీటీపీకి ప్రధాన ప్రత్యామ్నాయంగా తెరపైకి వచ్చింది. కానీ కొద్ది రోజుల్లోనే ఈ చైనీస్ స్టార్టప్ అనేక నియంత్రణ సంస్థల నుంచి వ్యతిరేకతను ఎదుర్కొంది. మన దేశంలో ఆర్థిక మంత్రిత్వ శాఖ తన ఉద్యోగులను డీప్ సీక్ వాడవద్దని హెచ్చరించింది. దీని వల్ల సమాచార గోప్యతకు ప్రమాదం ఏర్పడవచ్చని హెచ్చరించింది. ఈ టూల్ వినియోగించడం వల్ల డేటా లీక్ అవుతుందని భావిస్తోంది. మనతో మరికొన్ని దేశాలు కూడా డీప్ సీక్ ఏఐని నిషేధిస్తూ చర్యలు తీసుకున్నాయి. దానిపై పూర్తిస్థాయిలో లేదా ప్రభుత్వ వినియోగ నిషేధం ఉన్న దేశాలు వివరాలు ఇలా ఉన్నాయి. అమెరికాకు ధీటుగా చైనాను నిలిపేందుకే కొత్త చాట్ బాట్ రూపొందించినట్టు చెప్పాడు. డీప్ సీక్ ఉత్పాదక ఏఐ మోడల్ రిలీజ్ వల్ల అమెరికాలోని టెక్ స్టాక్ లలో భారీ అమ్మకాలు జరిగాయి. ప్రముఖ చిప్ కంపెనీ అయిన ఎన్విడియా దాదాపు 600 బిలియన్లు నష్టపోయింది. ఓరాకిల్ చైరమ్ లారీ ఎల్లిసన్ కు 27.6 డాలర్లు, ఎన్విడియా సీఈవో జెన్సన్ హువాంగ్ కు 20.8 బిలియన్ డాలర్ల నష్టం కలిగిందిఇప్పటికే చైనా ఏఐపై అనేక విమర్శలు వచ్చాయి. దాని వల్ల దేశ భద్రతకు ప్రమాదం కలుగుతుందంటూ పలు దేశాలు నిషేధం విధించాయి. ఇప్పుడు మరో కొత్త విషయం ప్రపంచాన్ని షాక్ కు గురి చేస్తోంది. డీప్ సీక్ ఏఐని వాడుకుని హ్యాకర్లు అనేక దారుణాలకు పాల్పడే అవకాశం ఉందని చెబుతున్నారు. తాజా చెక్ పాయింట్ నివేదికలో ఈ విషయాన్ని వెల్లడించారు. డీప్ సీక్ తన కొత్త ఆర్ఐ ఏఐ మోడల్ ను ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేసింది. దీన్ని అనేక మంది యూజర్లు ఇన్ స్టాల్ చేసుకున్నారు. డీప్ సీక్ ఏఐ సేవలను ప్రశంసించారు. ఇదే సమయంలో హ్యాకర్ల కన్ను డీప్ సీక్ ఏఐపై పడింది. వారు దాని సేవలను పూర్తిగా దుర్వినియోగం చేసే అవకాశం ఉందని సమాచారం. ఎందుకంటే హ్యాకర్ కమ్యూనిటీ ప్రస్తుతం డీప్ సీక్, క్వెన్ ద్వారా హానికరమైన కంటెంట్ ను డెవలప్ చేయడానికి ఏఐ సాధనాలను ఉపయోగిస్తున్నారు.ఏఐ టెక్నాలజీ కారణంగా అన్ని రంగాలలో పనులు మరింత సులభమయ్యాయి. ఏ సమస్యకైనా చిటికెలో పరిష్కారం చూపుతున్నాయి. దీనితో అనేక కంపెనీలు ఏఐ సేవలపై ఆధారపడుతున్నాయి. మనుషులకంటే వేగంగా, తప్పులు లేకుండా సమస్యలను పరిష్కరించడం దీని ప్రత్యేకత. అయితే కొత్త ఏఐ మోడళ్లపై అప్రమత్తంగా ఉండాలని భద్రతా నిపుణులు చెబుతున్నారు. చెక్ పాయింట్ సాఫ్ట్ వేర్ టెక్నాలజీస్ లిమిటెడ్ విడుదల చేసే వార్షిక నివేదికను చెక్ పాయింట్ నివేదిక అంటారు. సైబర్ సెక్యూరిటీకి సంబంధించిన అనేక విషయాలను దీనిలో ఉంటాయి. డీప్సీక్ ఏఐ మోడల్ని డీప్సీక్ ఆర్1 అని పిలుస్తున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్వాంటిటేటివ్ ఫైనాన్స్లో స్పెషలైజేషన్ చేసిన ఇంజినీర్, ఎంటర్ప్రెన్యూర్ లియాంగ్ వెన్ఫెంగ్ 2023లో ఈ డీప్సీక్ని స్థాపించారు. డీప్సీక్ సృష్టించడానికి ముందు, ఆయన ఆర్థిక డేటాను విశ్లేషించడానికి ఏఐని ఉపయోగించే హెడ్జ్ ఫండ్కు నాయకత్వం వహించారు.ఇప్పుడు లియాంగ్ బృందంలో అగ్రశ్రేణి చైనా విశ్వవిద్యాలయాలకు చెందిన గ్రాడ్యుయేట్లు ఉన్నారు. ఈ కంపెనీ ఓపెన్సోర్స్ ఏఐ మోడల్స్ని డెవలప్ చేసింది. వాటిని ప్రపంచవ్యాప్తంగా ఉన్న డెవలపర్స్కి ఇచ్చింది. వారు తమ టెక్నాలజీని మెరుగుపరుచుకునేందుకు డీప్సీక్ ఆర్ని వాడుకుంటున్నారు.డీప్సీక్ సంచలనంగా మారడంతో దానిని ఇప్పుడు ఓపెన్ఏఐకి చెందిన చాట్జీపీటీతో పాటు ఇతర ఏఐ మోడల్స్తో పోల్చుతున్నారు. ప్రాంప్ట్కి సమాధానం ఇచ్చే ముందు రీజనింగ్ కూడా ఇస్తుండటం.. ఇతర మోడల్స్కి డీప్సీక్ ఆర్1కి మధ్య ఉన్న ప్రధాన వ్యత్యాసం. సక్సెస్ఫుల్ ఓపెన్ఏఐ టెక్నాలజీతో ఇది సమానంగా పనిచేస్తుందని సంస్థ చెబుతోంది.ఇక్కడ అసలు విషయం ఏంటంటే.. మోస్ట్ సక్సెస్ఫుల్ ఏఐ మోడల్స్ని రన్ చేసేందుకు సంస్థలు బిలియన్ డాలర్లు ఖర్చు చేస్తుంటే, వాటిల్లో సగం కూడా ఖర్చు చేయకుండానే ఏఐ మోడల్స్ని తీసుకొచ్చింది డీప్సీక్.అంతేకాదు, ప్రత్యర్థి మోడల్స్తో పోల్చితే తన ఆర్ఐ.. మాథ్స్, జీకే, క్వశ్చన్ అండ్ ఆన్సర్ పర్ఫార్మెన్స్లో చాలా బెటర్ అని డీప్సిక్ చెబుతోంది.ప్రపంచ వ్యాప్తంగా సైబర్ దాడులలో 44 శాతం పెరుగుదల నమోదైందని తాజా నివేదికలో తెలిసింది.పంచంలోనే డీప్ సీక్ ఏఐని నిషేధించిన మొదటి దేశం ఇటలీ. గత నెలలోనే ఈ మేరకు చర్యలు తీసుకుంది. దేశంలోని యాప్ స్టోర్ల నుంచి యాప్ ను తొలగించింది. ఆ స్టార్టప్ యూజర్ డేటాను ఎలా నిర్వహిస్తారనే దానిపై ఇటలీ గోప్యతా వాచ్ డాగ్, ఇటాలియన్ డేటా ప్రొటెక్షన్ అథారిటీ (డీపీఏ) సమాచారం కోరిన తర్వాత ఈ నిషేధం అమల్లోకి వచ్చిందితైవాన్ తన ప్రైవేటు పౌరులను డీప్ సీక్ ఏఐ చాట్ బాట్ ను ఉపయోగించకుండా ఇంకా నిషేధం విధించలేదు. కానీ దాని నిబంధనలు చాలా కఠినంగా ఉన్నాయి.

# జగన్ 2.0 ఎలా ఉండబోతోంది....

విజయవాడ, ఫిబ్రవరి 8, వైఎస్ జగన్ జనవరి 11న లండన్ వెళ్లి ఫారిన్‌లో లాంగ్ బ్రేక్ తీసుకున్న తర్వాత యాక్టివ్ అయ్యేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇండియా వస్తూనే డైరెక్ట్ హైదరాబాద్ లేదంటే విజయవాడ కాదు.. బెంగళూరులో ల్యాండ్ అయ్యారు. యలహంక ప్యాలెస్ వెళ్లారు. తాజాగా అమరావతి వచ్చారు. సో ఇప్పుడు మ్యాటర్ జగన్ లండన్ టూర్ కాదు. తాడేపల్లి క్యాంప్ ఆఫీస్ లో విజయవాడ నగరపాలక సంస్థ వైసీపీ కార్పొరేటర్లతో పాటు ముఖ్య నేతలతో భేటీ నిర్వహించడం, అందులో చెప్పిన మాటల చుట్టూ ఇప్పుడు రాజకీయం గరంగరంగా మారింది.ఈసారి వచ్చే జగన్ 2.0 వేరుగా ఉంటుందన్నారు. కార్యకర్తల కోసం జగన్ ఏం చేస్తాడో చూపిస్తానన్నారు. గతంలో పార్టీ శ్రేణులకు ఎక్కువ ఇంపార్టెన్స్ ఇవ్వ లేకపోయానన్నారు. జగన్ 1.0లో కార్యకర్తలకు గొప్పగా చేయలేకపోయా. మొదటే ప్రజలే గుర్తొచ్చారు.. వారికోసమే తాపత్రయపడ్డానన్నారు. ఇప్పుడు కార్యకర్తల్ని చంద్రబాబు సర్కార్ పెడుతున్న ఇబ్బందులు చూస్తున్నానని, వారికి అండగా ఉంటానన్నారు. ఇప్పుడు వస్తున్న క్వశ్చన్ ఏంటంటే ఇన్నాళ్లూ కార్యకర్తల్ని ఎందుకు పట్టించుకోలేదు? విపక్షంలో ఉన్నప్పుడే గుర్తొచ్చారా అన్న పాయింట్స్ తెరపైకి వస్తున్నాయి. అంతే కాదు.. మాజీ సీఎం జగన్ మళ్లీ కలల్లో తేలిపోతున్నారా అన్నది కూడా చర్చనీయాంశమైంది. మనిషి మారలేదా అన్నది పొలిటికల్ సర్కిల్స్ లో చర్చ జరుగుతోంది. ఎందుకంటే ఏపీని వైసీపీ 30 ఏళ్ల పాటు పాలిస్తుందని, కథ మార్చేస్తామని అంటున్నారు.ఇప్పుడు జగన్ పార్టీ కార్యకర్తలకు ఇచ్చిన క్లియర్ కట్ సందేశం ఏంటంటే.. కేసులకు భయపడొద్దు, జైల్లో పెట్టినా తగ్గొద్దు.. రెట్టించిన ఉత్సాహంతో పార్టీకోసం పని చేయాలంటున్నారు. నిజానికి ఇదే కార్యకర్తల కోసం తన తొలి టర్మ్ పాలనలో ఏమీ చేయలేదని జగన్ ఒప్పుకున్నా.. మనస్ఫూర్తిగా చెప్పలేని విషయాలు చాలానే ఉన్నాయన్న టాక్ వినిపిస్తోంది. నిజానికి పవర్ లో ఉన్నప్పుడు తాడేపల్లి ప్యాలెస్ లోకి ఎవరినీ పెద్దగా అనుమతించలేకపోయారు.నిజానికి ఏ లీడరైనా గెలవాలంటే ముఖ్య కారణం గ్రౌండ్ లెవెల్‌లో పని చేసే కార్యకర్తలే. కానీ వైసీపీలో మాత్రం గత ఐదేళ్లు పూర్తిగా రివర్స్. రావాలి జగన్.. మమ్మల్ని కలవాలి జగన్ అంటూ ఒక దశలో కార్యకర్తలు తాడేపల్లి ప్యాలెస్ ముందు నినాదాలు కూడా చేశారు. వైసీపీ ఓడిన తర్వాత కూడా వెళ్లి కలుద్దామన్న వారికి చుక్కెదురు తప్పలేదు. ఇంకా చెప్పాలంటే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక.. తాడేపల్లి ప్యాలెస్ ముందున్న రోడ్లలో ఆంక్షలు తొలగిపోయి సామాన్య జనం రాకపోకలకు వీలు కల్పించారు. గతంలో ఫొటోలు, గుర్తింపు కార్డులు చూపించిన తర్వాతే జనాన్ని రోడ్డుపైకి పోలీసులు అనుమతించే వారు. అదీ పరిస్థితి. నిజానికి జగన్ అసెంబ్లీకి వెళ్లడం లేదు. అక్కడ ప్రజా సమస్యలను ప్రస్తావించడం లేదు. కావాల్సినంత నెంబర్ లేకపోయినా ప్రతిపక్ష హోదా కావాలంటున్నారు. ప్రస్తుతం 11 సీట్లే వైసీపీకి ఉన్నాయి.ఇలాగే చేస్తే ఆ 11 మందిలో కూడా ఉండేదెవరో.. ఊడేదెవరో అన్న డౌట్లు పెరుగుతున్నాయి. ఎందుకంటే సభలో విపక్షం ఉండాలి. అప్పుడే ప్రజా సమస్యలపై చర్చ జరుగుతుంది. కానీ తాను మీడియా ముందే అధికార పక్షాన్ని నిలదీస్తానని జగన్ పట్టుబట్టుక్కూర్చున్నారు. లేటెస్ట్ గా సభలో సీఎం మాట్లాడినంత టైం ఇస్తారా అని క్వశ్చన్ చేస్తున్నారు జగన్. సభలో ఎదురెదురుగా కూర్చుని ఫైటింగ్ చేసుకోవాల్సిన పని లేదని కొత్త ఫార్ములా వినిపిస్తున్నారు. జగన్ 2.0 అంటే ఉన్న 11 సీట్లు కూడా ఖతమే అని టీడీపీ నేతలు కౌంటర్లు వేస్తున్నారుప్రతిపక్షంలో ఉంటే కేసులు మీద పడుతాయి.. అధికారంలోకి వస్తే పోతాయి ఇదే ఫార్ములాతో మాజీ సీఎం జగన్ ఉంటున్నారు. వైనాట్ 175 అన్నారు. తీరా 11కు పరిమితం అయ్యారు. దారి కనిపించడం లేదు. అందుకే కార్యకర్తల రాగం అందుకున్నారా అన్న డౌట్లు పెరుగుతున్నాయి. మరోవైపు జగన్ ప్రతిపక్షంలోకి షిఫ్ట్ అయ్యాక.. మాటి మాటికి బెంగళూర్ టూర్ పెట్టుకుంటున్నారు. అక్కడ ఏం చేస్తున్నారో తెలియదు. ఎవరెవరితో భేటీలు జరుపుతున్నారో తెలియదు. అంతా సీక్రెట్. ఒకప్పుడు చంద్రబాబు, పవన్ మాటి మాటికి పక్క రాష్ట్రాలకు వెళ్తున్నారంటూ విమర్శలు చేసిన జగన్.. ఇప్పుడు అదే రూట్ లో వెళ్తున్నారు. యలహంక ప్యాలెస్‌లో మకాం వేస్తున్నారు. దీనిపైనా అధికార కూటమి పార్టీ నుంచి విమర్శలు ఎదుర్కోవాల్సి వస్తోంది.ఐదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు జరిగిన పనులు, అక్రమాలపై వరుసగా కేసులు నమోదవుతున్నాయి. కూటమి ప్రభుత్వం విచారణలకు ఆదేశిస్తోంది. లేటెస్ట్‌గా లిక్కర్ కేసులో అక్రమాలు వెలుగులోకి తెచ్చేందుకు విజయవాడ సీపీ రాజశేఖర్‌బాబు నేతృత్వంలో సిట్ ఏర్పాటు చేశారు. 2019 అక్టోబరు నుంచి 2024 మార్చి వరకూ మద్యం విధానం ముసుగులో ఏం జరిగింది. ఎవరెవరు ఎంత నొక్కారన్న విషయాలపై సిట్ తేల్చబోతోంది. ఇదే కేసుపై గతేడాది సెప్టెంబర్ 23న ఏపీ సీఐడీ కేసు నమోదు చేసింది. నాటి ప్రభుత్వ పెద్దలకు సన్నిహితులు, బినామీలకు నిర్దేశిత కమీషన్లు చెల్లించిన మద్యం సరఫరా కంపెనీలకే



అత్యధిక శాతం కొనుగోలు ఆర్డర్లు ఇచ్చారన్న ఆరోపణలు ఉన్నాయి. సో దీనిపై పాలకు పాలు నీళ్లకు నీళ్లు తేల్చేయబోతున్నారు. దీనిపైనా జగన్ గరం గరం అవుతున్నారు. మద్యం లింకులకు తమ పార్టీ వాళ్లకు ఏం సంబంధం అంటున్నారు.ఇప్పటికే వైసీపీలో చాలా మందికి కేసుల భయం పట్టుకుంది. నందిగం సురేశ్, కుక్కల విద్యాసాగర్, బోరుగడ్డ అనిల్ లాంటి వారు జైలుకెళ్లారు. సజ్జల విచారణ ఎదుర్కొన్నారు. కేసులు.. కోర్టులు విచారణలంటూ తిరుగుతున్నారు. ఇంకొందరైతే రాష్ట్రం వదిలేసి తమ సొంత పనులు చూసుకునేందుకు వెళ్లిపోతున్నారంటున్నారు. సిచ్యువేషన్ ఇలాగే ఉంటే పార్టీ సంగతేంటన్న ప్రశ్నలూ వస్తున్నాయి. మరోవైపు గత ప్రభుత్వ హయాంలో ఎంతమందిపై అక్రమ కేసులు పెట్టారో గుర్తు చేసుకోవాలని మంత్రి లోకేష్ కౌంటర్ ఇచ్చారు.నాయకుడు ఒకటి చెప్పారంటే దాన్ని కచ్చితంగా ఫాలో అయి అందరికీ ఆదర్శంగా ఉండాలి. కానీ జగన్ విషయంలో అలా జరగడం లేదు. ప్రభుత్వాన్ని నిలదీస్తానంటున్న మాజీ సీఎం అసెంబ్లీకి మాత్రం వెళ్లడానికి ఇష్టం చూపడం లేదు. భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 190 ప్రకారం 60 రోజుల పాటు ఒక ఎమ్మెల్యే సభ అనుమతి లేకుండా అన్ని సమావేశాలకు గైర్హాజరైతే, సభ అతని స్థానాన్ని ఖాళీగా ప్రకటించవచ్చని చెబుతోంది. అయితే 60 రోజుల వ్యవధిని లెక్కించడంలో, సభను ప్రోరోగ్ చేసిన లేదా వరుసగా నాలుగు రోజుల కంటే ఎక్కువ కాలం వాయిదా వేసిన కాలానికి లెక్కలోకి తీసుకోవద్దన్న నిబంధన ఉంది. సో వేటు పడకుండా ఉండాలంటే అసెంబ్లీకి వచ్చి టెక్నికల్ గా సంతకం చేసి వెళ్లేలా చూసుకుంటారన్న టాక్ వినిపిస్తోంది. మొత్తంగా గత ఐదేళ్లలో ఎలా విధ్వంసం చేశారో కూటమి పార్టీలు లెక్కలతో సహా వినిపిస్తున్నాయి. మరి ఏం జరుగుతుందన్నది చూడాలి.

# అమరావతిలో అమ్మేవారు ఏరి

గుంటూరు, ఫిబ్రవరి 8, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాజకీయంగా అనుభవమున్న నేత. ఆర్థికంగా స్థిరపడిన లీడర్. ఆయన ప్రస్తుతం కీర్తి కోసం ప్రయత్నిస్తున్నారు. హైదరాబాద్ లో ఐటీని అభివృద్ధి చేయడం, హైటెక్ సిటీని ఏర్పాటు చేయడంతో పాటు పలు ప్రతిష్టాత్మకమైన సంస్థలను తేవడానికి చంద్రబాబు కారణమని ఎవరైనా ఒప్పుకోక తప్పదు. అదే ఆయనకు ప్రజల్లో ఒకరకమైన ఇమేజ్ తెచ్చిపెట్టింది. చంద్రబాబు పై ప్రజల్లో భరోసా ఏర్పడింది. హైదరాబాద్ నగరం లా మార్చాలన్న తాపత్రయమే ఇప్పుడు కూడా అమరావతి విషయంలో కనపడుతుంది. అయితే హైదరాబాద్ కు, అమరావతికి మధ్య చాలా తేడా ఉందన్న కామెంట్స్ వినపడుతున్నాయి. . అమరావతి ప్రాంతంలో రైతులు ఎవరూ తమ భూములను విక్రయించేందుకు సిద్ధంగా లేరన్నది వాస్తవం. ఎందుకంటే మూడు పంటలు పండే భూములు కావడంతో వారు అప్పటికే జీవితంలో స్థిరపడ్డారు. ఇక్కడి నుంచి ప్రతి రైతు కుటుంబం నుంచి ఒకరు విదేశాల్లో ఉంటున్నారు. ఆర్థికంగా వారికి ఎలాంటి ఇబ్బందులు లేవు. పైగా భూములపై వారికి మక్కువ ఎక్కువ. తాతల నుంచి తమకు సంక్రమించిన భూమిని కోట్ల రూపాయలు వచ్చినా విక్రయించేందుకు సిద్ధంగా లేకపోవడం వల్లనే క్రయవిక్రయాలు జరగడం లేదు. రాష్ట్రమొత్తంగా ఫిబ్రవరి ఒకటో తేదీ నుంచి భూముల విలువల ధరలను పెంచిన ప్రభుత్వం అమరావతి ప్రాంతంలో వారికి మాత్రం మినహాయింపు ఇచ్చింది. అయితే ఇక్కడ క్రయ విక్రయాలు జరగకపోవడానికి రైతులు తమ భూములను విక్రయించడానికి సిద్ధంగా లేకపోవడమే. తాము అమ్మి వచ్చిన డబ్బును భద్రపర్చుకోవాలన్నా లేక బ్యాంకుల్లో జమ చేయాలన్నా వారు ఇష్టపడటం లేదు. తమ తర్వాత తరాల వారికి వారసత్వంగా ఇవ్వాలన్న ఏకైక కోరిక వారిని అమ్మకుండా నిరోధిస్తుందని చెబుతున్నారు. అమరావతిలో భూములను



కొనుగోలు చేసేందుకు అనేక మంది రియల్టర్లు ప్రయత్నిస్తున్నప్పటికీ ఎక్కువ మంది నిరాశతోనే వెనుదిరిగి వెళుతున్నారని చెబుతున్నారు. ఇందుకు ప్రధాన కారణం రైతులు భూముల విక్రయానికి అనాసక్తి కనపర్చడమేనని చెబుతున్నారు. రైతులు తమ భూములను అమ్మకుండా అలాగే ఉంచితే ఈ ప్రాంతం ఎలా అభివృద్ధి అవుతుందన్న ప్రశ్న కూడా సహజంగా తలెత్తుంది... కొత్త నగరం ఆవిర్భవించాలంటే పాత వాసనలు పోవాల్సిందే. కొత్త నీరు రావాలంటే పాత నీరు పోయిన మాదిరిగానే అక్కడ రూపు రేఖలు మారాల్సి ఉంటుంది. కానీ చంద్రబాబు ప్రయత్నాలకు రైతుల నుంచి పెద్దగా సహకారం అందడం లేదు. అయితే ఇది అమరావతి ప్రాంత రైతుల తప్పు కాదన్న వాదనల్లో కూడా నిజముంది. వారు అంత సులువుగా భూములను విక్రయించేందుకు, డబ్బులకు ఆశపడి అమ్మేందుకు ముందుకు రారు. అందుకే అమరావతి ప్రాంతంలో ఇటీవల కాలంలో రిజిస్ట్రేషన్లు కూడా లేవని చెబుతున్నారు. ఒకసారి అమ్ముడు పోయిన భూములు మాత్రమే తిరిగి అమ్ముడవుతున్నాయి తప్పించి కొత్తగా అమ్మేవారు ఇక్కడ లేకపోవడంతో ప్రభుత్వం కూడా ఏం చేయాలో అర్థం కావడం లేదంటున్నారు. ఎత ధర పలికినా రైతుల అనాసక్తి కనపరుస్తుండటంతో భూముల క్రయవిక్రయాలు తగ్గాయని అంటున్నారు. మరి చంద్రబాబు ఈ సమస్యను ఎలా పరిష్కరిస్తారో చూడాలి.

# జిల్లాలకు నోడల్ ఆఫీసర్లు

మార్చి, ఏప్రిల్ నాటికి రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ రికార్డ్ స్థాయిలో 17 వేల మెగావాట్లు దాటుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. వేసవిలో ఏర్పడే డిమాండ్ కు తగ్గట్టుగా విద్యుత్ వ్యవస్థను ఆధునీకరిస్తున్నారు. అవసరమైన చోట్ల డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు చేసి, లైన్లను ఆధునీకరిస్తున్నారు. ప్రతి జిల్లాకు నోడల్ ఆఫీసర్లుగా సీనియర్ ఇంజనీర్లను నియమించారు. ఎలాంటి ఇబ్బంది వచ్చినా స్పందించేలా విద్యుత్ కంట్రోల్ రూమ్1912ను పటిష్టం చేశారు. ఇక ఫ్యాన్లు, ఏసీల వాడకం తప్పని సరి అయింది. ఉదయం వేళ చలిగాలుల తీవ్రత కూడా ఎక్కువగా ఉండటంతో గీజర్ల వాడకం పెరిగిపోయింది. దీంతో ఒక్కసారిగా విద్యుత్తు డిమాండ్ పెరిగిపోయింది. దీంతో విద్యుత్తు శాఖ అధికారులు అనధికారిక కోతలను అమలు చేస్తున్నారని ప్రజలు భావిస్తున్నారు. మళ్లీ ఇన్వెర్టర్ల కాలం వచ్చేసిందంటూ నెట్టింట కామెంట్స్ వినపడుతున్నాయి. విద్యుత్తు సరఫరా సక్రమంగా లేకపోతే మాత్రం రేవంత్ సర్కార్ కు బ్యాడ్ నేమ్ మాత్రం వచ్చి ఎన్ని పథకాలు అమలు చేసినా తుడిచిపెట్టుకుపోతుందన్న వ్యాఖ్యలు సొంత పార్టీ నుంచే వినిపిస్తున్నాయి. మరి రేవంత్ రెడ్డి ఇప్పటికైనా విద్యుత్తు విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకుని వేసవిలో విద్యుత్తు సరఫరాలో అంతరాయం లేకుండా అధికారులను ఆదేశించాలని ప్రజలు కోరుతున్నారు.

======================

# ఆ ముగ్గురిలో ఎవరికి...ఉత్తరాంధ్ర పీఠంపై ఆశలు

విశాఖపట్టణం, ఫిబ్రవరి 8, వైసీపీ సభ్యత్వానికి, ఎంపీ పదవికి రాజీనామా చేశారు విజయసాయిరెడ్డి. దీంతో ఫ్యాన్ పార్టీలో ఆయన శకం ముగిసింది. ఆయన రాజీనామాతో ఉత్తరాంధ్ర నేతలు సంబరాలు చేసుకున్నారు. స్థానికేతర నాయకుడ్ని తమ నెత్తిన రుద్దుతున్నారంటూ కొందరు గుర్రుగా ఉన్నారు. సాయిరెడ్డి వెళ్లిపోవడంతో నేతలు రిలీఫ్‌గా ఫీలవుతున్నారు. ఈసారి ఉత్తరాంధ్ర కో–ఆర్డినేటర్ పదవి తమ ప్రాంతం వారికి దక్కుతుందనే ఆలోచనలో ఉన్నారు విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల నేతలు.ఈ పదవికి ఉత్తరాంధ్ర నుంచి ముగ్గురు నేతలు పోటీపడుతున్నారట. తొలుత ఈ పదవి వైవీ సుబ్బారెడ్డి అప్పగించాలని ప్లాన్ చేసిందట వైసీపీ హైకమాండ్. కాకపోతే ఉత్తరాంధ్ర నేతల నుంచి తీవ్ర అభ్యంతరం వ్యక్తమైనట్టు సమాచారం. వైవీ హయాంలో కేవలం రెండు సీట్లకు పార్టీ పరిమితమైందని, ఆయనకు ఇస్తే కేడర్ చెదిరిపోయే ప్రమాదముందని నేతలు అధిష్టానం వద్ద ప్రస్తావించారట. ఆ పదవికి ఉత్తరాంధ్ర నేతలను నియమించాలనే ఆలోచన చేస్తోంది.ఉత్తరాంధ్ర రీజినల్ కో–ఆర్డినేటర్ పదవికి ముగ్గురు నేతలు రేసులో ఉన్నట్లు తెలుస్తోంది. వారంతా మాజీ మంత్రులే కావడం గమనార్హం. ఒకరు ధర్మాన ప్రసాదరావు, మరొకరు బొత్స సత్యనారాయణ, ఇంకొకరు గుడివాడ అమర్నాథ్. తొలుత ఈ పదవిని ధర్మాన ప్రసాదరావు లేదా కృష్ణదాస్‌కు ఇవ్వాలని భావించిందట. తర్వాత ఏమైందోగానీ వెనక్కి తగ్గిందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

ఓటమి తర్వాత ప్రసాదరావు పార్టీలో యాక్టివ్‌గా లేరు. కేడర్‌ను పలకరించిన పాపాన పోలేదు. జగన్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశాలకు, ఆందోళన కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. ఒకవేళ ఆ పదవి ఇచ్చినా న్యాయం చేస్తారన్న నమ్మకం నేతల్లో కనిపించలేదు.మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ పేరు వెలుగులోకి వచ్చింది. తొలుత ఆయనను ఆ పదవి ఇవ్వాలని భావించినా, ఎందుకోగానీ ఆ పార్టీ వెనక్కి తగ్గిందని సమాచారం. కేవలం ప్రత్యర్థులపై విమర్శలు తప్పితే.. నేతలు, కేడర్‌తో ఆయనకు అంతగా సంబంధాలు లేవన్నది వైసీపీ అంతర్గత రిపోర్టులో తేలిందట. దీంతో ఆయన్ని పక్కన పెట్టేసినట్టు తెలుస్తోంది.

ఇక మూడో వ్యక్తి మాజీ మంత్రి, మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ రేసులో ఉన్నట్లు వార్తలొస్తున్నాయి. ఈ పదవి ఆయనకు దక్కే అవకాశమున్నట్లు తెలుస్తోంది. మొన్నటి ఎన్నికల్లో ఓటమి తర్వాత స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆ తర్వాత మండలిలో అడుగుపెట్టడం, ప్రతిపక్ష నేతగా కేబినెట్ ర్యాంకు సొంతం చేసుకున్నారు. ఆ తరహా హోదా వైసీపీలో కేవలం బొత్సకు మాత్రమే ఉంది.

బొత్స సామాజిక వర్గం విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో బలంగా ఉంది. నేతలను సమన్వయం చేసి కలిసి పని చేసిన నేతగా ముద్ర ఉంది. ఆయనకు ధీటైన నేత లేకపోవడంతో కలిసి రావడం ఖాయమని అంటున్నారు. రేపో మాపో ఉత్తర్వులు రావచ్చన్నది బొత్స మద్దతుదారుల మాట. మరి హైకమాండ్ బొత్సకు ప్రయార్టీ ఇస్తుందా? ఎలాగూ ప్రతిపక్ష నేతగా ఉండడంతో మరొకరికి ఆ పదవి ఇవ్వాలనే ఆలోచనలో ఉందా? ఇలాంటి ప్రశ్నలు ఉత్తరాంధ్ర నేతలను వెంటాడుతున్నాయి. కాకపోతే కడప ఎంపీ అవినాష్ రెడ్డికి ఇచ్చినా ఆశ్చర్యపోనకర్లేదని అంటున్నారు. గడిచిన పదేళ్లు ఉత్తరాంధ్ర కో–ఆర్డినేటర్ పదవిని దగ్గరవాళ్ళకు మాత్రమే ఇచ్చారు జగన్. ఇప్పుడు అవినాష్ రెడ్డికి ఇచ్చినా ఆశ్చర్యపోనకర్లేదని అంటున్నారు. మొత్తానికి ఈ గాసిప్స్‌కు తెరపడాలంటే కొద్దిరోజులు వెయిట్ చేయక తప్పదు మరీ

==============================

## మళ్లీ విస్తరణకు బ్రేక్....

హైదరాబాద్, ఫిబ్రవరి 8,

తెలంగాణ కేబినెట్ విస్తరణ ఇప్పట్లో లేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. మంత్రివర్గంలో తీసివేతలు, కూడికలపై అధిష్టానానిదే తుది నిర్ణయమని ఆయన స్పష్టం చేశారు. నేను ఎవర్నీ సిఫార్సు చేయలేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడించారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సిఎం రేవంత్ శుక్రవారం మీడియాతో చిట్‌చాట్ చేశారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ తనకు రాహుల్‌ంధీకి మధ్య గ్యాప్ లేదని, మా ఇద్దరి మధ్య సాన్నిహిత్యం ఉందన్నారు. రాహుల్‌గాంధీ అపాయింట్‌మెంట్ కోరలేదని సిఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. రాహుల్‌తో తన అనుబంధంపై తెలియనివాళ్లు మాట్లాడితే తనకేంటి? అని, ప్రభుత్వం, పార్టీలో కీలక నిర్ణయాలు అధిష్టానం దృష్టిలో ఉంటాయని ఆయన అన్నారు. పార్టీ, పార్టీ నేతల మనోభావాలకు అనుగుణంగానే ఉంటానని, వ్యక్తిగత నిర్ణయాలు ఎప్పుడూ ఉండవని ఆయన తెలిపారు. పార్టీ ఇచ్చిన పని పూర్తి చేయడమే తన లక్ష్యమని, పని చేసుకుంటూ పోవడమే తనకు తెలుసనీ ఆయన పేర్కొన్నారు. ప్రతి ఒక్క విమర్శకు స్పందించాల్సిన అవసరం లేదని సిఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రతిపక్ష నేతల కేసుల విషయంలో చట్ట ప్రకారం ముందుకు వెళతామన్నారు. త్వరగా అరెస్టు చేయించి జైలులో వేయాలన్న ఆలోచన తమకు లేదన్నారు. తనకు ఉన్న అవకాశం మేరకు అన్ని సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా పనిచేస్తున్నామని ఆయన చెప్పారు. కులగణన ఆషామాషీగా చేసింది కాదని, ఎంతో పకడ్బందీగా చేశామని సిఎం రేవంత్ తెలిపారు. అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకొని కులగణన సర్వే చేశామని ఆయన అన్నారు. కులగణనతో ముస్లిం రిజర్వేషన్‌లకు శాశ్వత పరిష్కారం లభించినట్లు అయ్యిందన్నారు. కులగణనతో బిసిలు ఐదున్నర శాతం పెరిగారని, బిసిలు పెరిగిన విషయాన్ని లెక్కలతో సహా చూశాక బిజెపి ఎమ్మెల్యే పాయల్ శంకర్ అసెంబ్లీలో అంగీకరించారని సిఎం వివరించారు. పిసిసి కార్యవర్గ కూర్పు కొలిక్కి వచ్చిందని, ఈ విషయంలో ఈ రోజు లేదా రేపు ప్రకటన ఉంటుందన్నారు. తనకు, రాహుల్ గాంధీకి మధ్య గ్యాప్ ఉందన్న ప్రచారంపై రేవంత్ రెడ్డి స్పందించారు. రాహుల్ గాంధీకి, తనకు మధ్య ఎలాంటి గ్యాప్ లేదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఢిల్లీలో ఆయన మీడియాతో చిట్ చాట్ చేస్తూ తాను ఎప్పికప్పుడు రాహుల్ తో ఫోన్ లో మాట్లాడి రాష్ట్ర విషయాలు వివరిస్తున్నానని తెలిపారు. అది బీఆర్ఎస్ చేస్తున్న ప్రచారం మాత్రమేనని అన్న రేవంత్ తాము నిర్వహించని కులగణనపై పార్లమెంటులో రాహుల్ గాంధీ ప్రస్తావించడాన్నికూడా ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాహుల్ గాంధీ అపాయింట్ మెంట్ ను తాము కోరలేదని కూడా ఆయన తెలిపారు. మంత్రి వర్గ విస్తరణపై... ప్రచారంపై తాము ఫోకస్ చేయడం లేదని, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంపైనే దృష్టి సారించామని రేవంత్ రెడ్డి తెలిపారు. కులగణన సర్వేను పక్కాగా చేశామన్న రేవంత్ రెడ్డి త్వరలో దీనిపై చట్టం కూడా తెస్తామని తెలిపారు. సర్వేలో ఐదు శాతం బీసీలు పెరిగారని ఆయన తెలిపారు. మంత్రివర్గ విస్తరణపై ఇంకాచర్చలు జరుగుతున్నాయన్న రేవంత్ అధినాయకత్వం ఎవరి పేరును నిర్ణయిస్తే వారే మంత్రులవుతారని అన్నారు. ఎమ్మెల్యేలు నలుగురు కూర్చుని మాట్లాడుకున్నంత మాత్రాన దానిని అసంతృప్తి అని ఎలా అంటారని ప్రశ్నించారు. . అర్జంటుగా అరెస్ట్ చేయించి జైల్లో వేయించాలన్న ఆలోచన తనకు లేదన్న ఆయన మంత్రి వర్గ విస్తరణ ఇప్పట్లో ఉండకపోవచ్చని అన్నారు

## ముందుకు సాగని..భూ భారతి

హైదరాబాద్, ఫిబ్రవరి 8,

భూ భారతి చట్టానికి రూల్స్ మరింత ఆలస్యం అవుతున్నాయి. నెలన్నర గడుస్తున్నా ఇంతవరకు ఆ దిశగా అధికారులు కసరత్తు చేయడం లేదని తెలుస్తున్నది. భూ భారతి చట్టం అసెంబ్లీలో ఆమోదం సందర్భంగా 45 రోజుల్లోగా రూల్స్‌ను తీసుకొస్తామని ప్రభుత్వం ప్రకటించింది. పకడ్బందీగా ఉంటాయని తెలిపింది. పోర్టల్?లో కూడా 35 మాడ్యుల్స్?ను ఆరుకు కుదిస్తామని.. ఎలాంటి గందరగోళం లేకుండా రైతులకు యర్స్ఫ్రెండ్లీగా కొత్త పోర్టల్?ను అందుబాటులోకి తెస్తామని పేర్కొన్నారు. అయితే ఇప్పుడు అదే ధరణి పోర్టల్ భూ భారతి రూల్స్?ను ఆలస్యం చేస్తున్నట్లు తెలుస్తున్నది. ఇప్పటికిప్పుడు కొత్త పోర్టల్?ను రెడీ చేసే అవకాశం లేకపోవడంతో ఉన్న ధరణి పోర్టల్?లోనే మార్పులు చేయాలని నిర్ణయించారు. దీంతో సాఫ్ట్వేర్?లో మార్పులు చేయడం ఇబ్బంది అవుతుందంటూ భూ భారతి రూల్స్?ను కూడా లేట్ చేస్తున్నట్లు చర్చ జరుగుతోంది. రూల్స్?ను తీసుకొస్తే వెంటనే అమల్లోకి తీసుకురావాల్సి ఉంటుందని అధికారులు చెబుతున్నారు. ధరణి పోర్టల్కు భూ భారతి రూల్స్కు సంబంధం ఉన్నందున రూల్స్ ఫ్రేమ్ చేశాక.. పోర్టల్లో మార్పులు చేయకపోతే ఉపయోగం ఉండదనే పేర్కొంటున్నారు. పోర్టల్కు సంబంధం లేకుండా కూడా కొన్ని మార్గదర్శకాలు అమలు చేయొచ్చని సమాచారం. అయితే అటు ధరణి సాఫ్ట్ వేర్లో మార్పులు చేస్తూ ఇటు భూభారతి చట్టానికి రూల్స్ తీసుకురావడంలో వేగంగా ముందుకు వెళ్లడం లేదనే విమర్శలు వస్తున్నాయి. ధరణి పోర్టల్ యూజర్ ఫ్రెండ్లీగా వస్తే చాలా మంది రైతులకు తిప్పలు తప్పుతాయని అంటున్నారు. పైగా గ్రామాల్లో రెవెన్యూ వ్యవస్థను తిరిగి తీసుకువచ్చే కసరత్తును ప్రభుత్వం ప్రారంభించి వదిలేసింది. రూల్స్లో గ్రామ అధికారులకు కూడా రికార్డుల నిర్వహణ వంటి బాధ్యతలు అప్పగించాల్సి ఉన్నది. రాష్ట్ర ప్రభుత్వం ధరణి పోర్టల్?ను ప్రైవేట్ఏజెన్సీ నుంచి పూర్తిగా ఎన్ఐసీ అధీనంలోకి గత డిసెంబర్ నెలఖారులో తీసుకువచ్చింది. అప్పటి నుంచి సర్వర్ ప్రాబ్లమ్స్?తో ఎన్ఐసీ సతమతవుతున్నది. అప్పటి నుంచి ఏదైనా సమస్యలు వస్తే పరిష్కరించడానికి.. ప్రైవేట్ కంపెనీ ఎన్ఐసీకి పూర్తిగా సహకరించడం లేదు. ఇప్పటికిప్పుడు కొత్త పోర్టల్ సొంతంగా తయారు చేద్దామంటే అదీ కుదరని పరిస్థితి నెలకొన్నది. ధరణి మాదిరి కొత్త పోర్టల్ తయారు చేయాలంటే కనీసం 7 నెలల టైం పడుతుందని అంటున్నారు. ధరణి పోర్టల్?లో భూ భారతి చట్టంలో పేర్కొన్న విధంగా మార్గదర్శకాలు తీసుకువచ్చి మార్పులు చేయాల్సి ఉన్నది. ఇప్పుడున్న చిన్న, చిన్న సమస్యలను పరిష్కరించడమే కష్టంగా ఉన్న టైంలో భూ భారతి రూల్స్ తెచ్చి.. ధరణి సాఫ్ట్వేర్?లో అందుకు అనుగుణంగా మార్పులు చేయడం ప్రభుత్వానికి తలకు మించిన భారంగా మారింది.

# మంత్రి సుభాష్‌కు డేంజర్ బెల్స్

విజయవాడ, ఫిబ్రవరి 8, (న్యూస్ పల్స్)

ఆంధ్రప్రదేశ్‌లో సాధారణ ఎన్నికలు పూర్తయ్యి ఫలితాలు వెలువడ్డాక అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో ఒకటే టాపిక్ నడిచింది.. అదృష్టం ఆయనదే అంటూ కేవలం పొలిటికల్ సర్కిల్స్‌లో మాత్రమే కాదు అన్ని వర్గాల్లోనూ ఈ మాట వినిపించింది. ఇక కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక మంత్రివర్గ ఏర్పాటులో మంత్రులు పేర్ల జాబితాలో అనూహ్యంగా ఆయనపేరు రావడం అదృష్టం అంటే మాములు అదృష్టం కాదు. మొత్తం మీద నక్కతోక తొక్కాడురా... అంటూ అన్ని వర్గాల ప్రజలు తెగ చర్చించుకున్నారు. పార్టీలోకి వచ్చి నెలరోజులు గడవకుండానే ఎమ్మెల్యే టిక్కెట్టు దక్కించుకుని, ఆపై ఎమ్మెల్యేగా గెలిచి, ఏకంగా మంత్రి పదవినే కొట్టేశారంటూ వస్తోన్న న్యూస్ నెట్టింట తెగ చక్కర్లు కొట్టాయి. ఎప్పటి నుంచో పార్టీలో సీనియర్లుగా ఉన్నవారికి సైతం దక్కని అవకాశం దక్కిన ఆయనే రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్. అందుకే సుభాష్‌కు మంత్రి పదవి దక్కడం చాలా మందికి మింగుడుపడని అంశంగా మారింది. ఇదిలా ఉంటే సుభాష్‌పై పలు ఆరోపణలు ఇటీవల కాలంలో వెల్లువెత్తుతున్నాయి. పార్టీ సభ్యత్వాలు, పట్టభద్రుల ఓటు నమోదు విషయంలో స్వయంగా చంద్రబాబు నుంచే అక్షింతలు పడటం తెలిసిందే. ఇప్పుడు అనుచరుల తీరు మంత్రి సుభాష్‌కు తలనొప్పిగా మారుతోంది. శెట్టిబలిజ సామాజిక వర్గానికి చెందిన మంత్రి వాసంశెట్టి సుభాష్ స్వస్థలం అమలాపురం. ఆయన టీడీపీలోకి రాకముందు వైసీపీలో ఉన్నారు. ఆయన సామాజిక వర్గానికి చెందిన కొందరు యువకులు మంత్రి పేరు చెప్పుకుని దందాలు చేస్తున్నారు. పి.గన్నవరం మండల పరిధిలో ఇటీవల ఇసుక తవ్వకాలకు సంబంధించి ఓ వివాదంలో ఇదే జరిగింది. తాము మంత్రి సుభాష్ మనుషులమని ఏం చేసుకుంటారో చేసుకోండని డైరెక్ట్‌గా తహసీల్దార్‌నే బెదిరించారట. అసలు విషయం ఏంటంటే... పి.గన్నవరంలో గోదావరి చెంతన ఇసుక తవ్వుతున్న జేసీబీని తహసీల్దార్ పల్లవి సీజ్ చేయించారు. వెంటనే అక్కడకు చేరుకున్న కొందరు యువకులు వారిపై విరుచుకుపడ్డారు. మంత్రి మనుషులమని దుర్భాషలాడారని అక్కడి అధికారులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. అంబాజీపేటకు చెందిన ఓదళిత యువకుడిని సుభాష్ అనుచరులమని కొందరు



అమలాపురంలో చావబాదారు.. దీనిపై మాజీ ఎంపీ జీవీ హర్షకుమార్ సైతం ఆగ్రహం వ్యక్తం చేసి సుభాష్ నీ ప్రవర్తన మార్చుకోవాలంటూ హెచ్చరించారు. ఇలా అనేక ఘటనలో మంత్రి సుభాష్ పేరుతో ముడిపడి ఉండడం ప్రజల్లో చులకన అవుతున్నారనే విమర్శలు ఉన్నాయి. కార్మిక శాఖ మంత్రి సుభాష్ ప్రాతినిధ్యం వహిస్తున్న రామచంద్రపురం నియోజకవర్గంలోనూ అనుచరుల వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రచారం జరుగుతోంది.. ఓ భూమిని కబ్జా విషయంలో సుభాష్ అనుచరులు కీలకంగా ఉన్నారన్నది ఓ కుటుంబం తీవ్రంగా ఆరోపించింది. ఉద్యోగాలు ఇప్పిస్తామని వసూళ్లపర్వం మొదలుపెట్టినట్లు మంత్రి ముఖ్య అనుచరుడిపై ఆరోపణలు వెల్లువెత్తాయి. పలు నియోజకవర్గాల్లో ఇసుక రీచ్‌లకు సంబంధించి మంత్రి సుభాష్ అనుచరులు దందా చేస్తున్నారని పలువురు ఎమ్మెల్యేలు కూడా అధిష్టానానికి ఫిర్యాదు చేయించినట్లు సమాచారం. వీటన్నింటికి తోడు శాఖాపరంగా కూడా సుభాష్‌పై చంద్రబాబు సానుకూలంగా లేరని చెబుతున్నారు. మంత్రిమండలి సమావేశంలో విడుదల చేసిన ర్యాంకుల్లో ఆయన ఆఖరి స్థానంలో ఉండటం దీనికి నిదర్శనం అంటున్నారు. ఇలా ఇంటా బయట తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు సుభాష్

# టీడీపీలో జగన్ పై చర్చోపచర్చలు

కాకినాడ, ఫిబ్రవరి 8, (న్యూస్ పల్స్)

సీపీ అధినేత వైఎస్ జగన్ ను తక్కువగా అంచనా వేయడం ఎంత మాత్రం తగదని టీడీపీ సీనియర్ నేతలు సూచిస్తున్నారు. జగన్ మీద కేవలం విమర్శలు చేస్తే సరిపోదని తాము చేసిన అభివృద్ధి పనులతో పాటు సంక్షేమ పథకాలను అమలు చేయాలని కూడా చెబుతున్నారు. జగన్ అండర్ ఎస్టిమేట్ వేస్తే రాజకీయంగా ఇబ్బందులు తప్పవని కూడా హెచ్చరిస్తున్నారు. ఈ విషయం చంద్రబాబుకు కూడా తెలియంది కాదు. జగన్ ను సాదాసీదాగా వదిలేసే నేత మాత్రం కాదు. జగన్ అన్ని రకాలుగా బలంగానే ఉన్నారు. గత ఎన్నికల్లో మూడు పార్టీలు కలిసినా నలభై శాతం ఓట్లు వైసీపీకి వచ్చాయంటే ఎంత స్ట్రాంగ్ గా నియోజకవర్గాల్లో పాతుకు పోయారో వేరే చెప్పాల్సిన పనిలేదు. నిజానికి జగన్ బలం లీడర్లు కాదు. క్యాడర్. ఓటు బ్యాంకు. జగన్ కు ఇప్పటికీ తనకంటూ ఒక ప్రత్యేక మైన ఓటు బ్యాంకును క్రియేట్ చేసుకున్నారు. 2014 నుంచి ఆ ఓటు బ్యాంకు చెక్కు చెదరడం లేదు. పైగా పెరగడమే తప్పించి తగ్గడం అనేది జరగదన్నది కూటమి నేతలకు తెలియంది కాదు. నియోజకవర్గాల్లో బలమైన క్యాడర్ ఉండటంతో పాటు నేతలు కూడా ఉన్నారు. ద్వితీయ శ్రేణి నేతలు కూడా బలవంతులైన వారు న్నారు. సామాజికవర్గం పరంగానూ, ఆర్థికంగానూ బలమైన నేతలుండటం ఫ్యాన్ పార్టీకి ప్లస్ పాయింట్ అని చెప్పాలి. అంతే తప్ప అలా గాలికి వచ్చి ఇలా వెళ్లిపోయే నేత కాదన్నది చంద్రబాబుకు కూడా తెలుసు. అందుకే జగన్ విషయంలో ఆచితూచి వ్యవహరించాలి.. తమ పార్టీలకు చెందిన ఓటు బ్యాంకు ప్రతి ఎన్నికల్లో మారుతుంటుంది తప్పించి జగన్ ది స్ట్రాంగ్ అయిన ఓటు బ్యాంకు. రాజశేఖర్ రెడ్డి ఏర్పరచిని ఓటు బ్యాంకును కొల్లగొట్టడమంటే అంత ఈజీ కాదన్న విషయం అందరికీ తెలుసు. అదే సమయంలో బేస్ లెవెల్లో కరుడు కట్టిన కార్యకర్తల బలం కూడా అదనం కావడంతో పాటు జగన్ ఆర్థికంగా బలవంతుడు కావడంతో ఏ ఎన్నికల్లోనైనా ఎదుర్కొనడం అంత సులువు కాదు. అందులోనూ ఒంటరిగా పోటీ చేసి గెలుపొందడం సాధ్యం కాదన్నది ఇటు చంద్రబాబుకు, అటు పవన్ కల్యాణ్ కు తెలియంది కాదు. జగన్ అధికారంలోకి రానివ్వకుండా అడ్డుకోవడానికి కూటమి ని కంటిన్యూ చేయడం తప్ప మరోదారి వారికి లేదు. అందుకే జగన్ విషయంలో ఏ మాత్రం నిర్లక్ష్యం వహించకూడదని సీనియర్ నేతలు పదే పదే చెబుతున్నారు. జగన్ కు ఉన్న ఇమేజ్ ను కూడా తగ్గించాలనుకోవడం వృధా ప్రయాసే అవుతుందని, అందువల్ల మొన్నటి ఎన్నికల్లో పోలయిన ఓట్లు పక్కకు పోకుండా చూసుకోవడం, కూటమి పార్టీ క్యాడర్ ను కలసికట్టుగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవడం వంటివి చేయాల్సి ఉంటుందన్నది ఎక్కువ మంది అభిప్రాయంగా వినిపిస్తుంది. అందుకే జగన్ పై చేసే వ్యతిరేక ప్రచారంతో పాటు ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి మరింతగా తీసుకెళ్లాలని సీనియర్ నేతలు స్పష్టంగా చెబుతున్నారు. సోషల్ మీడియా ను కూడా మరింత బలోపేతం చేయలేకపోతే అభాసు పాలు కాకతప్పదన్న హెచ్చరికలు వినిపిస్తున్నాయి. అందుకే వరసగా గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలపై సిట్ లను ఈ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్న విశ్లేషణలు వెలువడుతున్నాయి.

# భారత్ మాలలోకి.. బెజవాడ బైపాస్

విజయవాడ, ఫిబ్రవరి 8, (న్యూస్ పల్స్)

విజయవాడ వాసుల దశాబ్దాల కల సాకారం కాబోతోంది. ట్రాఫిక్ వల్ల ఎన్నో ఏళ్లుగా పడుతున్న నరకయాతన నుంచి విముక్తి లభించనుంది. ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న విజయవాడ పశ్చిమ బైపాస్ దాదాపు పూర్తి కావొచ్చింది. ఈ రోడ్డును ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. కోల్‌కత్తా– చెన్నై ఎన్‌హెచ్ 16 జాతీయ రహదారి నిత్యం రద్దీగా ఉంటుంది. ముఖ్యంగా విజయవాడలో మరీ ఎక్కువ. ఈ పరిస్థితి చెక్ పెట్టాలని ప్రభుత్వం చర్యలు చేపట్టింది. దీంట్లో భాగంగా.. జాతీయ రహదారిపై రద్దీని తగ్గించడానికి బైపాస్ రోడ్డును నిర్మించాలని సంకల్పించింది. దీని ద్వారా విజయవాడ నగరంలోకి వెళ్లకుండానే హైదరాబాద్, విశాఖపట్నం, చెన్నై వెళ్లేలా నిర్మాణం చేపట్టారు. అమరావతికి కనెక్టివిటీ పెంచడం కోసం 20017లో అప్పటిలో ప్రభుత్వం పక్కా ప్రణాళిక రూపొందించింది. గన్నవరం సమీపంలోని చిన్న అవుటుపల్లి నుంచి.. మంగళగిరి సమీపంలోని కాజా టోల్‌గేట్ వరకు బైపాస్ రోడ్డు నిర్మాణాన్ని ప్రతిపాదించింది. 47 కిలోమీటర్ల మేర దీన్ని నిర్మించాలని ప్లాన్ చేశారు. దీనికోసం భూసేకరణ చేసి.. ఆరు వరుసల నిర్మాణానికి సంబంధించి డీపీఆర్ సిద్ధం చేసి.. అప్పటి కేంద్ర ప్రభుత్వానికి పంపింది. కేంద్రం ఈ ప్రాజెక్టును భారత్ మాలలో చేర్చి.. నిర్మాణ బాధ్యతలను జాతీయ రహదారుల విభాగానికి అప్పగించింది. దీన్ని పలు ప్యాకేజీలుగా విభజించి నిర్మాణ పనులు చేపట్టారు. చిన్నఅవుటుపల్లి నుంచి గొల్లపూడి వరకు ప్యాకేజీ 3గా ప్రకటించి.. నిర్మాణ బాధ్యతలను మేఘా సంస్థకు అప్పగించారు. గొల్లపూడి నుంచి కాజా టోల్‌గేట్ వరకు ప్యాకేజీ 4గా విభజించి.. నవయుగ, ఆదానీ గ్రూప్ సంస్థలకు నిర్మాణ బాధ్యతలు ఇచ్చారు.

2021లో నిర్మాణ సంస్థలు పనులు ప్రారంభించి.. శరవేగంగా చేశాయి. చిన్నఅవుటుపల్లి నుంచి గొల్లపూడి మార్గంలో దాదాపు 95 శాతం పనులు పూర్తయ్యాయి. విజయవాడ పశ్చిమ బైపాస్ రోడ్డు పనులను రూ.11,048 కోట్లతో చేపట్టారు. తాజాగా నిర్మించే రోడ్డు నిర్మాణంలో ప్రమాదాలకు తావు లేకుండా భద్రతా చర్యలు తీసుకున్నారు. ఈ బైపాస్ నిర్మాణంతో.. విజయవాడ శివారు ప్రాంతాలు వేగంగా అభివృద్ధి చెందున్నాయి. గతంలో విజయవాడ నుంచి నున్న వైపు వెళ్లేందుకు సరైన రోడ్డు మార్గాం లేదు. దీంతో ఆవైపు ప్రాంతాలు అభివృద్ధికి నోచుకోలేదు. ఇప్పుడు ఈ బైపాన్ నిర్మాణంతో.. ఆ ప్రాంత రూపురేఖలు మారిపోయాయి. ఈ రోడ్డును అత్యాధునిక సాంకేతికతను ఉపయోగించి నిర్మించారు. 100 కిలోమీటర్ల వేగంతో వెళ్లేలా దీన్ని నిర్మించారు. పరిమిత వేగం దాటితే గుర్తించేలా.. స్పీడ్ గన్స్, సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. అటు సోలార్ సిస్టమ్ లైటింగ్ ఏర్పాటు చేశారు. రోడ్డు మొత్తం వీటిని అమర్చారు. ఎక్కడా చీకటి ఉండకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. ఇక ప్రమాదాలు జరగకుండా.. అవసరమైన ప్రతిచోటా సైన్ బోర్డులు ఏర్పాటు చేశారు. స్పీడ్ తగ్గించాల్సిన ప్రాంతాల్లో ఇండికేషన్స్ పెట్టారు. పశ్చిమ బైపాస్ నిర్మాణంతో.. దీనివెంట రియల్ ఎస్టేట్ వెంచర్లు వెలిశాయి. రియల్ ఎస్టేట్ వ్యాపారులు, పారిశ్రామికవేత్తలు భూములు కొనుగోలు చేయడంతో.. ధరలు బాగా పెరిగాయని అక్కడి ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. పొలాల ధరలు కూడా పెరిగాయని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఎకరాకు రూ.2 కోట్లు ఉండగా.. ఈ రోడ్డు నిర్మాణంతో ప్రస్తుతం రూ.6 నుంచి 7 కోట్లు ఉందని స్థానికులు చెబుతున్నారు. రోడ్డు మొత్తం పూర్తయితే.. ఈ ప్రాంతం ఇంకా అభివృద్ధి చెందుతుందని భావిస్తున్నారు.

## నరసాపురంలో తగ్గిన ఉద్రిక్తత..కొనసాగుతున్న పోలీసుల పికెటింగ్

నరసాపురం

నరసాపురం పట్టణంలో రెండు వర్గాల మధ్య చోటుచేసుకున్న ఘర్షణ తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది. దీనికి సంబంధించి స్థానికులు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం పట్టణం అరుంధతి పేటకు చెందిన ఒక యువకుడు ఈ నెల 6న ద్విచక్రవాహంపై వివాహానికి వెళుతున్నాడు. వెళ్లే మార్గంలో వేరే వర్గానికి చెందిన కొంతమంది యువకులు వాహనాలు అడ్డుగా పెట్టారు. దీంతో అక్కడ వాగ్వివా వాగ్వాదం చోటుచేసుకుంది. వివాహానికి వెళుతున్న యువకుడును వాహనాలు అడ్డ పెట్టిన వర్గం యువకులు తరిమికి వెళ్ళారు. యువకుడు వర్గం ప్రతి ఘటించడం తో ఘర్షణ జరిగింది. పోలీసులు చర్యలు తో వివాదం సద్దు మన్నిగింది. ఈ రోజు తిరిగి మళ్లీ రెండు వర్గాల మధ్య ఘర్షణ నెలకొంది. కర్రలు, ఆయుధాలు, రాళ్లు తో దాడులకు పాల్పడ్డారు. సమాచారం తెలుసుకున్న డీఎస్పీ శ్రీ వేద, ట్రైనీ డీఎస్పీ తో కలసి సంఘటన స్థలానికి చేసుకుని పరిస్థితి నీ అదుపులోకి తీసుకువచ్చారు. రెండు ప్రాంతాల్లో పోలీసు పికెటింగ్ ఏర్పాటు చేశారు.

## తులం బంగారం అడుగుతున్నారు ఎమ్మెల్యే దానం నాగేందర్

హైదరాబాద్ కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ చెక్కులు పంపిణి చేస్తుంటే ప్రజలు తులం బంగారం అడుగుతున్నారని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ ఎన్నికలు హామీ మేరకు తులం బంగారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నా. తులం బంగారం విషయం సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకుపోతా, తులం బంగారం వచ్చేలా చేస్తా. నేను ఎప్పుడు ప్రజల పక్షానే ఉంటా. హైడ్రా ప్రజలను ఇబ్బంది పెడితే నేను ప్రజల వైపు ఉన్నాను. 50, 80 గజల్లో పేదలు ఇళ్ళు కట్టుకుంటే వారి ఇబ్బంది పెట్టవద్దని తహసీల్దార్లను కోరుతున్నానని అన్నారు..

## గల్లీతో పాటు ఢిల్లీలో అధికారం ఏళ్ల తర్వాత కమల వికాసం ఆప్ కు ఊహించని తీర్పు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8, (న్యూస్ పల్స్)

గల్లీల్లో కాదు.. ఢిల్లీలో కింగ్ ఎవరో తేలిపోయింది. దేశ రాజధాని ఎవరి అడ్డానో డిసైడ్ అయింది. హస్తిన కాషాయదళం వశమైంది. 27 ఏళ్ల నిరీక్షణకు తెరపడింది. 1993లో గెలిచిందే ఆఖరు. ఆ తర్వాత అధికారం అందని ద్రాక్షే అయింది. మళ్లీ ఇన్నాళ్లకు హస్తినలో పగ్గాలు కాషాయదళం చేతికి వచ్చాయి. 2013లో మ్యాజిక్ ఫిగర్ కు దగ్గరగా వచ్చినా వర్కవుట్ కాలేదు. కానీ ఇప్పుడు మాత్రం విక్టరీ కొట్టింది. అధికారాన్ని మరోసారి నిలుపుకొనేందుకు ఆమ్ ఆద్మీ పార్టీ ఈసారి ఇచ్చిన హామీల డోస్ పని చేయకుండా పోయింది.

ఢిల్లీలో 27 ఏళ్లుగా పవర్ లెస్‌గా ఉన్న కమలం పార్టీ ప్రచారం చివరి రోజు ఏకంగా 22 రోడ్ షోలు నిర్వహించింది. కేంద్రంలో మూడోసారి అధికారం చేపట్టినా ఢిల్లీ అసెంబ్లీలో ఎందుకు పట్టు సాధించలేకపోతున్నామన్న ఆలోచన బీజేపీలో కనిపించింది. అందుకే ఈసారి ఢిల్లీ పీఠం ఎక్కాల్సిందేనన్న కసి కాషాయదళంలో పెరిగింది. కేజ్రీవాల్ టార్గెట్‌గా ప్రధాని మోడీ దగ్గర్నుంచి కేంద్రమంత్రులు, ఎన్డీఏ పాలిత రాష్ట్రాల సీఎంల దాకా ప్రచారాన్ని హోరెత్తించారు. షీష్ మహల్ అంటే కేజ్రీవాల్ కట్టుకున్న అద్దాల మేడ సంగతి తేలుస్తామన్నారు. అన్నట్లుగానే కాషాయదళం కథ మార్చేసింది. ఢిల్లీలో పట్టు నిలుపుకొంది. కచ్చితంగా గెలవాల్సిన టైమ్‌లో సత్తా చాటింది.

ఢిల్లీ ఎన్నికల్లో చక్రం తిప్పాలన్న ఆప్ పార్టీకి షాక్ తగిలింది. బీజేపీ చేతిలో దారుణంగా ఓడిపోయింది. అన్నా హజారే అడుగు సిద్ధాంతాలతో రాజకీయాల్లోకి వచ్చిన కేజ్రీవాల్‌కు పరాభవం తప్పలేదు. బీజేపీ అభ్యర్థి పర్వేశ్ సాహిబ్ సింగ్ చేతిలో ఓడిపోయారు. ఆయనే కాదు ఆప్ కీలక నేతలు సిసోడియా, సౌరభ్ భరద్వాజ్‌లకు కూడా ఓటమి తప్పలేదు. ఏకచక్రాధిపత్యం ప్రదర్శించిన ఆప్ ఓటమికి కారణాలు చాలానే ఉన్నాయి. 2020 ఎన్నికల్లో బీజేపీని సింగిల్ డిజిట్‌కు పరిమితం చేసిన కేజ్రీవాల్ పార్టీ ఇప్పుడు మాత్రం చేతులెత్తేసింది. కర్ణుడి చావుకు సవాలక్ష కారణాలన్నట్లుగా ఆమ్ ఆద్మీ పార్టీ పతనానికి కూడా చాలా రీజన్స్ పని చేశాయి.

1. ప్రభుత్వ వ్యతిరేకత

2015 అలాగే 2020 ఎన్నికల్లో ఢిల్లీలో ఆప్ ఘన విజయాలు సాధించింది. తొలి రెండు టర్మ్ లలో హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ రంగాల్లో అద్భుతమైన పనితీరు చూపింది. కరెంట్ అలాగే వాటర్ బిల్ సబ్సిడీలు మొదట్లో ఓటర్లను బాగానే సంతోషపెట్టాయి. మరోవైపు లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించినా ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు వచ్చే సరికి మాత్రం పట్టు సాధించడంలో ఇబ్బంది పడింది. కాలం గడుస్తున్నా కొద్దీ ఢిల్లీ ఎయిర్ క్వాలిటీ రోజురోజుకూ తగ్గడం, ఇచ్చిన హామీలు నెరవేరకపోవడం ఢిల్లీ ఓటర్లను పునరాలోచించుకునేలా చేశాయి. కేంద్రంలోని ఃఏఖ ప్రభుత్వం తమకు అడ్డంకులు సృష్టిస్తోందని ంంఖ చెబుతూ వచ్చింది. గత పదేళ్లలో ఇలాంటి ఆరోపణలను ఓటర్లు పట్టించుకోలేదు. బీజేపీ డబుల్ ఇంజిన్ హామీ ఆకర్షించడంతో ఈసారి హస్తిన ఓటర్లు కమలానికి పట్టం కట్టారు.

2. షీష్ మహల్

ఎన్నికలకు ముందు నుంచే అరవింద్ కేజ్రీవాల్ పై బిజెపి వ్యూహాత్మకంగా ముప్పేట దాడి షురూ చేసింది. శీష్ మహల్ పై ఫోకస్ పెట్టింది. కేజ్రీవాల్ అధికారంలో ఉన్నప్పుడు రెనోవేషన్ చేసిన సీఎం నివాసాన్ని టార్గెట్ చేస్తూ జనంలోకి తీసుకెళ్లింది. రెనోవేషన్ పై కాగ్ నివేదిక కూడా ఇవ్వడం బీజేపీకి కలిసి వచ్చింది.

# దీన జన బాంధవుడు బాబా ఆమ్టే


–నేడు ఆయన వర్ధంతి

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

దీన జన బాంధవుడు బాబా ఆమ్టే

అతని అసలు పేరు మురళీధర్ దేవదాస్ ఆమ్టే. ప్రముఖ సంఘసేవకుడిగా ప్రసిద్ధిగాంచిన బాబా ఆమ్టే ముఖ్యంగా కుష్టు రోగుల పాలిట దేవుడిగా మారినాడు.

డిసెంబర్ 26, 1914లో మహారాష్ట్రలోని వార్ధా జిల్లా హింగన్‌ఘాట్‌లో ఒక ఉన్నత దేశస్థ బ్రాహ్మణ జాగిర్దార్ కుటుంబంలో జన్మించాడు. అతని అసలు పేరు మురళీధర్ దేవదాస్ అమ్టే కాగా చిన్నతనంలోనే అతన్ని బాబా అని పిలిచేవారు. బాబా అనేది ఎవరో ప్రధానం చేసిన బిరుదు కాదు అది తల్లిదండ్రులు పెట్టిన ముద్దుపేరు. న్యాయశాస్త్రంలో శిక్షణ పొందిన తరువాత వార్ధాలో న్యాయ అభ్యాసం ప్రారంభించాడు. అదే సమయంలో



భారత జాతీయోద్యమ పోరాటం జరుగుతుండేది. క్విట్ ఇండియా ఉద్యమ సమయంలో అరెస్ట్ కాబడిన జాతీయ నేతల తరఫున కోర్టులలో వాదించేవాడు. క్రమక్రమంగా మహాత్మా గాంధీ వైపు ఆకర్షితుడైనాడు. గాంధీజీతో పాటు కొంత కాలం సేవాగ్రం ఆశ్రమంలో గడిపినాడు. ఆ తరువాత జీవితాంతం వరకు గాంధీజీ సిద్ధాంతాలకే కట్టుబడినాడు. వేషధారణలో కూడా గాంధీజీ వలె ఖద్దరు దుస్తులనే వాడేవాడు. గాంధీజీ వలె జీవితాంతం అణగారిన వర్గాల కృషికై పాటుపడ్డాడు.

సమాజంలోని రుగ్మతలు, పేదల దీన స్థితికి చలించే ఆయన తన జీవితాన్ని కుష్టు రోగుల సేవలకు, వారి పునరావాసానికి కృషి చేశారు. పర్యావర్ణ పరిరక్షణకూ, అడవులు పెంపకానికి ఆయన కృషి చేశారు.

కుష్టురోగుల సేవలకై చంద్రాపూర్ జిల్లాలో ఆనంద్‌వన్ ఆశ్రమాన్ని స్థాపించి అతను కూడా వారితోపాటే అక్కడే జీవితాన్ని గడిపి 2008, ఫిబ్రవరి 9న తన ఆశ్రమంలోనే మృతి చెందిన మహనీయుడు. ఉన్నత కుటుంబంలో జన్మించి భోగభాగ్యాలను వదిలి అణగారిన వర్గాల మేలు కొరకై జీవితాంతం కృషిసల్పిన అతని కృషి మరవలేనిది.

బాబా ఆమ్టే సేవలకు గుర్తింపుగా అనేక అంతర్జాతీయ, జాతీయ అవార్డులు వచ్చాయి. రామన్ మెగసేసే అవార్డు, జాతీయ పద్మ అవార్డులు ఆయనను వరించాయి.

# ఢిల్లీలో బీజేపీ ఘన విజయం పట్ల గంగాధరలో బీజేపీ నాయకుల హర్షాతిరేకాలు

చొప్పదండి

ఢిల్లీలో బీజేపీ పార్టీ ఘన విజయం సాధించిన సందర్భంగా, కరీంనగర్ జిల్లా గంగాధర మండలం మధురా నగర్ చౌరస్తాలో మండల అధ్యక్షులు పంజాల ప్రశాంత్ గౌడ్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు పంజాల ప్రశాంత్ గౌడ్ మాట్లాడుతూ, "ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంపై నమ్మకంతో ఢిల్లీ ప్రజలు బీజేపీకి అపూర్వ విజయాన్ని అందించారు. ఢిల్లీ అభివృద్ధి కోసం ప్రజలు బీజేపీకి మద్దతు తెలిపారు" అని పేర్కొన్నారు.అలాగే, "ఆమ్ ఆద్మీ పార్టీ లిక్కర్ స్కాంలో ఇరుక్కొని పరిపాలనను పూర్తిగా అవినీతిమయం చేసిందని తెలిపారు.దాంతో, ఢిల్లీ ప్రజలు ఆ పార్టీకి తగిన గుణపాఠం చెప్పారు. ఇండియా కూటమి పేరుతో కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి వస్తామని చెప్పినా, ఢిల్లీలో ఒక్క సీటు కూడా గెలవలేకపోయింది. ఇది కాంగ్రెస్ పార్టీ రోజురోజుకు క్షీణిస్తుందనడానికి మరో ఉదాహరణ" అని ఆయన వ్యాఖ్యానించారు.రాబోయే రోజుల్లో తెలంగాణలో కూడా బీజేపీ జెండా ఎగరడం ఖాయం. ఢిల్లీలో సాధించిన ఘన విజయాన్ని మాదిరిగానే రాబోయే తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో, అలాగే కరీంనగర్ పట్టభద్రుల మరియు టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా బీజేపీ అభ్యర్థులు విజయం సాధిస్తారని" మండల అధ్యక్షులు ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి దళిత మోర్చా అధికార ప్రతినిధి మల్యాల వినయ్ సాగర్, సదాల భాస్కర్,శ్రీపతి రాజేంద్రప్రసాద్,రేండ్ల శ్రీనివాస్,ఆళ్ల విజయేందర్ రెడ్డి,

తాళ్ల రాజశేఖర్,ఆకుల మనోహర్ దయ్యాల ప్రణయ్,మల్యాల పోచయ్య,రాజు,బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఠాగూర్ సినిమా రిపీట్

హైదరాబాద్ మియాపూర్ మాదీనగూడ లో సిద్ధార్థ న్యూరో హాస్పిటల్ లో ఠాగూర్ సినిమా సీన్ రిపీట్ అయింది. చనిపోయిన శవానికి సిద్ధార్థ న్యూరో హాస్పిటల్ సిబ్బంది ట్రీట్మెంట్ చేసారు. సుహాసిని (26) కళ్ళు తిరిగి పడిపోతే కడప హాస్పిటల్ నుండి ట్రీట్మెంట్ కోసం సిద్ధార్థ న్యూరో హాస్పిటల్ కి బంధువులు తీసుకువచ్చారు. కానీ నెల రోజుల నుండి పేషెంట్ కి ట్రీట్మెంట్ చేస్తున్నానని అని నమ్మబలికి 12,50,000 బిల్ కట్టించుకున్నారు.

# వైసీపీ నుంచి మరో ఐదుగురు జంప్

విజయవాడ, ఫిబ్రవరి 8, (

వైసీపీకి షాక్ తప్పదా? ఆ పార్టీ నుంచి పెద్ద ఎత్తున నేతలు బయటకు వెళ్ళనున్నారా? అన్నింటికీ మించి ఓ ఐదుగురు ఎమ్మెల్యేలు ఒకేసారి జంప్ చేయనున్నారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. జరుగుతున్న పరిణామాలు కూడా అలానే ఉన్నాయి. ఈ ఎన్నికల్లో వైసీపీకి దారుణ పరాజయం ఎదురయింది. కనీసం ప్రతిపక్ష హోదా కూడా దక్కలేదు. వై నాట్ 175 అన్న నినాదంతో బరిలో దిగిన ఆ పార్టీకి దక్కింది కేవలం 11 స్థానాలే. ఓ ఐదు ఆరు జిల్లాల్లో అయితే కనీసం ఖాతా కూడా తెరవలేదు. అదే సమయంలో గెలిచిన 11 మందిలో జగన్మోహన్ రెడ్డి ఒకరు. పుంగనూరు నుంచి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, తంబళ్లపల్లె నుంచి ఆయన సోదరుడు ద్వారకానాథ్ రెడ్డి గెలిచారు. అలాగే మంత్రాలయం నుంచి బాలనాగిరెడ్డి, దర్శి నుంచి బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి గెలుపు పొందిన వారిలో ఉన్నారు. అయితే మిగతా ఆరుగురు మాత్రం రిజర్వుడ్ నియోజకవర్గాల నుంచి గెలిచిన వారే. అయితే అందులో ఐదుగురు వైసీపీకి గుడ్ బై చెబుతారని ప్రచారం నడుస్తోంది. దీనికి కారణం లేకపోలేదు.ప్రస్తుతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శాసనసభను బహిష్కరించింది. కేవలం ఎన్నికల ఫలితాలు వచ్చిన తరువాత ఎమ్మెల్యేలుగా ప్రమాణస్వీకారం చేసేందుకే సభకు హాజరైంది. అక్కడ నుంచి వివిధ కారణాలు చెబుతూ శాసనసభ సమావేశాలకు హాజరు కావడం లేదు. అదే సమయంలో శాసనమండలిలో మాత్రం వైసిపి ఎమ్మెల్సీలు పాల్గొంటున్నారు. వైసిపి పక్ష నేత బొత్స సత్యనారాయణ నేతృత్వంలో కూటమి ప్రభుత్వంపై గళం ఎత్తుతున్నారు. కానీ ఆ ఛాన్స్ ఎమ్మెల్యేలకు లేకపోవడంతో వారిలో ఒక రకమైన అసంతృప్తి కనిపిస్తోంది. పైగా కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు కూడా ఉన్నారు. శాసనసభకు హాజరై ప్రజా సమస్యల పరిష్కారంలో తమ వంతు పాత్ర పోషించాలనుకుంటున్నారు కొంతమంది వైసీపీ ఎమ్మెల్యేలు. కానీ అధినేత రాజకీయ కారణాలు చెబుతూ అడ్డుకోవడంతో వారిలో ఒక రకమైన అసంతృప్తి ఉంది.మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి గత కొద్దిరోజులుగా వైసీపీ కార్యకలాపాలకు దూరంగా ఉంటున్నట్లు ప్రచారం నడుస్తోంది. ఇటీవల కర్నూలు జిల్లా వైసీపీ సమావేశానికి కూడా ఆయన హాజరు కాలేదు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నేతృత్వంలో జిల్లా స్థాయి సమావేశం నిర్వహించిన ముఖం చాటేసినట్లు తెలుస్తోంది. పైగా ఆయన కూటమి ప్రభుత్వంపై సాఫ్ట్ కార్నర్ తో ఉన్నట్లు సమాచారం. ఇంకోవైపు విశాఖ జిల్లాకు చెందిన వైసీపీ ఎమ్మెల్యే ఒకరు కూటమి పార్టీల నేతలతో సఖ్యతగా ఉంటున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే ఓ అయిదుగురు వైసీపీ ఎమ్మెల్యేలు ఒకేసారి టిడిపిలోకి ఫిరాయించేందుకు సిద్ధంగా ఉన్నట్లు సమాచారం.అయితే కూటమిపటిష్టమైన స్థితిలో ఉంది. 164 అసెంబ్లీ సీట్లతో అంతులేని మెజారిటీతో ఉంది. తెలుగుదేశం పార్టీ 135 సీట్లతో తిరుగులేని ఆధిపత్యంతో ఉంది. అటువంటిది విపక్ష వైసిపి ఎమ్మెల్యేలు వస్తే తీసుకుంటుందా అన్న ప్రశ్న వినిపిస్తోంది. 2014లో టిడిపిలోకి 23 మంది వైసీపీ ఎమ్మెల్యేలు ఫిరాయించారు. అందులో కొందరు మంత్రి పదవులు దక్కించుకున్నారు. అయితే టిడిపికి అదో మాయని మచ్చగా మిగిలింది. 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చింది. ఆ పార్టీలోకి సైతం ఓ నలుగురు టిడిపి ఎమ్మెల్యేలు ఫిరాయించారు. అది కూడా వైసీపీకి ప్రతికూల ప్రభావం చూపించింది. ఇటువంటి అనుభవాల దృష్ట్యా చంద్రబాబు ఇప్పుడు ఈ ఐదుగురు వైసీపీ ఎమ్మెల్యేలు వస్తామంటే తీసుకుంటారా? ఆ పరిస్థితి ఉందా? అంటే మాత్రం సమాధానం దొరకడం లేదు. అయితే రాజకీయ వ్యూహంలో భాగంగా వైసీపీకి వారి గుడ్ బై చెప్పవచ్చు కానీ.. న్యూట్రల్ గా ఉంటూ వైసీపీ అధినేతను ఇబ్బంది పెట్టవచ్చు. చూడాలి మరి ఏం జరుగుతుందో?

# వైసీపీ నుంచి మరో ఐదుగురు జంప్

విజయవాడ, ఫిబ్రవరి 8, (వైసీపీకి షాక్ తప్పదా? ఆ పార్టీ నుంచి పెద్ద ఎత్తున నేతలు బయటకు వెళ్ళనున్నారా? అన్నింటికీ మించి ఓ ఐదుగురు ఎమ్మెల్యేలు ఒకేసారి జంప్ చేయనున్నారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. జరుగుతున్న పరిణామాలు కూడా అలానే ఉన్నాయి. ఈ ఎన్నికల్లో వైసీపీకి దారుణ పరాజయం ఎదురయింది. కనీసం ప్రతిపక్ష హోదా కూడా దక్కలేదు. వై నాట్ 175 అన్న నినాదంతో బరిలో దిగిన ఆ పార్టీకి దక్కింది కేవలం 11 స్థానాలే. ఓ ఐదు ఆరు జిల్లాల్లో అయితే కనీసం ఖాతా కూడా తెరవలేదు. అదే సమయంలో గెలిచిన 11 మందిలో జగన్మోహన్ రెడ్డి ఒకరు. పుంగనూరు నుంచి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, తంబళ్లపల్లె నుంచి ఆయన సోదరుడు ద్వారకానాథ్ రెడ్డి గెలిచారు. అలాగే మంత్రాలయం నుంచి బాలనాగిరెడ్డి, దర్శి నుంచి బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి గెలుపు పొందిన వారిలో ఉన్నారు. అయితే మిగతా ఆరుగురు మాత్రం రిజర్వుడ్ నియోజకవర్గాల నుంచి గెలిచిన వారే. అయితే అందులో ఐదుగురు వైసీపీకి గుడ్ బై చెబుతారని ప్రచారం నడుస్తోంది. దీనికి కారణం లేకపోలేదు.ప్రస్తుతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శాసనసభను బహిష్కరించింది. కేవలం ఎన్నికల ఫలితాలు వచ్చిన తరువాత ఎమ్మెల్యేలుగా ప్రమాణస్వీకారం చేసేందుకే సభకు హాజరైంది. అక్కడ నుంచి వివిధ కారణాలు చెబుతూ శాసనసభ సమావేశాలకు హాజరు కావడం లేదు. అదే సమయంలో శాసనమండలిలో మాత్రం వైసిపి ఎమ్మెల్సీలు పాల్గొంటున్నారు. వైసిపి పక్ష నేత బొత్స సత్యనారాయణ నేతృత్వంలో కూటమి ప్రభుత్వంపై గళం ఎత్తుతున్నారు. కానీ ఆ ఛాన్స్ ఎమ్మెల్యేలకు లేకపోవడంతో వారిలో ఒక రకమైన అసంతృప్తి కనిపిస్తోంది. పైగా కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు కూడా ఉన్నారు. శాసనసభకు హాజరై ప్రజా సమస్యల పరిష్కారంలో తమ వంతు పాత్ర పోషించాలనుకుంటున్నారు కొంతమంది వైసీపీ ఎమ్మెల్యేలు. కానీ అధినేత రాజకీయ కారణాలు చెబుతూ అడ్డుకోవడంతో వారిలో ఒక రకమైన అసంతృప్తి ఉంది.మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి గత కొద్దిరోజులుగా వైసీపీ కార్యకలాపాలకు దూరంగా ఉంటున్నట్లు ప్రచారం నడుస్తోంది. ఇటీవల కర్నూలు జిల్లా వైసీపీ సమావేశానికి కూడా ఆయన హాజరు కాలేదు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నేతృత్వంలో జిల్లా స్థాయి సమావేశం నిర్వహించిన ముఖం చాటేసినట్లు తెలుస్తోంది. పైగా ఆయన కూటమి ప్రభుత్వంపై సాఫ్ట్ కార్నర్ తో ఉన్నట్లు సమాచారం. ఇంకోవైపు విశాఖ జిల్లాకు చెందిన వైసీపీ ఎమ్మెల్యే ఒకరు కూటమి పార్టీల నేతలతో సఖ్యతగా ఉంటున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే ఓ అయిదుగురు వైసీపీ ఎమ్మెల్యేలు ఒకేసారి టిడిపిలోకి ఫిరాయించేందుకు సిద్ధంగా ఉన్నట్లు సమాచారం.అయితే కూటమిపటిష్టమైన స్థితిలో ఉంది. 164 అసెంబ్లీ సీట్లతో అంతులేని మెజారిటీతో ఉంది. తెలుగుదేశం పార్టీ 135 సీట్లతో తిరుగులేని ఆధిపత్యంతో ఉంది. అటువంటిది విపక్ష వైసిపి ఎమ్మెల్యేలు వస్తే తీసుకుంటుందా అన్న ప్రశ్న వినిపిస్తోంది. 2014లో టిడిపిలోకి 23 మంది వైసీపీ ఎమ్మెల్యేలు ఫిరాయించారు. అందులో కొందరు మంత్రి పదవులు దక్కించుకున్నారు. అయితే టిడిపికి అదో మాయని మచ్చగా మిగిలింది. 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చింది. ఆ పార్టీలోకి సైతం ఓ నలుగురు టిడిపి ఎమ్మెల్యేలు ఫిరాయించారు. అది కూడా వైసీపీకి ప్రతికూల ప్రభావం చూపించింది. ఇటువంటి అనుభవాల దృష్ట్యా చంద్రబాబు ఇప్పుడు ఈ ఐదుగురు వైసీపీ ఎమ్మెల్యేలు వస్తామంటే తీసుకుంటారా? ఆ పరిస్థితి ఉందా? అంటే మాత్రం సమాధానం దొరకడం లేదు. అయితే రాజకీయ వ్యూహంలో భాగంగా వైసీపీకి వారి గుడ్ బై చెప్పవచ్చు కానీ.. న్యూట్రల్ గా ఉంటూ వైసీపీ అధినేతను ఇబ్బంది పెట్టవచ్చు. చూడాలి మరి ఏం జరుగుతుందో?

# చైనా ఛాంగే మిషన్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8,

చంద్రునిపై అన్వేషణకు సంబంధించి చైనా మరింత ముందుకు దూసుకెళుతోంది. ముఖ్యంగా చంద్రుడి దక్షిణ ధ్రువంపై నీటి నిల్వల కోసం స్మార్ట్ రోబోటిక్ 'ఫ్లయర్ డిటెక్టర్'ను పంపేందుకు ఏర్పాట్లు పూర్తి చేస్తోంది. ఈ విషయాన్ని సౌత్ చైనా మార్నింగ్ పోస్ట్ తన కథనంలో వెల్లడించింది. భవిష్యత్తులో చంద్రునిపై శాస్త్రీయ పరిశోధనలు, మానవ స్థావరాల ఏర్పాటు కోసం చైనా ఇప్పటికే అనేక మిషన్లను ప్రణాళికాబద్ధంగా అమలు చేస్తోంది.చైనా 2026లో చేపట్టనున్న ఛాంగే–7 మిషన్‌లో భాగంగా ఈ ఫ్లయింగ్ రోబో డిటెక్టర్‌ను చంద్రునిపైకి పంపనుంది. దీనితో పాటు ఒక ఆర్బిటర్, ల్యాండర్, రోవర్ కూడా ఈ మిషన్‌లో ఉండనున్నాయి. చంద్రుడి దక్షిణ ధ్రువంపై గడ్డకట్టిన మంచు (ఫ్రోజెన్ వాటర్) ఉన్న ప్రాంతాలను కనుగొనడం, ఆ నీటి ప్రయాణ మార్గాలను విశ్లేషించడం ఈ మిషన్ ప్రధాన లక్ష్యం.ఈ మిషన్ ద్వారా చంద్రునిపై నీరు ఉన్న ప్రదేశాలను ఖచ్చితంగా గుర్తిస్తే, భూమి నుంచి నీటిని అక్కడికి తరలించాల్సిన అవసరం తగ్గిపోతుంది. దీని వల్ల వ్యయ భారం గణనీయంగా తగ్గుతుందని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. అంతేకాదు, భవిష్యత్తులో చంద్రునిపై మానవ నివాసాల ఏర్పాటుకు ఇది కీలక ముందడుగు కానుంది. అంతర్జాతీయంగా చంద్ర, అంగారక అన్వేషణల్లో చైనా అత్యంత శక్తివంతమైన పోటీదారుగా ఎదుగుతున్న సూచనలు కనిపిస్తున్నాయి.ఈ రోబో అత్యంత ఆధునిక సాంకేతికతను ఉపయోగించి రూపొందించబడింది. ఇది గాల్లోకి ఎగిరిన తర్వాత డజన్ల కొద్దీ మైళ్లు ప్రయాణించగలదు. ఎగువ–దిగువ ప్రాంతాల్లో కూడా ఇది సులువుగా ల్యాండ్ అవ్వగలదు.ఎగుడుదిగుడు ప్రాంతాలపై సాఫీగా ప్రయాణించేందుకు ప్రత్యేకమైన కాళ్లు అమర్చారు. నాలుగు ఇంధన ట్యాంకులు, చిన్న థ్రస్టర్లు అమర్చారు. దీని టేకాఫ్, ల్యాండింగ్ అత్యంత సులభతరం చేశారు. మైనస్ 100 డిగ్రీల ఉష్ణోగ్రతలను తట్టుకునేలా రూపొందించారు.ఈ రోబో ఎలా పనిచేస్తుందో వివరిస్తూ ప్రాజెక్ట్ డిప్యూటీ చీఫ్ డిజైనర్ టాంగ్ యూహువా మాట్లాడుతూ, "మనిషి ఎత్తైన ప్రదేశం నుంచి దూకినప్పుడు కాళ్లను కొంచెం మడతపెట్టుకుంటాడే, ఇదీ అలాగే కదలుతుంది. కఠినమైన భౌగోళిక ప్రాంతాల్లో కూడా ఇది స్వేచ్ఛగా తిరగగలదు" అని తెలిపారు.భవిష్యత్తులో చంద్రునిపై శాస్త్రీయ పరిశోధనలతో పాటు మానవ స్థావరాల ఏర్పాటు చేయాలని చైనా భావిస్తోంది. ఇందుకోసం మూల??త సేవలు, నీటి వనరులు, నివాస ఏర్పాటుకు అవసరమైన క్షేత్రస్థాయి పరిశోధనలు ఇప్పటికే చేపట్టింది.

2026లో ఛాంగే–7 మిషన్ విజయవంతమైతే, చంద్రునిపై స్థిరమైన మానవ నివాసాలకు మార్గం సుగమమవుతుంది.చంద్రునిపై నీటి వనరుల గురించి ఖచ్చితమైన సమాచారం లభిస్తే, భవిష్యత్తులో అంగారక అన్వేషణను కూడా మరింత వేగంగా కొనసాగించవచ్చు. అందుకే, చంద్రునిపై స్థిరమైన స్థావరం ఏర్పాటు చేయడం ద్వారా అంగారక యాత్రల వ్యయాన్ని తగ్గించుకోవాలని చైనా ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ప్రాజెక్ట్ చీఫ్ డిజైనర్ వూ వెరెన్ మాట్లాడుతూ, "ఛాంగే–7 మిషన్ భారీ సవాళ్లను ఎదుర్కొంటోంది. దీన్ని మైనస్ 100 డిగ్రీల ఉష్ణోగ్రతలను తట్టుకునేలా రూపొందించాం. ఇది భవిష్యత్తు చంద్ర అన్వేషణకు అత్యంత ముఖ్యమైన మిషన్" అని వ్యాఖ్యానించారు.చైనా ఇప్పటికే తన సొంత తియాన్‌గాంగ్ అంతరిక్ష కేంద్రాన్ని నిర్మించింది. అంతేకాకుండా, అక్కడ వ్యోమగాములను పంపించి ప్రయోగాలను కూడా విజయవంతంగా నిర్వహించింది. ఇప్పుడు చంద్రుడిపై మరింత విస్తృతంగా పరిశోధనలు చేయాలని చూస్తోంది.

# బీజేపీని గెలిపించిన రాహుల్...

హైదరాబాద్, ఫిబ్రవరి 8,

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ సోషల్ మీడియా ఎక్స్ వేదికగా ఆసక్తికర పోస్ట్ చేశారు. 'బీజేపీని మరోసారి గెలిపించిన రాహుల్ గాంధీకి కంగ్రాట్స్' అంటూ పోస్ట్ పెట్టారు. దీనికి రాహుల్ గాంధీ గురించి ఆయన గతంలో మాట్లాడిన ఓ వీడియోను ట్యాగ్ చేశారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం దిశగా దూసుకుపోతున్న నేపథ్యంలోనే కేటీఆర్ ఈ పోస్ట్ పెట్టినట్లు తెలుస్తోంది.మరోసారి బీజేపీని గెలిపించిన రాహుల్ గాంధీకి కంగ్రాట్స్ అంటూ కేటీఆర్ ఎద్దేవా చేశారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన పోస్ట్ ఎక్స్లో ట్రెండ్ అవుతోంది. ఈ పోస్ట్కు గతంలో తాను ఇండియా టుడేకు ఇచ్చిన ఇంటర్వ్యూను కేటీఆర్ జతచేశారు. ఆ వీడియోలో ఆయన మాట్లాడుతూ.. బీజేపీకి అతిపెద్ద కార్యకర్త ఎవరైనా ఉంటే అది రాహుల్ గాంధీనే అని ఎద్దేవా చేశారుఆ



వీడియోలో కేటీఆర్ మాట్లాడుతూ.. 'రాహుల్ గాంధీకి బీజేపీని నిలువరించే సత్తా లేదు. ఒకవేళ ఆయనకు ఆ దమ్ము ఉంటే వెళ్లి ఉత్తర్రప్రదేశ్లో, గుజరాత్లో, బిహార్లో ఆ పార్టీతో కొట్లాడాలి. కానీ అలా చేయకుండా తెలంగాణకు వచ్చి బీజేపీని నిలువరించే సత్తా ఉన్న నేతలతో పోరాడతానంటారు. దేశంలో మోదీకి ఉన్న అతి పెద్ద కార్యకర్త రాహుల్ గాంధీనే. ఆయన లాంటి వ్యక్తి ఉన్నంతకాలం నరేంద్ర మోదీ ఏమైనా చేయలరు. ఎంతకాలమైనా దేశాన్ని పాలించగరు' అని అన్నారు.

అస్త్రసన్యాసం చేసే రాహుల్ గాంధీ అసలు నాయకుడేనా?

ప్రస్తుతం దేశంలో బీజేపీని నిలువరించేవి అవి కేవలం రీజినల్ పార్టీలు, స్ట్రాంగ్ లీడర్లైన కేసీఆర్, కేజ్రీవాల్, మమతా బెనర్జీ స్టాలిన్ లాంటి వారు మాత్రమేనన్నారు. దేశమంతా భారత్ జోడో యాత్ర చేపట్టిన రాహుల్ గాంధీ గుజరాత్లో ఎందుకు చేయలేదని అడిగారు. మ్యాచ్ ఫిక్సింగా లేక మోదీ అంటే రాహుల్కు భయమా అని ప్రశ్నించారు. ఎన్నికల ముందు అస్త్రసన్యాసం చేసే రాహుల్ గాంధీ అసలు నాయకుడేనా అని ఎద్దేవా చేశారు. ఇలాంటి నేత ముందుండి నడిపిస్తున్న కాంగ్రెస్ పార్టీ మోదీని ఏం ఎదుర్కొంటుంది, బీజేపీని ఎలా ఓడిస్తుందని ప్రశ్నించారు. ఢిల్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం దిశగా పయనిస్తున్న నేపథ్యంలో కేటీఆర్ చేసిన ఈ పోస్ట్ వైరల్ అవుతోంది.ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ కొనసాగుతోంది. మధ్యాహ్నం 12 గంటల సమయానికి బీజేపీ 45 స్థానాల్లో ఆధిక్యంతో దూసుకుపోతోంది. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి అవసరమైన 36 స్థానాల మ్యాజిక్ ఫిగర్ను దాటేసింది. బీజేపీ 45 స్థానాల్లో లీడింగ్లో ఉంటే ఆమ్ ఆద్మీ పార్టీ 25 స్థానాల్లో మాత్రమే ముందంజలో ఉంది. కాంగ్రెస్తోపాటు ఇతర పార్టీలు ఇంకా ఖాతా కూడా తెరవకపోవడం గమనార్హం.

# మేడిబావి ప్రాంతంలో పర్యటించిన కార్పొరేటర్ డాక్టర్ సామల హేమ

సికింద్రాబాద్

కార్పొరేటర్ డాక్టర్ సామల హేమ మేడిబావి ప్రాంతంలో వాటర్ వర్క్స్ అధికారులతో కలిసి పర్యటించారు. స్థానికుల ఫిర్యాదు మేరకు ప్రతిరోజూ రెగ్యులర్ గా డ్రైనేజీ ఓవర్ ఫ్లో అవుతుంది అని కార్పొరేటర్ డాక్టర్ సామల హేమ దృష్టికి తీసుకురాగా స్పందించిన ఆమె ఆ ప్రాంతంలో అధికారులతో పర్యటించి డ్రైనేజీ లైన్ ను పరిశీలించి సమస్యను గుర్తించారు. ఈ సందర్భంగా యాక్షన్ ప్లాన్ చేయాలని అధికారులను ఆదేశించారు. నూతన డ్రైనేజీ లైన్ కి ప్రపోజల్స్ తయారు చేయాలని సూచించారు. వీలైనంత త్వరగా డ్రైనేజీ లైన్ పనులకు నిధులు మంజూరు అయ్యేలా కృషి చేయాలని అధికారులను కోరారు. త్వరగా పనులు పూర్తి ఓవర్ ఫ్లో కాకుండా శాశ్వత పరిష్కారం అయ్యేలా కృషి చేస్తామని ఆమె స్థానికులకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా స్థానికులతో మాట్లాడుతూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఏదైనా సమస్య ఉంటే మా దృష్టికి తీసుకురావాలని కోరారు. రేవంత్ రెడ్డి పాలనలో ఫించన్లు,డబుల్ బెడ్రూమ్ ఇళ్లు ఆశ చూపారని మాకు ఎలాంటి స్కీమ్ వర్తించలేదని కార్పొరేటర్ దృష్టికి తీసుకురాగా ప్రజల తరఫున మేము ప్రశ్నిస్తూనే ఉన్నామని మీ సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ మేనేజర్ కుషాల్ తదితరులు పాల్గొన్నారు

# హెబ్రోన్ చర్చి పై తీన్మార్ మల్లన్న దాడి ఖండించిన క్రైస్తవ సంఘాలు

హైదరాబాద్ ముషీరాబాద్ లోని హెబ్రోన్ చర్చి పైన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆయన అనుచరులతో కలిసి దాడి చేయడాన్ని ఓయూ విద్యార్థి సంఘాలు, క్రైస్తవ సంఘాలు తీవ్రంగా ఖండించాయి. ఈ మేరకు ఉస్మానియా యూనివర్సిటీలోని ఆర్ట్స్ కళాశాల వద్ద ప్లకార్డులు పట్టుకొని నిరసన వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ లో కులగణన చిచ్చు

హైదరాబాద్, ఫిబ్రవరి 8

తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన కులగణన ఆ పార్టీలో చిచ్చు పెట్టింది. దీనిపై ప్రతిపక్షాల కంటే ముందుగానే కాంగ్రెస్ నేతలే ఫైర్ అవుతున్నారు. బీసీల జనాభా తగ్గించేసి అగ్రకులాలకు పెద్ద పీట వేశారని ఆరోపిస్తున్నారు. అలా ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా గళం వినిపించిన మొదటి వ్యక్తి కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న. ఆ కులగణన సర్వేను జానారెడ్డి లెక్కలతో ఆయన పోల్చి తగులబెట్టారు. దీంతో కాంగ్రెస్‌లో ఒక్కసారిగా రాజకీయం కాక రేపింది. దేశంలో బీసీ కులగణనపై కాంగ్రెస్ పార్టీ ఓ స్టాండ్ తీసుకొని పోరాటం చేస్తోంది. బీసీలకు రాజ్యాంగబద్ధమైన పదవుల్లో పెద్ద పీట వేసేలా వారి జనాభాపై గణన చేపట్టాలని కేంద్రాన్ని డిమాండ్ చేస్తోంది. ఆ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో సర్వేలు చేస్తూ కేంద్రంపై ఒత్తిడి పెంచుతోంది. ఈ క్రమంలో కేంద్రంపై ఒత్తిడి పెంచడం పక్కన పెడితే సొంత పార్టీలో కుంట్లకు కారణమవుతోంది. కాంగ్రెస్ అధినాయకత్వం ఆలోచనకు అనుగుణంగా తెలంగాణలో ప్రభుత్వ నడుచుకుంది. తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల కంటే ముందు, ఎన్నికల సందర్భంలో, ఎన్నికల తర్వాత అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా బీసీ కులగణనపై ప్రకటనలు చేస్తూనే ఉన్నారు. ప్రత్యేకంగా బీసీ డిక్లరేషన్ చేశారు. ప్రచారంలో కూడా ఇదే అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారు. అధికారంలోకి వచ్చిన ఏడాది తర్వాత బీసీ గణనపై కీలక నిర్ణయం తీసుకున్నారు. మొత్తానికి యాభై రోజుల్లోనే సర్వే పూర్తి చేసి బీసీ గణన పూర్తి చేశారు. ఇంత వరకు బాగానే ఉన్నా సర్వే ఫలితాల చాలా మందికి ఆగ్రహం తెప్పించాయి. గతంలో ప్రభుత్వం వద్ద ఉన్న లెక్కలకు ఇప్పుడు ప్రభుత్వం విడుదల చేసిన లెక్కలకు చాలా తేడాలు ఉన్నాయని ఫైర్ అవుతున్నారు.ఇదంతా ప్రతిపక్షాలు చేస్తే ఎలాంటి అధికార పార్టీ ఏదో ప్రతి విమర్శలతో సమాధానం చెప్పుకోగలుగుతుంది. కానీ సొంత పార్టీలో సర్వే వివాదం ఇప్పుడు కాంగ్రెస్‌లో కాకపుట్టిస్తోంది. సొంత పార్టీ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఈ సర్వేను పూర్తిగా తప్పుపట్టారు. సర్వే బయటకు వచ్చిన రోజే వాటిని మంటల్లో కాల్చి బూడిద చేశారు. అంతేకాకుండా సొంత పార్టీలోని ఓ వర్గం నేతలపై మండిపడ్డారు. వాళ్ల ప్రభావంతోనే తప్పుడు లెక్కలతో సర్వే అంటూ ప్రజల ముందు ఉంచారని విమర్శలు చేశారు. ఓ సామాజిక వర్గంపై చేసిన కామెంట్స్‌తోపాటు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా తీసుకున్న స్టాండ్‌పై కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకత్వం తీన్మార్ మల్లన్నపై గుర్రుగా ఉంది. అన్నింటికీ సమాధానం చెప్పాలని ఆయనకు కాంగ్రెస్ పార్టీ షోకాజ్ నోటీసు జారీ చేసింది. ఇప్పుడు ఈ షోకాజ్ నోటీసుపై కూడా మల్లన్న మండిపడుతున్నారు. బీసీల కోసం మాట్లాడితే నోటీసులు ఇస్తారా అంటూ ఫైర్ అవుతున్నారు. ఈ కులగణనను తప్పుదారి పట్టించిన వారికే నోటీసులు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. రాష్ట్రంలో దాదాపు 40 లక్షల మంది బీసీల జనాభాను గల్లంతు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీని బీసీల నుంచి దూరం చేయాలని కొందరు చూస్తున్నారని మల్లన్న ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధినాయకత్వం స్టాండ్ క్లియర్‌గానే ఉందని కానీ రాష్ట్ర ప్రభుత్వం తీరే అభ్యంతరంకరంగా ఉందని కీలక వ్యాఖ్యలు చేశారు. అందుకే బీసీలకు షోకాజ్ నోటీసులు ఇచ్చేలా చేస్తున్నారని మండిపడ్డారు. తాను నమ్మే బీసీలు ఈ నోటీసులు సమాధానం ఇవ్వమంటే పన్నెండో తేదీలోపు ఆన్సర్ చేస్తానని అన్నారు.తీన్మార్ మల్లన్న ప్రభుత్వంపై తిరుగుబాటు జెండా ఎగరేస్తున్నారని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. తాను గత ప్రభుత్వ హయాంలో జరిగిన అక్రమాలపై పోరాడినప్పుడు ఇప్పుడు మాట్లాడుతున్న కాంగ్రెస్ నేతలు ఎక్కడ పడుకున్నారనే మాటలు అందులో భాగమేనంటున్నారు. తనపై విమర్శలు చేసే వారంతా రాజీనామా చేస్తే తానూ రాజీనామా చేస్తానని ఎవరిబలం ఎంతో తెలుస్తుందని సవాల్ చేశారు. కాంగ్రెస్ నాయకత్వంతో తాడోపేడో తేల్చుకునేందుకు మల్లన్న రెడీ అవుతున్నారని అందుకే ఈ నిర్ణయం తీసుకున్నారని చెబుతున్నారు.

## ఆప్ ను ఊడ్చిపారేశాం ఢిల్లీ మాదే... తెలంగాణలోని ఎమ్మెల్సీ సీట్లూ మావే... కేంద్ర మంత్రి బండి సంజయ్

హైదరాబాద్

తెలంగాణ మేధావులారా...ఆలోచించి ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటేయాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ పిలుపునిచ్చారు. 'అక్రమ దందాలతో, అక్రమాలతో జైలుకు పోయిన నాయకుడు మాకొద్దు. నీతివంతమైన మోదీ పాలన ఢిల్లీలోనూ రావాలని ప్రజలు ఆకాంక్షించారు. అందుకే చీపురుతోనే ఆప్ పార్టీని ఊడ్చి పారేశారు. తెలంగాణలోని ఎమ్మెల్సీ సీట్లూ మావేనని అన్నారు.

## చర్లగూడెం ప్రాజెక్టు పనులను అడ్డుకున్న స్థానికులు

నల్లగొండ

మర్రిగూడెం మండలం, శివన్నగూడెం శివారులోని చర్లగూడెం ప్రాజెక్ట్ పనులను.. నర్సిరెడ్డి గూడెం గ్రామస్థులు అడ్డుకున్నారు. గ్రామానికి చెందిన మాదగోని యాదయ్య కు పూర్తిస్థాయిలో నష్ట పరిహారం ఇవ్వకుండానే, గ్రామము నుంచి పంపిస్తున్నారని ఆరోపించాడు. తనకు చావే శరణ్యమాంటూ పురుగుల మందు, పెట్రోల్ బాటిల్ తో నిరసనకు దిగాడు. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా తమను ఖాళీ చేయమంటున్నారని.. శివన్నగూడెం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ముంపు గ్రామమైన నర్సిరెడ్డిగూడెం వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు, కాంట్రాక్టర్ తమను బెదిరిస్తున్నారని ఆరోపించారు. 32 మందికి ఇళ్ల స్థలాలు, 15 మందికి ఆర్ ఆర్ ప్యాకేజీ ఇచ్చే వరకు ఖాళీ చేసే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు....

# భారత్ మాలలోకి.. బెజవాడ బైపాస్

విజయవాడ, ఫిబ్రవరి 8, (న్యూస్ పల్స్)

విజయవాడ వాసుల దశాబ్దాల కల సాకారం కాబోతోంది. ట్రాఫిక్ వల్ల ఎన్నో ఏళ్లుగా పడుతున్న నరకయాతన నుంచి విముక్తి లభించనుంది. ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న విజయవాడ పశ్చిమ బైపాస్ దాదాపు పూర్తి కావొచ్చింది. ఈ రోడ్డును ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది.కోల్‌కత్తా- చెన్నై ఎన్‌హెచ్ 16 జాతీయ రహదారి నిత్యం రద్దీగా ఉంటుంది. ముఖ్యంగా విజయవాడలో మరీ ఎక్కువ. ఈ పరిస్థితి చెక్ పెట్టాలని ప్రభుత్వం చర్యలు చేపట్టింది. దీంట్లో భాగంగా.. జాతీయ రహదారిపై రద్దీని తగ్గించడానికి బైపాస్ రోడ్డును నిర్మించాలని సంకల్పించింది. దీని ద్వారా విజయవాడ నగరంలోకి వెళ్లకుండానే హైదరాబాద్, విశాఖపట్నం, చెన్నై వెళ్లేలా నిర్మాణం చేపట్టారు.అమరావతికి కనెక్టివిటీ పెంచడం కోసం 20017లో అప్పటిలో ప్రభుత్వం పక్కా ప్రణాళిక రూపొందించింది. గన్నవరం సమీపంలోని చిన్న అవుటుపల్లి నుంచి.. మంగళగిరి సమీపంలోని కాజా టోల్‌గేట్ వరకు బైపాస్ రోడ్డు నిర్మాణాన్ని ప్రతిపాదించింది. 47 కిలోమీటర్ల మేర దీన్ని నిర్మించాలని ప్లాన్ చేశారు. దీనికోసం భూసేకరణ చేసి.. ఆరు వరుసల నిర్మాణానికి సంబంధించి డీపీఆర్ సిద్ధం చేసి.. అప్పటి కేంద్ర ప్రభుత్వానికి పంపింది.కేంద్రం ఈ ప్రాజెక్టును భారత్ మాలలో చేర్చి.. నిర్మాణ బాధ్యతలను జాతీయ రహదారుల విభాగానికి అప్పగించింది. దీన్ని పలు ప్యాకేజీలుగా విభజించి నిర్మాణ పనులు చేపట్టారు. చిన్నఅవుటుపల్లి నుంచి గొల్లపూడి వరకు ప్యాకేజీ 3గా ప్రకటించి.. నిర్మాణ బాధ్యతలను మేఘా సంస్థకు అప్పగించారు. గొల్లపూడి నుంచి కాజా టోల్‌గేట్ వరకు ప్యాకేజీ 4గా విభజించి.. నవయుగ, ఆదానీ గ్రూప్ సంస్థలకు నిర్మాణ బాధ్యతలు ఇచ్చారు.

2021లో నిర్మాణ సంస్థలు పనులు ప్రారంభించి.. శరవేగంగా చేశాయి. చిన్నఅవుటుపల్లి నుంచి గొల్లపూడి మార్గంలో దాదాపు 95 శాతం పనులు పూర్తయ్యాయి. విజయవాడ పశ్చిమ బైపాస్ రోడ్డు పనులను రూ.11,048 కోట్లతో చేపట్టారు. తాజాగా నిర్మించే రోడ్డు నిర్మాణంలో ప్రమాదాలకు తావు లేకుండా భద్రతా చర్యలు తీసుకున్నారు. ఈ బైపాస్ నిర్మాణంతో.. విజయవాడ శివారు ప్రాంతాలు వేగంగా అభివృద్ధి చెందున్నాయి. గతంలో విజయవాడ నుంచి నున్న వైపు వెళ్లేందుకు సరైన రోడ్డు మార్గాం లేదు. దీంతో ఆవైపు ప్రాంతాలు అభివృద్ధికి నోచుకోలేదు. ఇప్పుడు ఈ బైపాన్ నిర్మాణంతో.. ఆ ప్రాంత రూపురేఖలు మారిపోయాయి.ఈ రోడ్డును అత్యాధునిక సాంకేతికతను ఉపయోగించి నిర్మించారు. 100 కిలోమీటర్ల వేగంతో వెళ్లేలా దీన్ని నిర్మించారు. పరిమిత వేగం దాటితే గుర్తించేలా.. స్పీడ్ గన్స్, సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. అటు సోలార్ సిస్టమ్ లైటింగ్ ఏర్పాటు చేశారు. రోడ్డు మొత్తం వీటిని అమర్చారు. ఎక్కడా చీకటి ఉండకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. ఇక ప్రమాదాలు జరగకుండా.. అవసరమైన ప్రతిచోటా సైన్ బోర్డులు ఏర్పాటు చేశారు. స్పీడ్ తగ్గించాల్సిన ప్రాంతాల్లో ఇండికేషన్స్ పెట్టారు.పశ్చిమ బైపాస్ నిర్మాణంతో.. దీనివెంట రియల్ ఎస్టేట్ వెంచర్లు వెలిశాయి. రియల్ ఎస్టేట్ వ్యాపారులు, పారిశ్రామికవేత్తలు భూములు కొనుగోలు చేయడంతో.. ధరలు బాగా పెరిగాయని అక్కడి ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. పొలాల ధరలు కూడా పెరిగాయని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఎకరాకు రూ.2 కోట్లు ఉండగా.. ఈ రోడ్డు నిర్మాణంతో ప్రస్తుతం రూ.6 నుంచి 7 కోట్లు ఉందని స్థానికులు చెబుతున్నారు. రోడ్డు మొత్తం పూర్తయితే.. ఈ ప్రాంతం ఇంకా అభివృద్ధి చెందుతుందని భావిస్తున్నారు.

# ఆపరేషన్ అరణ్య,,,,

విజయవాడ, ఫిబ్రవరి 8, ( ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా, పంచాయితీ శాఖ మంత్రిగా పవన్ కళ్యాణ్ పంచాయితీలలో ఎలాంటి సంస్కరణలు తీసుకొచ్చాడో మనమంతా చూస్తూనే ఉన్నాం. కేవలం ఆరు నెలల కాలం లో పల్లెల్లో ఉండే సమస్యలన్నిటినీ గ్రామసభలు ద్వారా తెలుసుకొని, వాటిని పరిష్కరించి, ప్రతీ పల్లెలోనూ రోడ్లను వేయించి చరిత్ర సృష్టించాడు. దేశం మొత్తం ఈ విషయం లో మన ఆంధ్ర ప్రదేశ్ వైపు చూసేలా చేసాడు. రెండవ విడత గ్రామసభలు ఏర్పాటు చేసేలోపు, పవన్ కళ్యాణ్ తాను తీసుకున్న శాఖలలో ఒకటైన అటవీ శాఖపై ఇప్పుడు దృష్టి పెట్టాడు. అడవులను కేంద్రంగా చేసుకొని ఎన్ని అక్రమాలు జరుగుతున్నాయో మనమంతా చూస్తూనే ఉన్నాం, ముఖ్యంగా శేషాచలం అడవుల్లో దొరికే ఎర్ర చందనాన్ని దోచుకుంటూ విదేశాలకు అక్రమ రవాణా చేయడం ఎన్నో దశాబ్దాల నుండి మనం చూస్తూనే ఉన్నాం. దురదృష్టం ఏమిటంటే అప్పట్లో పోలీసులే స్మగ్లర్లకు దారి చూపించేవారు. పవన్ కళ్యాణ్ 'ఆపరేషన్ అరణ్య' పేరుతో మన రాష్ట్రంలో ఉన్న అధ్వనులను ద్వంసం చేస్తున్న వాళ్లపై కఠిన చర్యలు తీసుకునేందుకు సిద్ధమయ్యాడు. ఈ 'ఆపరేషన్ అరణ్య' ద్వారా ముఖ్యంగా ఆయన ఎర్రచందనం అక్రమ రవాణా చేసేవారిపై ఉక్కుపాదం మోపనున్నాడు. అందుకు సంబంధించి అటవీ శాఖ అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేసాడు. అంతే కాకుండా అటవీ భూములను ఆక్రమించిన వారిపై కూడా ఆయన చర్యలు తీసుకునేందుకు కార్యాచరణ మొదలు పెట్టాడు. ఈ రెండు అంశాలలో ఇప్పటి వరకు చిన్నవాళ్లను టార్గెట్ చేసింది చాలు, ఇక నుండి పెద్దవాళ్ళను టార్గెట్ చేయాలనీ ఈ సందర్భంగా పోలీసులకు ఆదేశాలు జారీ చేశాడు. ఈ ఆపరేషన్ ద్వారా ఆయన వన్య ప్రాణుల సంరక్షణ వైపు కూడా ప్రత్యేక దృష్టి సారించాడు. అనేక ప్రాంతాల్లో ఏనుగులు అడవుల నుండి తప్పి పోయి జన సంచారం ఉన్న చోటుకి వచ్చి విధ్వంసం సృష్టించడం వంటివి మనం చాలానే చూసాము. అలాంటి పరిస్థితులను రాకుండా చేయడానికి ఆయన చర్యలు చేపట్టబోతున్నాడు.అంతే కాకుండా అటవీ భూములను విస్తరింపజేసి పచ్చదనం ఉట్టిపడేలా ఆయన పలు జాగ్రత్తలు తీసుకుంటున్నాడు. ఓవరాల్ గా ఆయన పంచాయితీ శాఖలో ఎలాంటి విప్లవత్వమక మార్పులు తీసుకొచ్చాడో, అలాంటి మార్పులు అటవీ శాఖలో కూడా తీసుకొచ్చేందుకు ఫుల్ ఫోకస్ పెట్టాడు. ఇందులో ఆయన ఎంత వరకు సక్సెస్ అవుతాడో చూడాలి. అటవీ భూములను ఆక్రమించుకున్న వారిలో కేవలం వైసీపీ నాయకులు మాత్రమే కాదు, కూటమి నాయకులు కూడా ఉండొచ్చు. మరి వాళ్లపై కూడా పవన్ కళ్యాణ్ చర్యలు తీసుకుంటాడా లేదా అనేది ఇప్పుడు పెద్ద ప్రశ్న. రాయలసీమ ప్రాంతం లో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దందా ఎలాంటిదో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. మరి ఆయనకీ ఎదురుగ నిలబడి పవన్ కళ్యాణ్ అతన్ని ఆటలను అరికట్టగలడా లేదా అనేది చూడాలి. ఒకవేళ అరికట్టగలిగితే పవన్ కళ్యాణ్ హిస్టరీ క్రియేట్ చేసిన వాడు అవుతాడు.

# తండేల్ కు సిక్కోలుతో సంబంధం ఏంటి?

శ్రీకాకుళం, ఫిబ్రవరి 8, (న

మత్స్యకారుల జీవన విధానాన్ని కళ్లకు కట్టినట్లు చూపించిన సినిమా 'తండేల్'. నాగచైతన్య, సాయి పల్లవి జంటగా నటించిన ఈ చిత్రానికి దర్శకుడు చందు మొండేటి. శ్రీకాకుళం జిల్లాలో మత్స్యకార గ్రామంలో జరిగిన యదార్థ ఘటనను ఇతివృత్తంగా తీసుకొని ఈ సినిమాను చిత్రీకరించారు. వాస్తవ ఘటనల ఆధారంగా అల్లిన ఫిక్షనల్ లవ్ స్టోరీ ఇది. హీరోయిన్ శ్రీకాకుళంలో ఉంటే.. హీరో పాకిస్తాన్ లో ఉంటాడు. తండేల్ అంటే గుజరాతీ పదం. గుజరాత్ లోని మత్స్యకారులు ఈ పదాన్ని ఎక్కువగా ఉపయోగిస్తారు. తండేల్ అంటే లీడర్. కెప్టెన్ ఆఫ్ ద బోట్ అని అర్థం. వేటకు వెళ్లే సమయంలో ప్రతి బోటులోను పదిమందికి పైగా జాలర్లు ఉంటారు. ఒకేసారి బోట్లలో వేటకు బయలుదేరుతారు. జాలర్ల సమూహానికి లీడర్ గా ఉండే వ్యక్తిని తండ్రి అని పిలుస్తుంటారు. శ్రీకాకుళం జిల్లాలోని మత్స్యకారులు జీవనాధారం కోసం ఏడాదిలో తొమ్మిది నెలల పాటు వేటకు వెళ్తారు. స్థానికంగా వేట గిట్టుబాటు కాక ఎక్కువమంది గుజరాత్ వెళ్తుంటారు. అక్కడ ప్రాచుర్యంలో ఉన్న తండేల్ పదం.. శ్రీకాకుళం జిల్లా మత్స్యకారులకు కూడా వాడుకగా మారింది.తాజాగా విడుదలైన తండేల్ చిత్రం శ్రీకాకుళం జిల్లాల వెలుగు చూసిన ఒక వాస్తవిక కథ. 2018 నవంబర్ 31న శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలకు చెందిన 22 మంది మత్స్యకారులు అరేబియా సముద్రంలో చేపల వేటకు వెళ్లారు. వీరంతా గుజరాత్ లోని వీరావల్ ప్రాంతంలో చేపల వేటకు సంబంధించి పనికి కుదిరారు. యాట జూలై, ఆగస్టు సమయాల్లో గుజరాత్ వెళుతుంటారు. తిరిగి ఫిబ్రవరి, మార్చి నెలలో స్వస్థలాలకు చేరుకుంటారు. జిల్లా వ్యాప్తంగా మత్స్యకారులు దీనినే అనుసరిస్తుంటారు.అయితే ఇలా వెళ్లిన శ్రీకాకుళం జిల్లా డి.మత్సలేశం గ్రామానికి చెందిన మత్స్యకారులు 2018 నవంబర్ 31న చేపల వేటకు వెళ్లారు. అరేబియా మహాసముద్రంలో పాకిస్తాన్ జలాల్లోకి ప్రవేశించారు. పాకిస్తాన్ పోస్ట్ గార్డులకు పట్టుబడ్డారు. మొత్తం నాలుగు బోట్లలో 22 మంది మత్స్యకారులు వేటకు వెళ్ళగా.. అందులో మూడు బోట్లు పాకిస్తాన్ జలాల్లోకి వెళ్లిపోయాయి. ఆ బోట్ల లో ఉన్న మత్స్యకారులు పాకిస్తాన్ బందీలుగా మారిపోయారు. ఈ విషయాన్ని మిగతా ఒక బోటులో ఉన్న మత్స్యకారులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. అప్పట్లో ఉన్న రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించింది. అప్పటి కేంద్ర మంత్రి సుష్మా స్వరాజ్ పాకిస్తాన్ ప్రభుత్వంతో పలుమార్లు సంప్రదింపులు జరిపారు. అనేక చర్చలు జరిపిన తర్వాత చివరకు 2020 జనవరి 6న పాకిస్తాన్ చెర నుంచి మత్స్యకారులు విముక్తి అయ్యారు.

అయితే ఈ చిత్రం శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ మండలం డి. మత్స్యలేసం గ్రామంతో ప్రారంభం అవుతుంది. ఒక విధంగా చెప్పాలంటే ఈ గ్రామానికి చెందిన మత్స్యకారుల జీవనాన్ని, విదేశీ జలాల్లో చిక్కుకోవడాన్ని ఇతివృత్తంగా తీసుకొని దర్శకుడు చందు మండేటి ఒక పర్ఫెక్ట్ లవ్ స్టోరీని క్రియేట్ చేయగలిగారు. ఎందుకుగాను చాలాసార్లు ఆ చిత్ర యూనిట్ శ్రీకాకుళం జిల్లా మత్స్యలేశంలో పర్యటించింది. జిల్లాలోని మత్స్యకార ప్రాంతాల్లో స్థితిగతులను కూడా తెలుసుకుంది. పూర్తిస్థాయిలో శ్రీకాకుళం జిల్లా యాసను గ్రహించింది. అయితే ఈ చిత్రానికి మొత్తం మూల కథ శ్రీకాకుళం జిల్లా కావడం విశేషం. ఈ సినిమా టిక్ టాక్ సొంతం చేసుకోవడంతో జిల్లా మత్స్యకారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. తమ జీవితాల్లో వ్యధను కళ్ళకు కట్టినట్టు చూపించారని చిత్ర యూనిట్కు అభినందనలు తెలుపుతున్నారు.

================

# కరెంట్ కోతలు షురూ...

హైదరాబాద్, ఫిబ్రవరి 8, (

తెలంగాణ లో విద్యుత్తు కోతలు మళ్లీ మొదలయ్యాయి. ఇవి అనధికారిక కోతలని అంటున్నారు. గతంలో ఎన్నడూ విద్యుత్తు సరఫరాలో అంతరాయం కలిగేది కాదు. కానీ ప్రతి రోజూ విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుంది. హైదరాబాద్ నగరంలో విద్యుత్తు వినియోగం ఎక్కువ కావడంతో ఇక్కడ మాత్రమే అమలు చేస్తున్నారని అనుకోవడం భ్రమే. ఎందుకంటే రాష్ట్ర వ్యాప్తంగా అనధికార కోతలు అమలవుతున్నాయి. విద్యుత్తు సరఫరా సక్రమంగా లేకపోవడంతో ప్రజల్లో అసహనం బయలుదేరింది. నాటి బీఆర్ఎస్ ప్రభుత్వమే విద్యుత్తు సరఫరా విషయంలో బాగుందన్న అభిప్రాయం బలపడే అవకాశాలు క్రమంగా మెరుగవుతున్నట్లు కనిపిస్తుంది. స్థానికసంస్థల ఎన్నికల్లో ఈ విద్యుత్తు కోతల ప్రభావం చూపే అవకాశముంది. మెయిన్ టెయిన్స్ పేరిట ఒక్కో ఏరియాలో మూడు నుంచి నాలుగు గంటల పవర్ కట్ లను విద్యుత్తు శాఖ అధికారికంగా అమలు చేస్తుంది. అదేమంటే చెట్లు నరికివేత, ట్రాన్స్ ఫార్మర్ల మరమ్మతుల పేరు చెప్పి ఒకే ప్రాంతంలో ఒకే నెలలో రెండు మూడు సార్లు విద్యుత్తు కోతలను అమలు చేస్తుండటంతో ఇది మెయిన్ టెయిన్స్ కాదని, కోతల్లో భాగమేనని ప్రజలు ఎక్కువ మంది అభిప్రాయపడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యుత్తు సరఫరాలో కొంత అంతరాయం ఏర్పడుతుందన్న మాట వాస్తవం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక సార్లు విద్యుత్ శాఖ అధికారులను హెచ్చరించినా ప్రయోజనం లేకపోయింది. ఇక రానున్న కాలంలో మరింతగా అనధికార కోతల వేళలు పెరుగుతాయంటున్నారు. అయితే పాలకులు నిరంతరాయం విద్యుత్తు సరఫరా చేస్తున్నామన్న ప్రకటనలు ఆచరణలో కనిపించడం లేదు. గరిష్ట ఉష్ణోగ్రతలు నిన్న ఒక్కరోజులోనే 15, 752 మెగావాట్ల విద్యుతు డిమాండ్ తెలంగాణలో ఏర్పడటంతో అధికారులు కిందా మీదా పడ్డారు. ఫిబ్రవరి నెలలోనే ఎండల తీవ్రత అధికంగా ఉండటంతో గరిష్ట స్థాయిలో అంటే 36 డిగ్రీల వరకూ ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ వేసవిని తలపిస్తోంది. జనవరి చివరిలోనే మార్చి, ఏప్రిల్ నెలల్లో మాదిరిగా అధిక డిమాండ్ నమోదైంది. ఇప్పుడు ఫిబ్రవరిలో ఉష్ణోగ్రతలు పెరగడం, యాసంగి పంటల సాగు పుంజుకోవడంతో విద్యుత్ డిమాండ్ భారీగా పెరుగుతున్నది. గతేడాది మార్చిలో గరిష్ట విద్యుత్ డిమాండ్ 15 వేల మెగావాట్లు దాటగా.. ఈసారి జనవరి 31 నాటికే 15,205 మెగావాట్ల డిమాండ్ నమోదైంది. నిరుడు జనవరిలో విద్యుత్ పీక్ డిమాండ్ 13,810 మెగావాట్లు కాగా, ఈ ఏడాది జనవరిలో అంతకంటే 10% ఎక్కువైంది. ఇప్పటివరకు సదరన్ డిస్కం పరిధిలో అత్యధికంగా పీక్ డిమాండ్ 8,679 మెగావాట్లు కాగా.. ఈసారి 9,589 మెగావాట్లకు చేరింది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో పీక్ డిమాండ్ 3,018 మెగావాట్లు కాగా.. ఈయేడు 3,334 మెగావాట్లుగా నమోదైంది. ఇక వేసవి వచ్చేసరికి ఈసారి రాష్ట్ర వ్యాప్తంగా పీక్ డిమాండ్ 17 వేల మెగావాట్లకు చేరవచ్చని విద్యుత్ శాఖ అధికారులు అంచనా వేశారు. సదరన్ డిస్కంలో 10 వేల మెగావాట్లు, గ్రేటర్ పరిధిలో 5 వేల మెగావాట్లకు డిమాండ్ చేరే అవకాశాలు కన్పిస్తున్నాయి. కరెంట్ డిమాండ్ ఎంత పెరిగినా సరఫరా చేసేందుకు విద్యుత్ సంస్థలు సిద్ధంగా ఉండాలని సర్కారు ఆదేశించింది. ప్రస్తుతం రాష్ట్రంలో రోజువారీగా 270 మిలియన్ యూనిట్ల (ఎంయూ)కు పైగా విద్యుత్ వినియోగం జరుగుతోంది. గురువారం 273 ఎంయూలు, శుక్రవారం 277 ఎంయూలు, శనివారం 276 ఎంయూలు.. ఇలా రోజూ కరెంటు వాడకం పెరుగుతున్నది. ఇందులో 90 ఎంయూలకుపైగా జెకో ఉత్పత్తి చేస్తుండగా, సింగరేణి 26 ఎంయూలు, సెంట్రల్ జనరేటింగ్ స్టేషన్ల నుంచి 129 ఎంయూలు, నేషనల్ పవర్ ఎక్ఛేంజీ నుంచి 42 ఎంయూలు.. ఇలా రోజువారిగా 287 ఎంయూల వరకు సేకరిస్తున్నారు. ఈ కరెంటుతో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేస్తున్నారు. ఈ నెలలో యావరేజ్ గా రోజూ 300 ఎంయూలకు పైగా విద్యుత్ వినియోగం జరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. మార్చి నాటికి అది 320 నుంచి 330 ఎంయూలకు చేరవచ్చని చెప్తున్నారు. ఈయేడు యాసంగి సాగు జోరందుకుంది. వానాకాలంలో లేటుగా వర్షాలు కురవడంతో చెరువులు, కుంటలు నిండుకుండల్లా ఉన్నాయి. భూగర్భ జలాలతో బోర్లు రీచార్జ్ అయి నీళ్లు పుష్కలంగా ఉన్నాయి. దీంతో విద్యుత్ వినియోగం పెరుగుతున్నది. రాష్ట్ర ప్రభుత్వం వరికి రూ.500 బోనస్ ఇస్తుండటంతో రైతులు అత్యధికంగా వరి సాగుకు మొగ్గు చూపుతున్నారు. నీళ్లు తక్కువగా ఉన్నవాళ్లు మొక్కజొన్న సాగు చేస్తున్నారు. ఇప్పటికే యాసంగి సీజన్లో పంటల సాగు 60 లక్షల ఎకరాలకు చేరువకాగా, అది 70 లక్షల ఎకరాలు దాటే అవకాశం ఉంది.

# ఉత్తమ్ తో వేణుగోపాల్ రహస్య చర్చలు

హైదరాబాద్ ఫిబ్రవరి 8,

తెలంగాణ కాంగ్రెస్‌లో ఇటీవల పది మంది ఎమ్మెల్యేలు రసహ్యంగా భేటీ అయ్యారు. ఇది పార్టీలో సంచలనం రేపింది. వారం రోజులుగా దీనిపై రాష్ట్రవ్యాప్తంగా చర్చ జరుగుతోంది. దీనికి సీఎం రేవంత్‌రెడ్డి సీఎలీ?ప సమావేశంలో చెక్ పెట్టే ప్రయత్నం చేశారు. ఇక ఆ పార్టీ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న తీరు కూడా హస్తం పార్టీకి తలనొపి?పగా మారింది. దీనిపైనా టీపీసీసీ సీరియస్‌గా స్పందించింది. ఇలాంటి తరుణంలో ఢిలీ?లలోనూ ఓ రహస్య భేటీ జరిగినట్లు తెలుస్తోంది.తెలంగాణలో మంత్రివర్గ విస్తరణతోపాటు టీపీసీసీ పదవల భర్తీ విషయమై అధిష్టానంతో చర్చించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడి?డ, పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ ఫిబ్రవరి 6న ఢిల్లీ వెళ్లారు. ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గేతో సమావేశమయ్యారు. తెలంగాణలో కుల గణన, ఎస్సీ వర్గీకరణ అంశాలపై వివరించారు. తర్వాత కేసీ వేణుగోపాల్‌తో సమావేశమయ్యారు. మంత్రివర్గ విస్తరణ, పార్టీ పదవులపై చర్చించారు. ఈ సందర్భంగా పార్టీ తెలంగాణ ఇన్‌చార్జి ఇటీల జరిగిన ఎమ్మెల్యే రహస్య భేటీ, ఎమ్మెల్సీ తీనా?మర్ మల్లన్న వ్యవహారం అధిష్టానం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిసింది.ఇదిలా ఉంటే.. సీఎం, డిప్యూటీ సీఎం, పీసీసీ చీఫ్ ఢిల్లీలో ఉండగానే కేసీ.వేణుగోపాల్ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో రహస్యంగా భేటీ అయినట్లు తెలిసింది. రేవంత్‌రెడ్డి పాలన, ప్రజల్లో పారీ?టపై పెరుగుతున్న వ్యతిరేకత, పథకాల అమలు తీరు, సీఎం వైఫల్యాలపై చర్చించారని సమాచారం. ఇప్పుడు ఈ భేటీ విషయం బయటకు రావడంతో తెలంగాణ కాంగ్రెస్‌లో మరోసారి చర్చ మొదలైంది. ఇప్పటికే ఉత్తమ్ సీఎం పదవి కోసం ప్రయత్నించారు. అయితే అధిష్టానం రేవంత్‌రెడ్డివైపే మొగ్గు చూపింది. అయితే కాంగ్రెస్ వీర విదేయుడు అయిన ఉత్తమ్ ద్వారా రేవంత్‌రెడ్డి పనితీరుపై తరచూ ఆరా తీస్తున్నట్లు సమాచారం. ఇందులో భాగంగానే తాజాగా కేసీ.వేణుగోపాల్ రహస్య భేటీ జరిపనట్లు తెలిసింది.

## ప్రభుత్వ పాతశాలలో స్కూల్ బ్యాగులు పంపిణీ

సికింద్రాబాద్

విర్ధుస ఫౌండేషన్ అధ్వర్యంలో బేగంపేట్ లోని పాటిగడ్డ ప్రభుత్వ పాఠశాల లో అమీర్పేట డివిజన్ కార్పొరేటర్ కేతినేని సరళ గారి సహకారముతో 500 విద్యార్థులకి స్కూల్ బ్యాగులు పంపిణీ చేయడం జెరిగింది ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ సిహెచ్ ప్రభాకర్ డివిజన్ అధ్యక్షులు ఎం.మహేష్ కుమార్ ,టి.వెంకటేష్ యాదవ్,లోహిత్ తదితరులు పాల్గొనడం జెరిగింది

## పిల్లి.. తెచ్చిన లొల్లి

నల్గొండ ఫిబ్రవరి 8, (

నల్లగొండ జిల్లా కేంద్రంలో ఒక పిల్లి కేసు పోలీసులకు తలనొప్పులు తేస్తోంది. స్థానికంగా వుంటున్న పుష్పలత తన కూతురి కోసం మూడేళ్ల కిందట చిన్న పిల్లి కూనను కొని తెచ్చి పెంచుకుంది. కొద్ది రోజుల కిందట ఆ పిల్లి ఇంటి నుంచి తప్పిపోయింది. కూతురు కి ఎంతో ఇష్టమైన పిల్లి కోసం ఆ కుటుంబం చుట్టుపక్కల వెతకని చోటే లేదు. ఈ క్రమంలో.. తెలిసినవాళ్లు పిల్లి పలానా వీధిలో కనిపించింది అని సమాచారం ఇచ్చారు. అయినప్పటికీ ఆ పిల్లి కోసం వెతికిన శ్రమ అంతా వృధా అయిపోయింది. హఠాత్తుగా వారం కిందట ఇంటి గేటు ముందు ఆ పిల్లి ప్రత్యక్షం అయింది. ఆ పిల్లి దిన పరిస్థితి చూసి శుభ్రంగా పిల్లికి స్నానం చేయించి.ముస్తాబు చేశారట. ఆ పిల్లి మెడలో ఉన్న ట్యాగ్ కు ఫోన్ నెంబర్ చూసి అవాక్కయ్యారు. "మా పిల్లి మెడలో ట్యాగ్ కట్టి ఫోన్ నెంబర్ రాశారు. . ఆ ఫోన్ నెంబర్ కు ఫోన్ చేసి.. ఇంతకీ ఎవరు మీరు..? మా పిల్లి మీ దగ్గర ఎందుకు ఉంది..?"అంటూ ప్రశ్నించారు. అవతలి వ్యక్తులు.. "మీ పిల్లి తెల్లరంగు ఉన్నది కదా.. మాది బ్రౌన్ కలర్ పిల్లి కదా..!" అని సమాధానం ఇచ్చారు. తమ పిల్లి ఇలా తప్పిపోయిందని, తమ ఇంటికి అవతల మూడో ఇల్లు సంబంధించిన వ్యక్తులు తమ పిల్లిని ఇంట్లో నుంచి బయటికి బంధించారంటూ పోలీస్ స్టేషన్ లో పుష్పలత ఫిర్యాదు చేపింది. మొదట పోలీసులు ఈ కేసును లైట్గా తీసుకున్నారు. కానీ ఆ మహిళ విషయాన్ని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ దృష్టికి తీసుకెళ్లడంతో.. పోలీసులు అలర్ట్ అయ్యారట. వెటర్నరీ డాక్టర్ను పిలిపించి.. పిల్లికి డిఎన్ఏ టెస్ట్ కోసం శాంపిల్స్ స్వీకరించి.. ఫోరెన్సిక్ ల్యాబ్ కు పంపించారు. రిపోర్ట్ అందిన తర్వాత సదరు పిల్లి ఓనర్ ఎవరు అనేది తేల్చే పనిలో స్థానిక పోలీసులు పడ్డారు.

## గజ్వేల్ లో ఎవరి బలం ఎంత

మెదక్, ఫిబ్రవరి 8 (న్యూస్ పల్స్)

ఫిబ్రవరిలో భారీ బహిరంగసభ పెట్టుకుందాం అని కేసీఆర్ ఇటీవల తన ను కలిసిన పార్టీ నేతలకు చెప్పారు. ఆ బహిరంగసభ గజ్వేల్లోనే అని బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. ఇంకా తేదీ ఖరారు చేయలేదు. కాంగ్రెస్ కూడా గజ్వేల్ లోనే బహిరంగసభకు ప్లాన్ చేస్తోంది. కులగణనను సక్సెస్ చేసినందుకు ఈ సభను నిర్వహించాలని అనుకుంటున్నారు. దీంతో గజ్వేల్ వేదికగా రెండు పార్టీలు రాజకీయంగా యుద్ధానికి దిగడం ఖాయంగా కనిపిస్తోంది. తెలంగాణలో రాజకీయ పోరాటం ఓ రేంజ్ కు చేరే సూచనలు కనిపిస్తున్నాయి. తాను గొప్పగా పరిపాలిస్తున్నారని చరిత్రలో మిగిలిపోయే నిర్ణయాలను ఎస్సీ వర్గీకరణ, కులగణన ద్వారా తీసుకున్నామని నమ్ముతున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆ పేరుతో రెండు బహిరంగసభలకు ప్లాన్ చేసింది. గజ్వేల్, సూర్యాపేటలో కాంగ్రెస్ బహిరంగ సభలు ప్లన్ చేస్తోంది. సభలకు ముఖ్య అతిథులుగా రాహుల్, ప్రియాంక , ఖర్గే వస్తారని.. గజ్వేల్ లో ఎస్సీ వర్గీకరణ సభ, సూర్యాపేటలో బీసీ కులగణన బహిరంగ సభలు పెడతామని మీడియాకు లీకులు ఇచ్చారు. గజ్వేల్ లో సభ పెట్టాలనే ప్రతిపాదన మాత్రం ఆసక్తికరం అనుకోవచ్చు. అదే సమయంలో కాంగ్రెస్ అగ్రనేతలందరూ వస్తారని చెబుతున్నారు. ఇటీవల ఎర్రవెల్లి ఫామ్ హౌస్కు జనగామకు చెందిన బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు వచ్చారు. వారితో కేసీఆర్ సమావేశమయ్యారు. ఫిబ్రవరి చివరలో బహిరంగ సభ ఏర్పాటు చేద్దామని వెల్లడించారు. తెలంగాణ శక్తి ఏంటో చూపిద్దామని కేడర్ కు చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికలు వస్తాండటంతో పార్టీని యాక్టివ్ చేయడానికి కేసీఆర్ బహిరంగసభకు ప్లాన్ చేశారు. ఇటీవల తనను కలిసిన క్యాడర్ కు అదే చెప్పారు. కేటీఆర్, కవిత, హరీష్రావు ప్రజల్లో ఉన్నా కేసీఆర్ తెరపైకి వస్తే వచ్చే ఊపు వేరు. ఇప్పుడున్న పరిస్థితుల్లో రంగంలోకి దిగాల్సిన సమయం వచ్చిందని కేసీఆర్ భావిస్తున్నట్లుగా తెలుస్తోంది. దాదాపు 5 లక్షల మందితో బహిరంగ సభకు బీఆర్ఎస్ ప్లాన్ చేస్తోంది. కేసీఆర్-హరీష్రావు నియోజకవర్గాలు పక్కపక్కనే ఉండడంతో జనాన్ని భారీగా సమీకరించవచ్చని భావిస్తోంది. ఈ సభ సక్సెస్ అయితే స్థానిక సంస్థల ఎన్నికల్లో మంచి ఫలితాలు వస్తాయన్నది కారు పార్టీ కీలక నేతల అంచనా.రేవంత్ రెడ్డి సీఎంగా యాక్టివ్ గా ఉండగా.. కేసీఆర్ ప్రతిపక్ష నేతగా ఫామ్ హౌస్ కే పరిమితయ్యారు. ఇప్పటికి పదిహేను నెలలే రేయింది రేవంత్ అధికారంలోకి వచ్చి. అందుకే కొంత సమయం ఇద్దామని కేసీఆర్ సైలెంట్ గా ఉన్నారు.. ఇప్పుడు స్థానిక ఎన్నికలు కూడా రావడంతో ఇక రంగంలోకి దిగాల్సిన సమయం వచ్చిందని భావిస్తున్నారు. అంటే ఇరువురు ఇక తమ దంగల్ ను గజ్వేల్ నుంచి ప్రారంభిస్తారు. ఇక తెలంగాణ రాజకీయం ఈ స్థానిక ఎన్నికల నుంచే వేడి మీద సాగనుంది.

## అభరణాల షాపును ప్రారంభించిన నటి మీనాక్షి

తిరుపతి తిరుపతి నగరంలో ఓ జువెలరీ షాపును సినీ నటి మీనాక్షి చౌదరి ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గోయాజ్ జువెలరీ షాప్ తో నాకు చాలా దగ్గర అనుబంధం ఉందని అత్యాధునికమైన వివిధ రకాల డిజైన్లతో నూతనంగా తిరుపతిలో బ్రాంచ్ ప్రారంభించడం సంతోషంగా ఉందని తెలియజేశారు. తిరుపతి అంటేనే ఆ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ఉంటాయని అన్నారు.

# రోజుకు 300 మందికి కుక్కకాటు...

హైదరాబాద్, ఫిబ్రవరి 8, (

గ్రేటర్ హైద్రాబాద్లోనే కాదు.. తెలంగాణ అంతటా గ్రామ సింహాలు గర్జిస్తున్నాయి. వీధికుక్కల దాడుల్లో, గత మూడేళ్లలో తెలంగాణలో 36 మంది మృత్యువాత పడ్డారు. ఇక 3 లక్షలమందికి పైగా కుక్క కాటుకు ఆస్పత్రుల పాలయ్యారు. ఒక్క హైదరాబాద్ మహానగరంలోనే లక్ష మందికి పైగా కుక్కకాటు బాధితులు హాస్పిటల్స్కి క్యూ కట్టారు. తెలంగాణ హైకోర్టు సుమోటోగా ఈ కేసు తీసుకోవడంతో ఈ లెక్కలన్నీ అధికారికంగా బయటపడ్డాయి. హైదరాబాద్లో ఇంత ప్రమాదకర స్థాయిలో వీధి కుక్కల దాడులు పెరిగిపోవడానికి కారణం ఏంటి? ఇంతకీ అధికారులు ఏం చేస్తున్నారు. ఇక గత మూడేళ్లలో హైదరాబాద్లో వీధికుక్కల దాడులు ఏ మేరకు పెరిగాయో చూడండి.తెలంగాణలో కుక్కల బెడద ఆందోళనకర స్థాయికి చేరుకుందని గణాంకాలు చూపిస్తున్నాయి.. రాష్ట్రవ్యాప్తంగా రోజుకు 300 కి పైగా కుక్క కాటు సంఘటనలు నమోదవుతున్నాయని.. వీటిలో గ్రేటర్ హైదరాబాద్లోనే 100 కేసులు ఉన్నట్లు నివేదికలు తెలిపాయి..

హైదరాబాద్ని వణికిస్తున్న వీధికుక్కల దాడులు

హైదరాబాద్లో 2022లో 31,141 కుక్క కాటు కేసులు నమోదు

2023లో 36,849 కేసులు నమోదు

2024లో 42,067కి పెరిగిన సంఖ్య

మొత్తం 1,10,057 కుక్కకాటు కేసులు నమోదు

మూడేళ్లలో 35 శాతం పెరిగిన వీధికుక్కల దాడులు

తెలంగాణలో నమోదైన కేసులు 3,33,935

వీధికుక్కల దాడుల్లో 2022లో 8మంది, 2023లో 15మంది, 2024లో 13మంది ప్రాణాలు కోల్పోయారు

గత ఏడాది మేడ్చల్-మల్కాజిగిరిలో అత్యధికంగా 14,686 కేసులు నమోదు

ఈ మొత్తం వ్యవహారాన్ని సీరియస్గా తీసుకున్న తెలంగాణ హైకోర్టు.. సుమోటోగా కేసును స్వీకరించింది. హైకోర్టు ఆదేశాలతో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్? వీధి కుక్కల నియంత్రణకు, వాటి సంతతి పెరగకుండా కుటుంబ నియంత్రణకు తీసుకుంటున్న చర్యలపై నివేదికను తయారుచేసి హైకోర్టుకు నివేదించింది. ఆ నివేదికలో వీధి కుక్కలను నియంత్రించడానికి హైదరాబాద్లో 5 డాగ్ షెల్టర్స్ని ఏర్పాటు చేశామని పేర్కొంది. ఆ షెల్టర్లలో వీధి కుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేసి, కొద్ది రోజుల తర్వాత వాటి టెరిటరీలో వదిలేస్తారు. రేబిస్ రాకుండా వాటికి వ్యాక్సిన్లు వేస్తామని ఆ నివేదికలో తెలిపింది.గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ఆరు జోన్లలో వెటర్నరీ అధికారులు? వీధి కుక్కల దాడులను నియంత్రించడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని చెబుతున్నారు.వీధి కుక్కల దాడులు రోజురోజుకు పెరిగిపోతుండడంతో?నగరంలో ప్రజలు వణికిపోతున్నారు. వీధికుక్కలు ఎండాకాలంలో ఎక్కువగా దాడులు చేస్తాయని, తమ దగ్గరకు రోజుకు 300మంది కుక్క కాటు బాధితులు వస్తారని నారాయణ గూడ ఐపీఎం సెంటర్ డైరెక్టర్ శివలీల చెబుతున్నారు.ఇక నిజామాబాద్ జిల్లా ఆర్మూర్లో పిచ్చి కుక్కల దాడిలో పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. వారిని స్థానిక ఆసుపత్రికి తరలించారు. ఆర్మూర్లో కుక్కల బెడద ఎక్కువగా ఉందని స్థానికులు వాపోతున్నారు

# అరవింద్ కు కవిత షాక్....

హైదరాబాద్, ఫిబ్రవరి 8, ( నిజామాబద్ ఎంపీ... తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ కూతురు కవితను 2019 లోక్సభ ఎన్నికల్లో ఓడించి సంచలన సృష్టించారు ధర్మపురి అరవింద్. రాజకీయాల్లోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే బీజేపీ తరఫున ఎంపీ టికెట్ తెచ్చుకున్నారు. వంద రోజుల్లో పసుపు బోర్డు తెస్తారని రైతులకు బాండ్ రాసి ఇచ్చి ఎన్నికల బరిలో దిగారు. దీంతో రైతులంతా అరవింద్కు మద్దతుగా నిలిచి గెలిపించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పీసీసీ అధ్యక్షుడిగా పనిచేస డి.శ్రీనివాస్ తనయుడు ధర్మపురి అరవింద్ . 2018 రాజీకీయాల్లో అడుగు పెట్టారు. బీజేపీ ద్వారా రాజకీయ ప్రస్థానం ప్రారంభించారు. 2019 లోక్సభ ఎన్నికల్లో బీజేపీ తరఫున నిజామాబాద్ ఎంపిగా బరిలో దిగారు. అక్కడ సిట్టింగ్ ఎంపీగా ఉన్న అప్పటి సీఎం కేసీఆర్ తనయ, కల్వకుంట్ల కవితను ఢీకొట్టారు. కవితను ఓడించేందుకు తనను గెలిపిస్తే వంద రోజుల్లో పసుపు బోర్డు తెస్తానని హామీ ఇచ్చారు. ఈమేరకు రైతులకు బాండ్ పేపర్ కూడా రాసి ఇచ్చారు. దీంతో పసుపు రైతుల మద్దతుతోపాటు మోదీ మేనియాతో ఆ ఎన్నికల్లో అర్వింద్ ఘన విజయం సాధించారు. అప్పటి నుంచి ఎంపీ అరవింద్.. కల్వకుంట్ల కవితపై విమర్శలు చేయడం ప్రారంభించారు. మరోవైపు కవిత కూడా పసుపు బోర్డుపై అరవింద్ను నిలదీయడంతో ఇద్దరి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితి నెలకొందిఇదిలా ఉంటే.. అరవింద్ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్గా ఉంటారు. ఆయన గెలుపులో సోషల్ మీడియా పాత్ర కూడా ఉంది. సోషల్ మీడియా వేదికగానే అప?పటి బీఆర్ఎస్ ప్రభుత్వం, తనపై పోటీచేసి ఓడిపోయిన కవిత, అప్పటి మంత్రి



కేటీఆర్పైనా విమర్శలు చేసేవారు. ఇప్పటికీ సోషల్ మీడియాలో యాక్టివ్గా ఉంటారు. ఎక్స్, ఫేస్బుక్లో తరచూ మోదీ, కేంద్ర ప్రభుత్వ పథకాలు, నిజామాబాద్కు సంబంధించిన విషయాలను పంచుకుంటుంటారు. ఈ క్రమంలోనే అర్వింద్ ఆర్మీ పేరుతోనూ సోషల్ మీడియా ఖాతా ఎక్స్లో ఉంది.ఇటీవల అర్వింద్ ఆర్మీ ఖాతాలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత మీద అసభ్యకరమైన మార్ఫెడ్ ఫొటోలు, వీడియోలు పోస్టు చేస్తున్నారు. దీనిని గుర్తించిన ట్విటర్.. ఈ ఖాతాను నిలపివేసింది. ఈమేరు అధికారికంగా ట్వీట్ చేసిషాక్ ఇచ్చింది. అరవింద్ టీం నడిపించే అకౌంట్ను సస్పెండ్ చేసినట్లు పేర్కొంది. మహిళలను అవమానించేలా అసభ్యకరమైన ఫొటో, వీడియోలు పోస్ట్ చేసినందుకు ఖాతా నిలిపివేస్తున్నట్లు ఎక్స్ అధికారికంగా ప్రకటించింది.

================

## చెరువుల ఆక్రమణ...తర్వాత కన్వర్షన్...

నిజామాబాద్, ఫిబ్రవరి 8,

సాగునీటి వనరుల అభివృద్ధికై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పటిష్టమైన చర్యలు చేపడుతు వేలకోట్ల రూపాయలు సాగునీటి నిలువకు పంటలకు నీరు అందించేందుకు అనేక వయ ప్రయాసలు ఓర్చి వేల కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నాయి.కానీ ప్రయోజనం లేకుండా పోతుంది. నిజామాబాద్ జిల్లాలోని చెరువుల ఉనికికే ప్రమాదం ఏర్పడింది. ఇరిగేషన్ రెవెన్యూ శాఖలు వాటి పరిరక్షణకై ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టకపోవడమే ఎందుకు కారణం. శిఖం భూములు కబ్జాకు గురవుతున్న అధి కారులు పట్టించు కో కుండ కబ్జా చేస్తున్న వారికి సహకరించడం వల్ల జిల్లా మండల కేంద్రాల్లో ఉన్న చెరువులు కాలువలు వాగులు, కనుమరు గైపోతున్నాయి.జిల్లాలో 1,225 వరకు చెరువులు ఉన్నాయి. ఈ చెరువులు వాగుల ద్వారా సుమారు రెండు లక్షల 25 వేల ఎకరాలకు పైగా ఆయకట్టు ఈ చెరువు లపై ఆధారపడి ఉంది. నిజామాబాద్ శివారు డిచ్ పల్లి మండలం లోని ఘన్పూర్లో 102 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న శ్రీ రాజరాజేశ్వరి చెరువులో దాదాపు 15 ఎకరాలకు పైగా భూమి కబ్జాకు గురైంది.ఈ పరిధిలోనే గల 44 వ జాతీయ రహదారి పక్కనే గల ఏదుల చెరువు 39 ఎకరాలు ఉండగా ఇందులో దాదాపు 40 శాతానికి పైగా కబ్జాకు గురైంది. గత ప్రభుత్వం లో ఉన్న అధికార పార్టీ లీడర్లే సంబంధిత అధికారులతో చేతులు కలిపి చెరువులను కబ్జా చేసి అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారు. నిజామాబాద్ జిల్లా మధ్యలో నుండీ కొనసాగుతున్న నేషనల్ హైవే 44 పరిధిలో ఉన్న జక్రాన్ పల్లి ఆర్మూర్ బాల్కొండ డిష్పల్లి ఇందల్వాయి మండల కేంద్రాలు అభివృద్ధి లో దూసుకుపోతున్నాయి.స్థానికంగా ఉన్న భూముల పట్టాదారులు ఉండడంతో అత్యధిక ధరలు పలికే మండల కేంద్రాలలోని స్థలాలపై అధి కారుల కన్ను పడింది అక్కడ ఎకరాకు కోట్లపైనే రేటు పలుకుతోంది. ఇక్కడే రియా ల్టర్లకు అద్భుతమైన ఆలోచన తట్టింది అదే చెరువులను కబ్జా చేయడం బరంతీతో నింపడం నాలా కన్వర్షన్ చేయడం మున్సిపల్ పరిధిలో అయితే ముంతకల్ చేయడం వెనువెంటనే ప్లాట్లు చేసి అమ్మడం సొమ్ము చేసుకోవడం ఇక్కడి రాజకీయ నాయకులకు ఇది వెన్నతో పెట్టిన విద్య.చిన్న చితక ద్విచక్ర వాహనా లపై తిరిగే రియల్ ఎస్టేట్ వ్యాపారంతో అనుబంధం ఉన్న రాజకీయ నాయకులు నేడు ఖరీదైన కార్లలో విలాసవంతమైన జీవితాలను గడుపుతున్నారు. తిలాపాపం తలా పిడికెడు అన్న చందనంగా తమకు సహకరించిన వారికి సహకరించినంత స్థాయిలో వాటాలు వేసుకొని స్వపక్షం విప క్షం అని తేడా లేకుండా కలిసి పంచుకుం టున్నారు. ప్రజా ప్రతినిధుల అండదండ లతో కబ్జాలకు పాల్పడిన భూములు నాలా కన్వర్షన్ అయి మున్సిపాలిటీలో సైతం ముంతకిలై ఇంటి నెంబర్లు కేటాయించ బడ్డాయి. ఇలాంటి సంఘటనలు జిల్లా నలు మూలల నిత్యం జరుగుతూనే ఉన్నాయి. సంబంధిత అధికారులకు ఫిర్యాదులు అందినప్పటికీని అధికార ప్రజాప్రతినిధుల అండదండలతో ఈ తాతంగం అంతా కొన సాగుతుండడంతో చర్యలు తీసుకోవడానికి అధికారులు వెనుకడుగు వేస్తున్నారుమరికొందరు అవినీతి అధికారులు తమ స్వామి భక్తిని చాటుకొని ఇచ్చింది పుచ్చు కొని దొంగ చాటుగా వారికి సహకరిస్తూ సూచనలు ఇస్తూ పక్కాగా పని చేసి పెడుతు న్నారు. జిల్లాలో ఉన్న మొత్తం చెరువులు ప్రస్తుతం మిగిలి ఉన్న చెరువులు1,225 ఉన్నాయి ఈ చెరువులలో దాదాపు ఒక 175 కు పైగా చెరువులు కబ్జాకు గురయ్యాయి ఇటీవల జరిపిన సర్వేలో ఇంచుమించుగా ఈ సంఖ్య స్పష్టమైంది జిల్లాలో చెరువుల కబ్జా పెరిగి నీటి సామర్థ్యం తగ్గితే ఈ ప్రభావం పంట సాగుపై కూడా పడుతుంది పంట సాగు తగ్గే అవకాశం ఉంది 1975 నుండి రికార్డుల తిరిగి సర్వే చేసి చెరువులను కాపాడాల్సిన అవసరం ఉంది.

# గులాబీ బాస్కు ఓటమి భయం..!

హైదరాబాద్, ఫిబ్రవరి 8, తెలంగాణలో ఎమ్మెల్సీ ఎన్నికల వేడి రాజుకుంటున్నా రెండు సార్లు అధికారం చెలాయించిన బీఆర్ఎస్లో మాత్రం చలనం కనిపించడం లేదు. తమకు అంతో ఇంతో పట్టున్న కరీంనగర్ నుంచి తాము పోటి చేస్తామని పలువురు ఆశావహులు ముందుకొస్తున్నా.. గులాబి బాస్ మాత్రం పోటీకి ససేమిరా అంటున్నారంట. ఏ ఎన్నికలు అయినా ఉప ఎన్నికలు అయినా సై అంటూ గేరు మార్చి స్పీడ్ పెంచే కారు పార్టీలో ఈ సారి మాత్రం అసలు కదలికే కనిపించడం లేదు. ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ల పర్వం కొనసాగుతున్నా.. ఆ పార్టీ ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్ ఇప్పటికీ ఇంకా సైలెంట్గా ఉండడానికి కారణం ఏంటి?తెలంగాణ రాష్ట్రం లో ఖాళీ అయిన రెండు ఉపాధ్యాయ, ఒక గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలకి నోటిఫికేషన్ విడుదల అయ్యింది. నామినేషన్ల పర్వం కొనసాగుతుంది.. అయితే ఆ ఎన్నికలతో తమకేం సంబంధం లేనట్టు వ్యవహరిస్తున్నారు గులాబీ పార్టీ పెద్దలు.. లోక్సభ ఎన్నికల ఫలితాల ఎఫెక్ట్తో.. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ అంటే భయపడి పోతున్నట్లు కనిపిస్తున్నారు. నామినేషన్ల పర్వం కొనసాగుతున్న ఇప్పటికి పోటీ చేసే విషయంలో స్పష్టత ఇవ్వడం లేదు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా పరాజయం పాలైతే ఆ ప్రభావం స్థానిక సంస్థల ఎన్నికలపై మరింత రిఫ్లెక్ట్ అవుతుందన్న ఆందోళనతో ఈ ఎన్నికలకు దూరంగా ఉండాలని భావిస్తున్నారంట.వాస్తవానికి పట్టభద్రులు, ఉపాధ్యాయులకి పదేళ్లలో బిఆర్ఎస్ పార్టీ చేసిందేమి లేదు. ముఖ్యంగా ఉద్యోగాల భర్తీ, నిరుద్యోగుల సమస్యల పరిష్కారం విషయంలో పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరించింది. రెండు సార్లు అధికారంలో ఉన్న పట్టభద్రుల సమస్యలు తీర్చడంలో బిఆర్ఎస్ పూర్తిగా విఫలం అయ్యిందన్నది కాదనలేని వాస్తవం.. ఇది గత ఎమ్మెల్సీ ఎన్నికలలోనే రుజువు అయ్యింది. శాసనమండలిలో ప్రశ్నించే గొంతుక ఉండాలని అధికారం లో ఉన్న బీఆర్ఎస్ని కాదని పెద్దాయన జీవన్ రెడ్డి కి పట్టం కట్టారు కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల పట్టభద్రుల ఓటర్లు.అధికారం లో ఉన్నప్పుడే పట్టభద్రులు తిరస్కరించడంతో.. ఈసారి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో పోటీ చేయాలంటేనే ఆమడ దూరంలో ఉంటుంది బీఆర్ఎస్.. అసెంబ్లీ ఎన్నికలలో పరాజయంతోనే కుంగిపోయిన కారు పార్టీకి పార్లమెంటు ఎన్నికలలో కోలుకోలేని దెబ్బ తగిలింది. ఒక్క ఎంపీ సీటు కూడా గెలుచుకోలేక గుండుసున్నాకే పరిమితం అయ్యింది. రెండు సార్లు అధికారం వెలగపెట్టిన ఆ పార్టీకి సగం లోక్సభ స్థానాల్లో డిపాజిట్లు కూడా దక్కలేదంటే.. ప్రజలు ఆ పార్టీని ఏ స్థాయిలో తిరస్కరించారో అర్థమవుతుంది.ఆ దెబ్బతో పార్లమెంటు ఎన్నికల తరువాత గులాబాస్ కెసిఆర్ పూర్తిగా ఫాంహౌస్ కే పరిమితం అయ్యారు. ఆయన అధికారం లో ఉన్నప్పుడు ఏనాడు కూడా బీఆర్ఎస్ సంస్థాగత నిర్మాణం పై దృష్టి పెట్టలేదు. ఎవరిని నిలబెట్టినా తన ముఖం చూసి ఓటేస్తారన్న ఓవర్ కాన్ఫిడెన్స్తో సంస్థాగతం పార్టీని బలోపేతం చేయాలన్న అంశాన్నే పట్టించుకోలేదు. ఆ ప్రభావం ఎన్నికల్లో స్పష్టంగా కనిపించింది. గతంలో బీఆర్ఎస్లో చేరడానికి నేనంటే నేనని పోటీ పడి వచ్చిన నాయకులు ఇప్పుడు నిరాశ, నిస్పృహలతో కొట్టుమిట్టాడుతున్నారు. ఉద్యమం సమయం నుంచి ఆ పార్టీతో ఉన్న వారు తప్ప అధికారాన్ని చూసి వచ్చి చేరిన వారంతా కారు దిగేసి ఎవరి దారి వారు చూసుకుంటున్నారు.పార్లమెంటు ఎన్నికల తరువాత కేసీఆర్ ప్రజలకు దూరమవ్వడంతో.. బీఆర్ఎస్ పార్టీ జవసత్వాలు లేకుండా తయారైంది. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ హోదాలో కేటీఆర్, మాజీ మంత్రి హరీష్రావులు ఎంత బూస్టప్ ఇవ్వడానికి ట్రై చేస్తున్నా.. వలసలు మాత్రం ఆగడం లేదు. ఉన్న నాయకులు, కేడర్ కూడా పార్టీ పిలుపు ఇస్తే తూతూ మంత్రంగా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ఇంత జరుగుతున్నా బీఆర్ఎస్ సంస్థాగత నిర్మాణం కోసం ఒక్కటంటే ఒక్క మీటింగ్ కూడా అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల ఓటమి తరువాత నిర్వహించలేకపోయారు.అటు చూస్తే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ నెలాఖరులో భారీ బహిరంగసభ అంటున్నారు. ఫిబ్రవరి 27న ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతాయి. అదే రోజు ఫలితాలు వెలువడతాయి. అంటే 28 రోజులు మాత్రమే ఉండే ఫిబ్రవరి నెల ఆఖరులో ఎన్నికల కోడ్ అమలులో ఉంటుంది. మరి అటువంటప్పుడు కేసీఆర్ భారీ బహిరంగ సభ ఎలా పెడతారో? అన్న డౌట్లు గులాబీ శ్రేణుల్లోనే వ్యక్తమవుతున్నాయి.ఏడాది నుంచి కేసీఆర్ ఫాం హౌస్కే పరిమితమై .. అప్పుడప్పుడు స్టేట్మెంట్లకు పరిమితమవుతుండటంతో గులాబీ కేడార్ ఆయన్ని నమ్మే పరిస్థితి లేకుండా పోయింది. అది గ్రహించే అసలు ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతున్న సంగతే మర్చిపోయినట్లు కేసీఆర్ వ్యవహరిస్తున్నారంట. స్థానిక సంస్థలు సమీపించడానికి ముందు ఎమ్మెల్సీ పోరులో నిలబడి అంతో ఇంతో సత్తా చాటుకుంటే పార్టీకి జవసత్వాలు వచ్చేవని.. అయితే ఆయన అసలుకే కాడె వదిలేయడం కేడర్కు మింగుడు పడటం లేదంట. దాంతో క్యాడర్ కూడా అధిష్టానం లేని పట్టింపు మాకేం అనుకుంటున్నారో ఏమో అసలా ఎన్నికల గురించి



ఆలోచించడమే మానేశారు.తెలంగాణలో బీఆర్ఎస్ గ్రౌండ్ లెవల్ నుండి బలంగా ఉండేది. ఉద్యమ పార్టీ నుంచి పొలిటికల్ పార్టీగా మారడంతో గట్టి క్యాడరే ఉంది. అయితే ఇప్పుడు కార్యకర్తలకి దిశానిర్దేశం చేసేవారే కరువయ్యారు. అటూ కేసీఆర్ పూర్తిగా రెస్ట్లో ఉండడం.. దిశానిర్దేశం చేయాల్సిన వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్కి కేసులతో అవినీతి మరకలు అంటుకోవడం.. ఆయన పార్టీ బలోపేతం కంటే పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయించడానికే ప్రాధాన్యత ఇస్తుండటం.. కేసీఆర్ కూతురు కవిత లిక్కర్ స్కాం కేసులో ఇరుక్కుని జైలుకి వెళ్ళిరావడం ఇప్పుడు బీఅర్ఎస్ ని పూర్తిగా డిఫెన్స్లో పడేసిందని చెప్పవచ్చు..ఇలాంటి పరిస్థితుల్లో కేడర్ని యాక్టివ్గా ఉంచాలంటే ఏదో ఒక యాక్టివిటీ కావాలి. ఎమ్మెల్సీ ఎన్నికలలో గెలుపోటములు ఎలా ఉన్నా పోటీ చేస్తే పార్టీకి పునరుజ్జీవం వస్తుందని పార్టీ శ్రేణులు భావించాయి. అయితే ఎలాగూ పట్టభద్రులు గత ఎన్నికలలో కొర్రు కాల్చి వాతలు పెట్టారు. వారికి ఇస్తాన్న నిరుద్యోగ భృతి ఎలాగూ ఇవ్వలేదు. ఉద్యోగాల నోటిఫికేషన్ లు వేయలేదు. ఇంకా పట్టభద్రులు మనకేం అండగా ఉంటారనుకున్నారేమో గులాబీ బాస్ ఎప్పటిలాగే తన నిర్ణయం తాను తీసేసుకోవడంతో కేడర్ తీవ్ర అసంతృప్తితో రగిలిపోతుంది.కరీంనగర్ మాజీ మేయర్, సివిల్ సప్లై కార్పోరేషన్ మాజీ ఛైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్ తాను పోటీ చేస్తానని ముందుకు వచ్చినా కేసీఆర్ గ్రీన్ సిగ్నెల్ ఇవ్వడం లేదంట. ప్రసన్న హరికృష్ణ కాంగ్రెస్ టికెట్ ఆశించి భంగపడ్డారు.

# ఘనంగా సత్యదేవుని ఆలయ వార్షికోత్సవం



కరీంనగర్, ఫిబ్రవరి 8(భారత శక్తి): శ్రీ రమాసహిత సత్యనారాయణస్వామి, శ్రీ అభయాంజనేయస్వామి దేవాలయ 21(ఏకవింశతి)వ వార్షికోత్సవము అత్యంత కన్నులపండువగా నిర్వహించారు. శనివారం జిల్లా కేంద్రంలోగల రాంనగర్ లోని దేవాలయంలో కమిటీ గౌరవ అధ్యక్షులు మల్లిఖార్జున రజనీదేవి - రాజేందర్ దంపతుల నేతృత్వంలో సత్యదేవుని దేవాలయ 21 వసంతాల వార్షికోత్సవాన్ని ఘనంగా జరిపించారు. వేదపండితులు దేవాలయ అర్చకులు వేకువజామున స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వార్షికోత్సవం సందర్భంగా దేవాలయంలో విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనము, పంచసూక్త, మన్యుసూక్త హెూమము, పూర్ణాహుతితో పాటు విశేష పూజా కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం శ్రీ రమాసహిత సత్యనారాయణ స్వామివారి తిరు కళ్యాణమును వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ గౌరవ అధ్యక్షులు మల్లిఖార్జున రాజేందర్ మాట్లాడుతూ ఆధ్యాత్మిక, భక్తి భావం, సేవా భావం ఎక్కడ ఉంటాయో అక్కడనే భగవంతుడు కొలువుతీరుతాడని, రెండు దశాబ్దాల క్రితం ఈ గుడి నిర్మాణం చేపట్టామని పేర్కొన్నారు. దినదినం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటూ దేవాలయం అభివృద్ధికి ఇతోదికంగా సహకరించారని అన్నారు. ప్రతి సంవత్సరం దేవాలయ వార్షికోత్సవాన్ని కమిటీ ఆధ్వర్యంలో ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ యేడు కూడా 21 వార్షికోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో అత్యంత వైభవంగా నిర్వహించామని అన్నారు. ప్రతి పౌర్ణమితో పాటు, భక్తుల సౌకర్యార్థం వారు కోరుకున్న రోజున స్వామివారి వ్రతాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి పౌర్ణమి రోజు అన్నవితరణ కూడా జరుగుతుందని అన్నారు. దేవాలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిత్యం దేవాలయ కమిటీ పర్యవేక్షణలో అన్ని సదుపాయాలు, సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. సత్యదేవుని దేవాలయ వార్షికోత్సవంలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని భగవత్ కృపకు పాత్రులైన భక్తులకు స్వామివారి ఆశీర్వచనంతో పాటు ప్రసాదవితరణ చేశారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి మాజీ సభ్యులు టి. సంతోష్ కుమార్, కమిటీ చైర్మన్ చల్ల పద్మ హరికృష్ణ, మాజీ చైర్మన్ ఏ. కిరణ్ కుమార్, ప్రధాన అర్చకులు బహిరి అనీల్ కుమార్, తిరునహరి ప్రవీణ్ కుమార్, అర్చకులు బి. వెంకటసాయి, జే. కార్తీక్, కమిటీ సభ్యులు రామస్వామి గౌడ్, బొబ్బిలి శంకర్, వేదాంతం సత్యనారాయణ, బొల్లబత్తిని రవీందర్, బండిపెల్లి మారుతీ, పాత శేఖర్, తీగల మునీందర్, వరాల అంజయ్య, సుధగోని సర్వయ్య గౌడ్, వంగ హరీష్, దేవాలయ పీఆర్ఓ సీమకుర్తి మునీరాజ్, కమిటీ సభ్యులు, కాలనీ వాసులతో పాటు భక్తులు పాల్గొన్నారు.

# ఖమ్మం ఎంపీ క్యాంప్ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

## లబ్ధిదారులకు అందజేసిన కాంగ్రెస్ జిల్లా నేత కొప్పుల చంద్రశేఖర్



ఖమ్మం ప్రతినిది (భారత శక్తి ), పిబ్రవరి 08: ప్రైవేటు, కార్పొరేట్ హాస్పిటళ్లలో అత్యవసర చికిత్స పొందిన పేదలను ఆదుకునేందుకు ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి సిఫారసుతో మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను.. ఎంపీ క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ జిల్లా నేత కొప్పుల చంద్రశేఖర్ శనివారం పంపిణీ చేశారు. సత్తుపల్లి, వైరా నియోజకవర్గాలకు సంబంధించి పలువురికి రూ. 1.10 లక్షల విలువచేసే చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ మాట్లాడుతూ.. ఎంపీ సిఫారసుతో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఎల్ ఓసీలు వేగంగా మంజూరు అవుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కస్నాతండా మాజీ సర్పంచ్ బానోత్ పాపా నాయక్, నాయకులు మాజీద్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు పాటిస్తేనే భవన నిర్మాణ అనుమతులు: బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే

హనుమకొండ ప్రతినిధి(భారత శక్తి)ఫిబ్రవరి 8:నిబంధనలు పాటిస్తేనే భవన నిర్మాణ అనుమతులు మంజూరు చేస్తామని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. బల్దియా పరిధిలోని హనుమకొండ వరంగల్ ప్రాంతాలలో నిర్మాణాల అనుమతుల మంజూరు కోసం దరఖాస్తులు సమర్పించిన నేపథ్యం లో కమిషనర్ క్షేత్ర స్థాయి లో పర్యటించి పరిశీలించారు. భవన నిర్మాణ అనుమతుల కోసం హన్మకొండ పరిధి లో హంటర్ రోడ్, కాకతీయ యునివర్సిటీ సమీపం లోగల శ్రీ సాయినగర్ కాలనీ వరంగల్ పరిధి మెట్ల బావి ఆరేపల్లి ప్రాంతాలలో కమిషనర్ పర్యటించి కొలతలు వేసి పరిశీలించారు.

ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ నగరవాసులు భవన నిర్మాణాలు చేపట్టడానికి టిజీ-బిపాస్ ద్వారా అనుమతుల జారీ కోసం దరఖాస్తు చేసుకోవడం జరిగిందని, వారు నమోదు చేసిన వివరాలు సరి పోల్చుకొని వాస్తవ సమాచారం నమోదు జరిగిందో లేదో తెలుసుకొని చట్టం లో పేర్కొన్న నిబంధనల మేరకు



నిర్దేశిత ప్రమాణాలు పాటిస్తే, బడా భవన నిర్మాణాలకు అక్యుపెన్స్ సర్టిఫికెట్ తో పాటు నిర్మాణాలకు అనుమతులు మంజూరు చేస్తామని కమిషనర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడెకర్ ఏసీపీ రజిత తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ను కలిసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు





ఖమ్మం ప్రతినిది (భారత శక్తి ), పిబ్రవరి 08:శనివారం ఢిల్లీలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ను సఫ్దర్ జంగ్ రోడ్డులోని ఆమె నివాసగృహం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కలిసి రాష్ట్రానికి కేంద్రము నుంచి వివిధ అంశాల్లో రావలసిన ఆర్థిక వనరులకు సంబంధించి విజ్ఞప్తి చేశారు. గతంలో ఈ అంశాలకు సంబంధించి రాసిన లేఖలను సైతం ఆమెకు అందజేశారు.

వివిధ కార్పొరేషన్లు/%ూ్రాం%ల ఋణ పునర్వ్యవస్థీకరణ ఆర్థిక సంస్థలకు మార్గదర్శకాలు జారీ చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ప్రభుత్వానికి చెల్లించాల్సిన రూ. 4,08,48,54,461 తిరిగి చెల్లింపును వేగవంతం చేయాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం, 2014 కింద, విభాగం 94(2) ప్రకారం, తెలంగాణకు రావలసిన వెనుకబాటుగా ఉన్న జిల్లాల కోసం ప్రత్యేక సహాయ నిధి విడుదల చేయాలని కోరారు. 2014-15 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కేంద్రంగా ప్రయోజిత పథకాల నిధుల విడుదలలో జరిగిన కేటాయింపు పొరపాటు సరిచేయాలని విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం, 2014 లోని విభాగం 56(2) ప్రకారం రూ. 208.24 కోట్లు తిరిగి చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ నుంచి తెలంగాణ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్‌కు కేటాయించిన అదనపు బాధ్యత మేరకు అందుకోవలసిన మొత్తానికి సంబంధించిన అంశం పైన చర్చించారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం, 2014 కింద నిధుల బదిలీ కోరుతూ విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ పవర్ యుటిలిటీల మధ్య పెండింగ్‌లో ఉన్న బకాయిల పరిష్కారం చేయాలని కోరారు. డిప్యూటీ సీఎం వెంట స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్, ఎంపీలు మల్లు రవి,చామల కిరణ్ కుమార్ రెడ్డి, బలరాం నాయక్ తదితరులు ఉన్నారు.

# ఖమ్మం, పాలేరు నియోజకవర్గాల్లో మంత్రి పొంగులేటి పర్యటన





ఖమ్మం ప్రతినిది (భారత శక్తి ), పిబ్రవరి 08:తెలంగాణ రెవెన్యూ గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం, పాలేరు నియోజకవర్గాల్లో శనివారం పర్యటించారు. పర్యటనలో భాగంగా ఖమ్మం వైరారోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన లలితా జ్యువెలరీని ప్రారంభించారు. వీడియోస్ కాలనీలోని రామాలయంలో జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఖమ్మం నగరంలోని బల్లేపల్లిలో గల ఆరోగ్య మాత చర్చి, ఎస్ఆర్ గార్డెన్స్, ఖమ్మం రూరల్ మండలంలోని టీసీవీ రెడ్డి ఫంక్షన్ హాల్, రాం లీలా ఫంక్షన్ హాల్లో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొన్నారు. పట్టు వస్త్రాలను కానుకగా సమర్పించారు. నిండు నూరేళ్ళు చల్లగా ఉండాలని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# క్రీడా స్ఫూర్తితో ముగిసిన స్మార్ట్ కిడ్జ్ స్పోర్ట్స్ మీట్.

## స్మార్ట్ కిడ్జ్ విజేతలకు బహుమతులు అందించిన ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాసులు

ఖమ్మం ప్రతినిది (భారత శక్తి ), పిబ్రవరి 08:స్మార్ట్ కిడ్జ్ పాఠశాల మైదానంలో గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న స్మార్ట్ కిడ్జ్ స్పోర్ట్స్ మీట్ శనివారం సాయంత్రం తో ముగిశాయి. రెండవ రోజు విద్యార్థులకు కబడ్డీ, కోకో, హార్డిల్స్, టెన్నికాయిడ్ తదితర క్రీడాంశాలలో విద్యార్థులు పోటా పోటీగా తమ క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించారు. పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య పర్యవేక్షణలో జరిగిన స్పోర్ట్స్ మీట్ బహుమతి ప్రధానోత్సవ సభకు ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాసులు ముఖ్యఅతిథిగా పాల్గొని విజేతలకు బహుమతి ప్రధానం చేశారు.

ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థులు గెలుపు ఓటములను క్రీడా స్ఫూర్తితో తీసుకొని భవిష్యత్తులో ఉన్నతంగా రాణించాలని కోరారు. పాఠశాల విద్యార్థులందరూ క్రీడా పోటీలలో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటి చెప్పడం అభినందనీయం అన్నారు. విద్యార్థులకు మైదానంలో క్రీడా పోటీలు నిర్వహించి ప్రోత్సహించడం పట్ల పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. క్రీడలు మానసిక, శారీరక దృఢత్వాన్ని పెంచి చదువుల్లోనూ ,ఇతర వ్యవహారాల్లోనూ చురుకుగా ఉంచేలా చైతన్యం చేస్తాయన్నారు. పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ తమ పాఠశాలలో ప్రతి విద్యార్థి క్రీడా పోటీల్లో నూ పాల్గొనేలా ప్రతి సంవత్సరం స్పోర్ట్స్ మీట్ తో ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ఇదే




స్ఫూర్తితో భవిష్యత్తులోనూ ప్రతి సంవత్సరం ప్రత్యేకంగా స్పోర్ట్స్ మీట్ నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. బహుమతి ప్రధానోత్సవం అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి, జానపద, సాంప్రదాయ నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి.

# 26 ఏళ్లకు ఢిల్లీ ఓటర్లు చారిత్రకమైన తీర్పునిచ్చారు.

## ఢిల్లీ ప్రజలు ఆమ్ ఆద్మీ , కాంగ్రెస్ లను "ఛీ" కొట్టారు: బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి



కరీంనగర్, ఫిబ్రవరి 8(భారత శక్తి):ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి చరిత్ర తిరగరాసిందని , 20 ఏళ్లకు ఢిల్లీ పీఠం పార్టీ కైవసం చేసుకుందని జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి స్పష్టం చేశారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి భారీ విజయం సాధించిన నేపథ్యంలో జిల్లా శాఖ ఆధ్వర్యంలో శనివారం కరీంనగర్ లో స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకొన్నారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆమ్ ఆద్మీ పార్టీ పాలనకు ఢిల్లీ ప్రజలు చరమగీతం పాడారని, చారిత్రకమైన తీర్పునిచ్చిన ఢిల్లీ ఓటర్లకు జిల్లా శాఖ పక్షాన ధన్యవాదాలు తెలియచేశారు.. ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోడీ డబుల్ ఇంజిన్ సర్కార్ నినాదం గట్టిగానే పనిచేసిందన్నారు. ఎన్నడూ లేనివిధంగా బీజేపీ కి దళిత, ఓబీసీ ఓటర్ల మద్దతు లభించిందన్నారు. మరోవైపు ఆమ్ ఆద్మీ, కాంగ్రెస్ పార్టీ చేసిన రాజకీయ కుట్రలను ఢిల్లీ ప్రజలు తిప్పి కొట్టారని చెప్పారు. దేశంలో కాంగ్రెస్ పని అయిపోయిందని, హర్యానా, మహారాష్ట్ర, ఢిల్లీ ఎన్నికల ఫలితాలతో కాంగ్రెస్ పరిస్థితి పూర్తిగా దిగజారి పోయిందన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి జెండా ఎగురుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు బాస సత్యనారాయణ రావు , ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, సీనియర్ నాయకులు కన్నబోయిన ఓదెలు, కరీంనగర్ పార్లమెంటు కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు ,నాయకులు సాయిని మల్లేశం, దండు కొమురయ్య, పుప్పాల రఘు, లింగంపల్లి శంకర్, నాగసముద్రం ప్రవీణ్, సురేష్, ప్రవీణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో భాజాపా ను బలోపేతం చేద్దాం:బిజెపి నాయకులు వి.సత్యనారాయణ గౌడ్.

భారత శక్తి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 8:నిర్మల్ జిల్లా స్థానిక ఎన్నికల్లో భాజాపాను బలోపేతం చేద్దాం బిజెపి నాయకులు వి.సత్యనారాయణ గౌడ్. విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో భాజపా పార్టీ అభ్యర్థులను గెలిపించాలని నిర్మల్ మాజీ మండలాధ్యక్షులు,బిజెపి నాయకులు వి.సత్యనారాయణ గౌడ్ తెలిపారు. శనివారం నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి భాజపా మండల పార్టీ అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన బరికుంట నరేందర్ ను ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో,అభివృద్ధి సంక్షేమ రంగాల్లో దేశం గణనీయంగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. మండలంలో మండలంలో భాజపా పార్టీని బలోపేతం చేసే దిశగా కార్యకర్తలకు



అందుబాటులో ఉండాలని ఆయన సూచించారు.

అధిష్టానం సూచించిన పార్టీ కార్యక్రమాలను మండలంలో విజయవంతంగా చేయాలని తెలిపారు.

ఈ సన్మాన కార్యక్రమంలో పార్టీ మాజీ అధ్యక్షులు అరుణ్ సింగ్ ఠాకూర్,నాయకులు ప్రవీణ్,దత్తురామ్,రమేష్ రెడ్డి,రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ ఎన్నికల విజయోత్సవంతో సంబరాలు జరుపుకున్న కామారెడ్డి జిల్లా బీజేపీ నాయకులు



(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, ఫిబ్రవరి 08: డిల్లిలో బీజేపీ జయకేతనం ఎగురవేసిన సందర్భంగా కామారెడ్డి జిల్లా బీజేపీ కార్యాలయంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు బాణసంచా కాల్చి , మిఠాయిలు తినిపించుకొని సంబరాలు జరుపుకున్నారు.

# బీసీ జాబితాలో ముస్లింలను చేర్చడం హిందూ సమాజానికి పెను ప్రమాదం

**అగ్రవర్ణాలుసహా అందరూ బీసీలకు మద్దతిస్తుంటే మీరెందుకు స్పందించడం లేదు**

**బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య ఎమ్మెల్సీ మ్యాచ్ ఫిక్సింగ్ నడుస్తోంది**

**అసలు కాంగ్రెస్ కు ఎందుకు ఓటేయాలి**

**కాంగ్రెస్ పై నిప్పులు చెరిగిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్**







కరీంనగర్, ఫిబ్రవరి 8(భారత శక్తి):బీసీ జాబితాలో ముస్లింలను చేర్చడం వెనుక పెద్ద కుట్ర ఉందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. బీసీ జాబితాలో ముస్లింలను చేర్చడంవల్ల భవిష్యత్తులో తెలంగాణలోని బీసీలో పోటీ చేసే స్థానాల్లో హిందూ సమాజం గెలిచే పరిస్థితి ఉండబోదని హెచ్చరించారీ. ఇంత అన్యాయం జరుగుతుంటే బీసీ సంఘాలు ఎందుకు స్పందించడం లేదు? వాళ్ల నోళ్లు ఎందుకు మూతపడ్డాయి?"అని మండిపడ్డారు. మేధావులు, పట్టభద్రులు ఈ విషయంలో మౌనంగా ఉండటం సమాజానికే అరిష్టమన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ కు గుణ పాఠం చెప్పాలంటే బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. మోసకారి కాంగ్రెస్ కు ఢిల్లీ ప్రజలు సరైన గుణపాఠం చెప్పారని చెప్పరు.ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో శనివారం సాయంత్రం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కరీంనగర్ లోని రాంనగర్ చౌరస్తా నుండి గీతాభవన్ చౌరస్తా వరకు "పట్టభద్రుల సంకల్ప యాత్ర" నిర్వహించారు. ఈ యాత్రకు భారీ ఎత్తున యువకులు, ఉద్యోగులు, బీజేపీ కార్యకర్తలు తరలివచ్చారు. ఈ యాత్రకు బండి సంజయ్ తోపాటు మెదక్, ఆదిలాబాద్ ఎంపీలు రఘునందన్ రావు, గోడం నగేశ్, ఎమ్మెల్యేలు పాయల శంకర్, కాటేపల్లి వెంకరమణారెడ్డి, పాల్వాయి హరీష్ బాబు, రామారావు పటేల్, ధన్ పాల్ సూర్యనారాయణ గుప్త, ఉమ్మడి మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ పట్టభద్రుల, ఉపాధ్యాయ నియోజకవర్గాల బీజేపీ అభ్యర్థులు అంజిరెడ్డి, మల్క కొమరయ్య, జిల్లా అధ్యక్షులు గంగడి క్రిష్ణారెడ్డి, మాజీ మేయర్ సునీల్ రావు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎన్నికల బీజేపీ మేనిఫెస్టోను బండి సంజయ్ ఆవిష్కరించారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి బండి సంజయ్ మాట్లాడారు.ఢిల్లీలో కాంగ్రెస్ కు ఏం మిగిలిందన్నారు.నిరుద్యోగ భృతి 4 వేల రూపాయలిస్తామన్నారు. 14 నెలలైంది. ఈ లెక్కన ప్రతి నిరుద్యోగికి 56 వేల రూపాయలు బాకీ పడిందనీ, ఒక్కరికైనా నయాపైసా ఇచ్చారా? అని ప్రశ్నించారు.ప్రతి విద్యార్థికి 5 లక్షల భరోసా కార్డు ఇస్తామని హామీ ఇచ్చారు. డిగ్రీ పూర్తి చేస్తే 50 వేలు, పీజీ చేస్తే లక్ష రూపాయలిస్తామన్నారు. నయాపైసా సాయం చేశారా? ఈ లెక్కన ప్రతి విద్యార్థికి 5 లక్షల రూపాయల బాకీ పడ్డరు. కానీ ఏమిచ్చారనీ చెప్పారు.18 సంవత్సరాలు చదివిని ప్రతి యువతికి స్కూటీ ఇస్తామన్నారు. విద్యారంగానికి బడ్జెట్ లో 15 శాతం నిధులు కేటాయిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించారు. కానీ బీఆర్ఎస్ మాదిరిగానే 7 శాతం నిధులు దాటలేదు.మాట తప్పిన కాంగ్రెస్ కు పట్టభద్రులు, టీచర్లు అవకాశం ఇవ్వాలని చెప్పారు.కేసీఆర్ మాదిరిగానే రేవంత్ రెడ్డి కూడా ఐరన్ లెగ్. వీరు ఎక్కడ ఏ పార్టీ తరపున ఎన్నికల ప్రచారం చేసినా ఆ రాష్ట్రాల్లో ఆ పార్టీలు మటాష్ అవుతున్నాయనీ,రేవంత్ రెడ్డి హర్యానా, మహారాష్ట్ర, ఢిల్లీ ఎన్నికల్లో ప్రచారం చేస్తే అక్కడ కాంగ్రెస్ పార్టీ మటాష్ అయ్యింది. ఇగ కేసీఆర్ కూడా అంతేనని ఆరోపించారు. రక్తం చిందించింది మేం. ఆరోజు సీఎం, మంత్రులునహో ఎవరూ మీకు అండగా లేరనీ చెప్పారు.నిరుద్యోగ సమస్యపై గల్లీగల్లీలో పోరాడింది బీజేపీ. పీఆర్సీ కోసం ఉద్యోగ, ఉపాధ్యాయుల పక్షాన కొట్లాడింది బీజేపీనే. కానీ పొరపాటున గత ఎన్నికల్లో కాంగ్రెస్ కు ఓటేయడంతో గాడిద గుడ్డు తప్ప మీకేం మిగిలింది. కాంగ్రెస్ కు గుణపాఠం చెప్పాలంటే మీ అమూల్యమైన ఓటును బీజేపీ అభ్యర్థులకు ఓటేయాలనీ కోరారు. మోదీ ప్రభుత్వం మాట ఇస్తే తప్పదు. ఇచ్చిన మాట మేరకు 10 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తున్నం. 12.75 లక్షల రూపాయల పన్ను మినహాయింపు ఇచ్చిందనీ చెప్పారు.మేధావులారా... మీ తీర్పు కోసం యావత్ దేశం ఎదురు చూస్తోంది. మేధావులు తప్పు చేస్తే సమాజానికి తీరని నష్టం. దయచేసి మాట ఇచ్చిన తప్పిన కాంగ్రెస్ ను ఓడించండి. బీజేపీని గెలిపించండనీ కోరారు.ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ కు అభ్యర్థే లేరు. ఎందుకో తెలుసా? కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య మ్యాచ్ ఫిక్సింగ్ జరుగుతోంది. ఆ రెండు పార్టీలు ఒక్కటే. మీకో విషయం తెలుసా? డ్రగ్స్ కేసులో ఆధారాలున్నా అరెస్ట్ చేయలే. కాళేశ్వరం స్కాంలో, ఫాంహౌజ్ కేసు ఏమైంది? ఫార్ములా ఈ రేస్ కేసులో అరెస్ట్ తప్పదని చెప్పిన కాంగ్రెస్ నేతలు ఎందుకు ముఖం చాటేశారో తెలుసా? ఎందుకంటే కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్య లోపాయికారీ ఒప్పందం కుదిరింది. ఢిల్లీలోనే కేసీఆర్ ఒప్పందం కుదుర్చుకున్నరు. ఫలితంగా బీఆర్ఎన్ కూడా అభ్యర్థిని నిలబెట్టకుండా కాంగ్రెస్ కు సహకరిస్తోంది. బీసీల్లో ముస్లింలను చేర్చడం వెనుక పెద్ద కుట్ర జరుగుతోంది. బీసీలను దెబ్బతీసే కుట్ర జరుగుతోంది. గతంలో వైఎస్ హయాంలో ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్లు ఇస్తే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీసీల స్థానాల్లో బీసీలు గెలవాల్సిన స్థానాల్లో ఒక్క హిందువూ గెలవలేదు. బీసీ జాతిని కాంగ్రెస్ అవమానిస్తోందనీ తెలిపారు. పొరపాటున ముస్లింలను బీసీలుగా గుర్తిస్తే గ్రామాల్లో వాళ్లదే రాజ్యం అవుతుంది. హిందూ సమాజం గెలవలేని దుస్థితి ఏర్పడుతుంది. బీసీ సమాజమంతా చేవ చచ్చిపోతుంటే బీసీ సంఘాలు ఏమైనయ్? ఎందుకు నోరు విప్పడం లేదు? కులాల పేరుతో పాపులేషన్ ను తగ్గిస్తుంటే ఎందుకు మౌనంగా ఉన్నారు? మేధావి వర్గం ఆలోచించాలి. బీసీ కులాలకు అన్ని అగ్రవర్ణ కులాలు మద్దతు పలుకుతున్నయ్. బీసీలకు ఇంత ఘోరమైన అన్యాయం జరుగుతుంటే బీసీలు ఏం చేస్తున్నారని అడుగుతున్నయ్. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన కుల గణన పెద్ద భోగస్. ఎన్నికల సంఘం తెలంణాలో 3.35 లక్షల మంది ఓటర్లుంటే జనాభా మాత్రం 3 కోట్ల 70 లక్షల మంది మాత్రమే ఉన్నారట. తెలంగాణలో 4 కోట్ల 30 లక్షల మంది ఉన్నారని మేధావులు, నిపుణులు, గణాంకాలు చెబుతున్నయ్. మరి 70 లక్షల మంది ఎటు పోయారు? ఇదేమి అన్యాయం?కేసీఆర్ నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేలో బీసీలు 51 శాతం ఉంటే రేవంత్ రెడ్డి కుల గణన సర్వేలో 46 శాతానికి ఎట్లా పడిపోయారు? బీసీలను అణిచివేసే కుట్ర జరుగుతోందనడానికి, బీసీలను దెబ్బతీయడానికి కాంగ్రెస్ కుట్ర చేస్తుందనడానికి ఇంతకంటే నిదర్శనం ఏం కావాలి?అందుకే ఎమ్మెల్సీ ఎన్నికల్లో గ్రాడ్యుయేట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న అంజిరెడ్డిని, టీచర్స్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మల్క కొమరయ్యను భారీ మెజారిటీతో గెలిపించి నీతి, నిజాయితీకి పట్టం కట్టాలని కోరుతున్నా అని ముగించారు.

# అవినీతిలో భాగమై అక్రమార్కులకు అండగా అధికారులున్నారా?

**అధికారుల కళ్లముందే దర్జాగా సాగుతున్న మట్టిదందా**

**మట్టిని తరలిస్తున్న మాఫియాకు ఎలాంటి నిబంధనలు వర్తించవట**







సూర్యాపేట జిల్లా బ్యూరో (భారత శక్తి) ఫిబ్రవరి 08:అధికార పార్టీ అండతో బరితెగించిన మట్టిదందా దళారులు ఎలాంటి అనుమతులూ తీసుకోకుండా రాత్రి పగలు తేడా లేకుండా జోరుగా మట్టి తవ్వకాలు కొనసాగిస్తున్నారు. ఇప్పటికే కోట్లాది రూపాయల విలువైన మట్టిని తవ్వి తరలించారు ఈ తతంగం అంతా రెవిన్యూ,పంచాయతీరాజ్ భూగర్భగనులు పోలీస్ శాఖల అధికారులకు తెలిసే జరుగుతుందనడంలో ఎలాంటి సందేహాలు లేవు. యదేచ్ఛగా రోడ్లపై భారీ టిప్పర్లతో మట్టి తరలివెళ్తున్నా అధికారులు మాత్రం వాటిపై చర్యలు తీసుకున్న పాపాన పోవడం లేదు. ఎక్కడైనా ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి ధర్నాలు,రాస్తారోకోలు చేసినా ఇంటిలిజెన్స్, టాస్క్ ఫోర్స్, స్పెషల్ బ్రాంచ్ లాంటి వ్యవస్థలు ఉన్నత స్థాయి అధికారులకు రిపోర్టును చేరవేస్తారు. ఈ వ్యవస్థలో కళ్లకు కనపడేటట్లు మట్టి మాఫియా భారీ యంత్రాలతో భారీ ట్రిప్పర్లతో హుజూర్ నగర్ నియోజకవర్గంలోని నలుమూలలకు మట్టిని తరలిస్తున్న మాఫియాకు ఎలాంటి నిబంధనలు వర్తించవట నిబంధనల ప్రకారం రెవెన్యూ, మైనింగ్ అధికారుల నుంచి అనుమతి తీసుకుని వే బిల్లులతో మట్టి తవ్వకాలు చేపట్టాలి. కానీ ఎలాంటి అనుమతి తీసుకోకుండా మట్టి తవ్వకాలు చేపడుతూ కింద నుంచి పైస్థాయి వరకు భారీగా ముడుపులు చెల్లించామని, ఇక్కడకు ఎవ్వరు రారని మట్టి మాఫియా బహిరంగంగా ప్రచారం చేయటం గమనార్హం. భూగర్భ గనుల శాఖ మరియు రెవెన్యూ శాఖ అధికారులకు విషయం తెలియచేసిన వెంటనే మట్టి తవ్వకాలు చేస్తున్న వారికి సమాచారం అందించి మరీ వారు వచ్చే సమయానికి తవ్వకాలు జరగకుండా చూసుకోవాలని అధికారులే చెబుతున్నారని బహిర్గతంగా మట్టి మాఫియా చెబుతుందంటే ఏ స్థాయిలో ముడుపులో అధికారులకు కట్టబెట్టారో అర్థమవుతుంది.

:: ప్రకృతి సంపదకు ఆనవాళ్లు గుట్టలు :::

ప్రకృతి రమణనీయతకు అద్దంపట్టేలా పచ్చందనాన్ని తన ఒడిలో దాచుకుని ఆహ్లాదం పంచేవి గుట్టలు. వందల ఏళ్ల చరిత్రకు సజీవ సాక్ష్యంగా ఉంటూ స్థానికతకు నిలువుటద్దంలా నిలుస్తున్న గుట్టలు క్రమంగా కరిగిపోతున్నాయి. అధికారుల కళ్లముందే దర్జాగా సాగుతున్న మట్టిదందా అక్రమార్కులకు కాసులు కురిపిస్తుండగా ప్రకృతి సంపద రోజురోజుకు కరిగిపోతోంది.

సూర్యాపేట జిల్లాలో జోరుగా సాగుతున్న అక్రమ మట్టి తవ్వకాలతో సూర్యాపేట తుంగతుర్తి హుజూర్ నగర్ కోదాడ గుట్టలన్ని ఆనవాళు లేకుండా కనుమరుగవుతున్నాయి. ప్రభుత్వానికి ఆదాయమైనా వస్తుందా అంటే అదీ లేదు. మామూళ్ల మత్తులో తూలుతున్న అధికార యంత్రాంగం ఉదాసీనంగా వ్యవహరిస్తుండటంతో అక్రమార్కులకు గుట్టలు కాసులు కురిపిస్తుండగా ప్రభుత్వ ఖజానాకు భారీగా గండి పడుతున్నా ప్రభుత్వాధికారుల చర్యలు మాత్రం శూన్యం.ఇష్టారాజ్యంగా కొనసాగుతున్న మట్టి తవ్వకాలతో పచ్చదనం కనుమరుగైపోతూ గుట్టలన్ని కరిగిపోతున్నాయి. ఈ పరిణామం పర్యావరణంపైనా తీవ్ర ప్రభావం చూపుతోంది. అయినప్పటికీ గుట్టల నుంచి మట్టి తవ్వకాలకు మాత్రం అడ్డుకట్ట పడటం లేదు.రాత్రింబవళ్లు తేడా లేకుండా గుట్టలను భారీ యంత్రాలతో తొలిచేస్తూ గుట్టలన్నింటిని మాయం చేస్తున్నారు. చట్టాలకు తూట్లు పొడుస్తూ సామాజిక ఆస్తులను ధ్వంసం చేస్తున్నారు. అక్రమ తవ్వకాలు, అమ్మకాలు కళ్లెదుటే సాగుతున్నా ఎవరికీ పట్టడం లేదు.

:: మామూళ్ల మత్తు వదలాలి!!

అక్రమ మట్టి తవ్వకాలపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన రెవిన్యూ,పోలీస్, భూగర్భ గనుల శాఖలు మామూళ్ల మత్తులో చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నందు వల్లే అక్రమార్కుల ఆటలు సాగుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. నిరంతరం పర్యవేక్షించాల్సిన అధికార యంత్రాంగం అటువైపు కన్నెత్తి కూడా చూడటం లేదన్న విమర్శలూ ఉన్నాయి. రాజకీయ పలుకుబడి అక్రమ మైనింగ్ పై తీవ్ర ప్రభావమే చూపుతోంది. అక్రమ మట్టి తవ్వకాలు సాగిస్తున్న ప్రాంతాల్లో స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేస్తే అధికార పార్టీ నేతల అండదండలు ఉన్నాయని చెప్పి వ్యాపారులు బెదిరింపులకు దిగుతున్నారు. ఫలితంగా అప్పుడో ఇప్పుడో తనిఖీలకు వెళ్లే అధికారులు నెలవారీలు అందుతుండటంతో చూసీచూడనట్లు వదిలేస్తున్నారు.

# ప్రైవేట్ టీచర్లకు ఉద్యోగ, ఆరోగ్య భద్రత కల్పిస్తా: పట్టభద్రుల కాంగ్రెస్ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి

కరీంనగర్, ఫిబ్రవరి 8(భారత శక్తి): రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేటు పాఠశాలల్లో పని చేసే ఉపాధ్యాయులకు ఆరోగ్య ఉద్యోగ భద్రత ప్రభుత్వం నుండి వచ్చే విధంగా వారికి భరోసా కల్పిస్తానని కరీంనగర్ ఆదిలాబాద్ నిజామాబాద్ మెదక్ పట్టభద్రుల కాంగ్రెస్ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి వెల్లడించారు.శనివారం బోధన్ పట్టణంలో పట్టభద్రుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు.బోధన్ పర్యటనకు విచ్చేసిన అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి కి ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి వినయ్ రెడ్డి ఆధ్వర్యంలో 500 మంది యువతతో భారీ బైక్ ర్యాలీ నిర్వహించి ఘన స్వాగతం పలికారు. భారీ క్రేన్ సహాయంతో గజమాలవేసి ఘనంగా సన్మానించారు.అనంతరం బోధన్ పట్టణంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గ్రాడ్యుయేట్ ఎన్నికలు ఎంతో ప్రతిష్టాత్మకమైనవని దేశం మొత్తం ఎన్నికల వైపే చూస్తుందని ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిస్తే ఆ ప్రభావం ఎన్నికల్లో సులువు అవుతుందని వెల్లడించాడు.విద్యారంగ సమస్యలపై అవగాహన ఉన్న తనకు కాంగ్రెస్ పార్టీ తనపై నమ్మకముంచి ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించినందుకు ఏఐసీసీ పెద్దలకు రాష్ట్ర నాయకత్వానికి రుణపడి ఉంటానని.. రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో తాను భారీ మెజారిటీతో గెలిచి ఎమ్మెల్సీ సీటు బహుమతిగా ఇస్తానని పేర్కొన్నారు. రాజకీయాల్లో నూతన ఉరవడి సృష్టించేందుకే ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నట్టు వెల్లడించారు. ఉద్యోగ నిరుద్యోగ పట్టభద్రులకు బాసటగా నిలిచేందుకే తాను ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నట్టు వెల్లడించారు.తనను కార్పొరేట్ శక్తులు అని తన ప్రత్యర్థులు విష ప్రచారం చేస్తున్నారని ఈ వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. ఒక సామాన్యమైన నిరుపేద వ్యవసాయ కుటుంబంలో పుట్టి ఒక సైకిల్ పైన చిన్న ట్యుటోరియల్ ఏర్పాటు స్థాపించి జీవిత ప్రయాణానికి ప్రారంభించామని ఒక మ్యాథమెటిక్స్ టీచర్ గా తన ప్రస్తావన మొదలైందని స్వయంకృషితో పిల్లల మనసు దోచుకుని అభివృద్ధి చెందినట్టు వెల్లడించారు.తన 54 సంవత్సరాల కాలంలో 54 విద్యాసంస్థలు నెలకొల్పి 5 వేల మంది కీ ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు వెల్లడించారు.రానున్న పట్టభద్రులు ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రాస్మా రాష్ట్ర అధ్యక్షులు ఎస్ఎన్ రెడ్డి, గంగా శంకర్ తహేర్ బాయ్ కిషోర్ రాజిరెడ్డి సూర్య ప్రకాష్ ఎమ్మెస్ జోషి తదితరులు పాల్గొన్నారు.



# ఢిల్లీ పీఠం కైవసం చేసూకున్న సందర్భంగా బోనకల్ మండల కేంద్రం లో బీజేపీ కార్యాకర్తలు సంబరాలు



ఖమ్మం ప్రతినిది (భారత శక్తి ), పిబ్రవరి 08:భారతీయ జనతా పార్టీ బోనకల్ మండల శాఖ ఆధ్వరంలో డిల్లి పీఠం కైవసం చేసుకున్న సందర్బంగా హర్షం వ్యక్తం చేస్తూ మండల అధ్యక్షురాలు తాళ్లూరి మౌనిక సురేష్ ఆధ్వర్యంలో ఖమ్మం సెంటర్లో టపాసులు కాల్చి, స్వీట్లు పంచడం జరిగింది.. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మధిర అసెంబ్లీ ఇంచార్జ్ ఏలూరు నాగేశ్వరావు పాల్గొన్నారు అనంతరం మాట్లాడుతూ వచ్చే శాసనసభ ఎన్నికల్లో తెలంగాణలో భారతీయ జనతా పార్టీ జెండా ఎగుర వేస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇదే ఉత్సాహంతో భారతీయ జనతా పార్టీ నాయకులు సత్తా చాటాలని కోరారుఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు తాళ్లూరి సురేష్ ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి జంపాల రవి యువ మోర్చా మండల అధ్యక్షుడు కాలసాని పరశురాం సీనియర్ నాయకుడు మందపల్లి పాపారావు బంధం నాగేశ్వరావు జీడి వెంకటేశ్వర్లు, వజ్రాల మల్లాచారి, రామ్మోహన్రావు మామిళ్ళ కోటేశ్వరావు, రామారావు, సైదేశ్వర్ రావు మరియు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# కెప్టెన్ ఫామ్‌లో లేకపోతే.. జట్టుకు పెద్ద సమస్యే: కపిల్ దేవ్

్క: ఛాంపియన్స్ ట్రోఫీ ) కోసం బరిలోకి దిగుతోన్న భారత జట్టుకు దిగ్గజ క్రికెటర్ కపిల్ దేవ్ శుభాకాంక్షలు తెలిపారు. అదే సమయంలో ప్రతిఒక్క బ్యాటరూ ఫామ్‌లోకి రావాలంటూ సూచించాడు. మరీ ముఖ్యంగా కెప్టెన్ రోహిత్ శర్మ ఫామ్‌పై కపిల్ కాస్త ఆందోళన వ్యక్తంచేశాడు. గత పది ఇన్నింగ్స్‌ల్లో (అన్ని ఫార్మాట్లు కలిపి) ఒక్కసారి కూడా హాఫ్ సెంచరీ చేయలేదని పేర్కొన్నాడు. చివరిగా 2024 అక్టోబర్‌లో రోహిత్ 50ం మార్క్‌ను తాకడం గమనార్హం. ఇప్పుడు ఇంగ్లండ్ తో తొలి వన్డేలోనూ రెండు పరుగులకే పెవిలియన్‌కు చేరాడు.

"రోహిత్ శర్మ స్టార్ ప్లేయర్. త్వరగానే ఫామ్ అందుకొంటాడని ఆశిస్తున్నా. ఇదే సమయంలో కోచ్‌కూ గుడ్‌లక్ చెబుతున్నా. జట్టు కుదురుకోవడానికి కాస్త సమయం పడుతుంది. అయితే, ఛాంపియన్స్ ట్రోఫీ నాటికి సిద్ధమైపోవాలి. దేశమంతా టీమ్ ప్రదర్శన కోసం ఆసక్తిగా ఎదురుచూస్తోంది. ఇటీవల కాలంలో భారత్ చాలా బాగా ఆడుతోంది. కొన్నిసార్లు మాత్రం కుదురుకున్నట్లు అనిపించలేదు. ఎప్పుడైతే కెప్టెన్ పేలవ ఫామ్‌లో ఉంటాడో.. ఆ ప్రభావం జట్టు పైనా పడుతుంది. సమస్యలు ఎదురవుతాయి. టీమ్ సరిగ్గా ఆడకపోతే అభిమానులు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేస్తారు. అయితే, టీ20 ప్రపంచకప్‌ను గెలిచి వచ్చాక బ్రహ్మరథం పట్టారు. అలాంటి సీన్‌ను నా జీవితంలో అప్పటివరకు చూడలేదు. వారు బాగా ఆడకపోతే విమర్శలు వెంట వస్తూనే ఉంటాయి. అందుకే, ప్లేయర్లపై మరీ ఎక్కువగా ప్రశంసలు కురిపించొద్దు. ఆ తర్వాత వచ్చే అంచనాలను తట్టుకోలేరు" అని కపిల్ ( తెలిపాడు.

బుమ్రా అందుబాటులో ఉండటంపై..

వెన్నునొప్పితో బాధపడుతున్న స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా ( ఫిట్‌నెస్‌పై ఇవాళ ఎన్‌సీఏ రిపోర్ట్‌ను ఇవ్వనుంది. అతడు ఛాంపియన్స్ ట్రోఫీకి అందుబాటులో ఉండటంపై సందిగ్ధత కొనసాగుతోంది. వీటిపై కపిల్ దేవ్‌ను మాజీ క్రికెటర్ మదన్‌లాల్ ప్రశ్నించాడు. దానికి కపిల్ సమాధానం ఇస్తూ.. "అందులో ఎలాంటి అనుమానం అక్కర్లేదు. జస్‌ప్రీత్ బుమ్రా తప్పకుండా ఛాంపియన్స్ ట్రోఫీ ఆడతాడు. గత రెండేళ్లుగా మరే ఇతర ఫాస్ట్ బౌలర్ కూడా క్రికెట్‌పై ఇంతటి ప్రభావం చూపించలేదు. గతంలో అనిల్ కుంబ్లే కూడా ఇలా ఫిట్‌నెస్ సాధించకపోతే ఆ ప్రభావం జట్టుపై పడింది. ఇప్పుడు బుమ్రా వంటి గొప్ప ప్లేయర్ కోలుకుని వస్తాడన్న ఆశాభావంతో ఉన్నా" అని వెల్లడించాడు.

# అతిగా ప్రాక్టీస్ అక్కర్లేదు.. ఒంటరిగా ఆలోచించు: రోహిత్‌కు బంగర్ సూచన



ఇప్పుడంతా భారత కెప్టెన్ రోహిత్ శర్మ ( బ్యాటింగ్ ఫామ్‌పైనే చర్చ సాగుతోంది. గత పొట్టికప్‌లో అద్భుత ఆరంభాలను ఇచ్చిన సారథి.. ఆ తర్వాత నుంచి మాత్రం బ్యాటింగ్‌లో తడబాటుకు గురవుతున్నాడు. క్రికెట్ దిగ్గజం కపిల్‌దేవ్ కూడా రోహిత్ ఫామ్‌పై ఆందోళన వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. తాజాగా భారత మాజీ కోచ్ సంజయ్ బంగర్ కీలక సూచనలు చేశాడు. మరీ ఎక్కువగా నెట్స్‌లో సాధన చేయాల్సిన అవసరం లేదన్నాడు. స్వీయ పరిశీలన చేసుకుంటే సరిపోతుందని సూచించాడు.

"కెరీర్‌లో పరుగులు చేయని దశను ఇప్పుడు రోహిత్ అనుభవిస్తున్నాడు. దీని నుంచి బయటపడేందుకు అతిగా సాధన చేయాల్సిన అవసరం లేదు. దాని వల్ల పెద్దగా ప్రయోజనం ఉండకపోవచ్చు. అందుకు బదులు రోహిత్ ఒంటరిగా కాసేపు సమయం గడపాలి. గతంలో ఆటను ఆస్వాదించిన దశను గుర్తు చేసుకోవాలి. అవసరమైతే ఆ వీడియోలను చూడాలి. అప్పుడు తన బ్యాటింగ్‌లోని లోపాలపై ఓ అవగాహనకు రావాలి. ఎక్కడ పొరపాటు చేస్తున్నాననో తెలుసుకుంటే సరిచేసుకోవడం సులువు అవుతుంది. ఇలాంటివి చేస్తే ఎక్కువగా ప్రయోజనం కలుగుతుంది. ఒక్కసారి రిథమ్‌ను అందుకొంటే చాలు. అంతేకానీ, నిరాశలో కూరుకుపోకూడదు" అని బంగర్ తెలిపాడు.

ప్రదర్శనతోనే సమాధానం ఇవ్వాలి: అశ్విన్

'బ్యాటింగ్ ఫామ్‌పై ఆందోళనకు గురైనంత మాత్రాన ప్రయోజనం ఉండదు. బయట నుంచి అభిమానులు ప్రశ్నించడం సాధారణ విషయమే. ఇలాంటి వాటిని మనం మాటలతో ఆపలేం. మరి ఎలా ఆపాలి? ఎప్పుడైతే అతడి బ్యాట్ నుంచి మంచి ప్రదర్శన వస్తుందో.. ఆటోమేటిక్‌గా విమర్శలే ప్రశంసలు అవుతాయి" అని భారత మాజీ క్రికెటర్ అశ్విన్ స్పష్టం చేశాడు.

# రాకెట్ ఆటకు వేగాన్నిచ్చేందుకు

బ్యాడ్మింటన్ ()ను ఆకర్షణీయంగా మార్చాలంటే ఏం చేయాలి..? కొత్త ప్రేక్షకులను ఆకట్టుకోవాలంటే ఎలా..? ఆటకు ఆదాయం తెచ్చిపెట్టేలా స్పాన్సర్లను బట్టాలంటే ఎలాంటి మార్పులు తీసుకురావాలి..? తరుచుగా ఆటగాళ్లు గాయాలబారీన పడకుండా ఉండాలంటే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి..? అన్నింటికీ పరిష్కారంగా ప్రపంచ బ్యాడ్మింటన్ సమాఖ్య (బీడబ్ల్యూఎఫ్) 3ఐ15 స్కోరింగ్ విధానాన్ని తీసుకొస్తోంది! మరి ఈ కొత్త పాయింట్ల పద్ధతి అన్ని ప్రశ్నలకు సమాధానంగా నిలుస్తుందా?

# ఒక్క 50 పరుగులు చేస్తే.. రోహిత్ ఖాతాలో అరుదైన రికార్డు

టీమ్ఇండియా స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మ మరో రికార్డుకు చేరువయ్యాడు. అతను మరో 50 పరుగులు చేస్తే సచిన్ తెందూల్కర్‌ను అధిగమించి అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక రన్స్ చేసిన రెండో భారత ఓపెనర్‌గా నిలుస్తాడు. ఈ జాబితాలో వీరేంద్ర సెహ్వాగ్ (16,119 పరుగులు, 332 మ్యాచ్‌లు) అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. సచిన్ ) (15,335 రన్స్, 346 మ్యాచ్‌లు) రెండో స్థానంలో నిలిచాడు. ఇప్పటివరకు రోహిత్ 342 మ్యాచ్‌ల్లో ఓపెనర్‌గా బరిలోకి దిగి 45.22 సగటుతో 15,285 పరుగులు చేశాడు. ఇంగ్లాండ్‌తో మిగిలిన రెండు వన్డేల్లో సచిన్ రికార్డును రోహిత్ బ్రేక్ చేసే అవకాశముంది. కొంతకాలంగా నిరాశపరుస్తోన్న రోహిత్ ఇంగ్లాండ్‌తో తొలి వన్డేలో రెండు పరుగులకే వెనుదిరిగాడు. త్వరలో ఛాంపియన్స్ ట్రోఫీ ప్రారంభంకానుండటంతో హిట్‌మ్యాన్ జోరందుకోవాలని అభిమానులు ఆశిస్తున్నారు. ఇక, ఓవరాల్‌గా అంతర్జాతీయ క్రికెట్‌లో ఓపెనర్‌గా అత్యధిక రన్స్ చేసింది శ్రీలంక మాజీ బ్యాటర్ సనత్ జయసూర్య. అతను 506 మ్యాచ్‌ల్లో ఓపెనర్‌గా వచ్చి 19,298 రన్స్ చేశాడు.



అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక పరుగులు చేసిన ఓపెనర్లు

సనత్ జయసూర్య – 506 మ్యాచ్‌లు.. 19,298 పరుగులు

క్రిస్ గేల్ – 441 మ్యాచ్‌లు.. 18,867 పరుగులు

డేవిడ్ వార్నర్ – 374 మ్యాచ్‌లు.. 18,744 పరుగులు

గ్రేమ్ స్మిత్ – 342 మ్యాచ్‌లు.. 16,950 పరుగులు

డెస్మండ్ హేన్స్ – 354 మ్యాచ్‌లు.. 16,120 పరుగులు

వీరేంద్ర సెహ్వాగ్ – 332 మ్యాచ్‌లు.. 16,119 పరుగులు

సచిన్ టెండూల్కర్ – 346 మ్యాచ్‌లు.. 15,335 పరుగులు

రోహిత్ శర్మ – 342 మ్యాచ్‌లు.. 15,285 పరుగులు

# ఛాంపియన్స్ ట్రోఫీ సెమీస్ పోరు.. ఉపఖండం నుంచే మూడు: షోయబ్ అక్తర్

కేవలం పదకొండు రోజుల్లోనే ఛాంపియన్స్ ట్రోఫీ 2025 2025) ప్రారంభం కానుంది. ఫిబ్రవరి 19 నుంచి ఐసీసీ మెగా టోర్నీ మ్యాచ్‌లు మొదలుకానున్నాయి. పాకిస్థాన్ ఆతిథ్యం ఇవ్వనున్న ఈ టోర్నీలో భారత్ ఆడే మ్యాచులన్నీ దుబాయ్ వేదికగా జరగనున్నాయి. ఎనిమిది జట్లలో సెమీస్‌కు చేరే నాలుగు టీమ్‌లపై పాకిస్థాన్ మాజీ పేసర్ షోయబ్ అక్తర్ తన విశ్లేషణను వెల్లడించాడు. వన్డే ప్రపంచకప్ విజేత ఆస్ట్రేలియాను తన తొలి జాబితాలో చేర్చకపోవడం గమనార్హం. నాలుగో జట్టు ఏంటనేది వెల్లడించలేదు. ఆసీస్ ఏమైనా వైల్డ్ కార్డు ఎంట్రీతో సెమీస్‌కు చేరొచ్చేమోనని అభిప్రాయపడ్డాడు.

"అఫ్గానిస్థాన్ కాస్త పరిణితి ప్రదర్శిస్తే ఆ జట్టు సెమీస్‌కు చేరడం ఖాయమే. ఇక ఈ జాబితాలో భారత్, పాకిస్థాన్ (%×చీణ జం ్రూఖ%) ఉంటాయి. ఉపఖండం నుంచే మూడు టీమ్‌లు సెమీస్‌కు చేరే అవకాశాలు ఎక్కువ. ఫిబ్రవరి 23న భారత్‌పై పాక్ విజయం సాధిస్తుందని భావిస్తున్నా. మళ్లీ ఫైనల్‌లోనూ ఇరు జట్లు తలపడొచ్చు. ఇక నాలుగో టీమ్ గురించి ఇప్పుడే చెప్పలేను. ఆస్ట్రేలియా మాత్రం సెమీస్‌కు చేరడం కష్టమే" అని అక్తర్ వెల్లడించాడు.



పాక్ జెర్సీ ఆవిష్కరణ.. ఐసీసీ ప్రమోషనల్ వీడియో

ఛాంపియన్స్ ట్రోఫీ కోసం ఆతిథ్య పాకిస్థాన్ తమ జెర్సీని ఆవిష్కరించింది. లాహోర్‌లో జరిగిన కార్యక్రమంలో పాక్ కెప్టెన్ మహమ్మద్ రిజ్వాన్, బాబర్ అజామ్, షహీన్ షా అఫ్రీది తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ప్రమోషనల్ వీడియోను పీసీబీ విడుదల చేసింది. ఈ వీడియోలో పాక్ పురుష క్రికెటర్లే కాకుండా.. మహిళా ప్లేయర్లు ఫాతిమా సనా, సదియా ఇక్బాల్ కూడా ఇందులో ఉన్నారు. అంతర్జాతీయ క్రికెట్ మండలి (%×జజ%) కూడా ఛాంపియన్స్ ట్రోఫీ అధికారిక సాంగ్‌ను రిలీజ్ చేసింది. పాకిస్థానీ ప్లేబ్యాక్ సింగర్ అతిఫ్ అస్లామ్ ఆలపించాడు. భారత్, పాకిస్థాన్, బంగ్లాదేశ్, న్యూజిలాండ్ ఒక గ్రూప్ కాగా.. అఫ్గానిస్థాన్, ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, దక్షిణాఫ్రికా మరో గ్రూప్‌లో తలపడతాయి.

# కోహ్లి వస్తే ఖో ఎవరికి?

కటక్: చాన్నాళ్ల తర్వాత వన్డే సిరీస్‌లో టీమ్ఇండియా! అందులో విరాట్ కోహ్లి () ఆట చూడాలని ఎంతో ఆశించారు అభిమానులు. కానీ ఇంగ్లాండ్‌తో తొలి వన్డేలో ఈ స్టార్ బ్యాటర్ ఆడకపోవడంతో వారికి నిరాశ తప్పలేదు. మోకాలి నొప్పి వల్ల అతను అనూహ్యంగా నాగ్‌పుర్ మ్యాచ్‌కు దూరమయ్యాడు. మ్యాచ్ రోజు టాస్ పడే వరకు విరాట్ గాయం గురించి ఎక్కడా చర్చే లేదు. అతను ప్రాక్టీస్‌లోనూ ఇబ్బంది పడి మోకాలికి పట్టీ చుట్టుకున్న విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. దీంతో కోహ్లి గాయం పట్ల అభిమానుల్లో ఆందోళన వ్యక్తమైంది. కానీ ఆ గాయం మరీ ఇబ్బందికరమైందేమీ కాదని స్పష్టం చేశాడు టీమ్ఇండియా వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ కాబట్టి ఆదివారం కటక్‌లో జరిగే రెండో వన్డే ( లో విరాట్ ఆడబోతున్నట్లే. మరి కోహ్లి అందుబాటులోకి వస్తే తుది జట్టు నుంచి ఎవరు తప్పుకొంటారన్నది ఆసక్తికరం.

తొలి వన్డేలో కోహ్లి ఆడినట్లయితే శ్రేయస్ అయ్యర్ ( బెంచ్‌కు పరిమితం అయ్యేవాడట. ఈ విషయాన్ని శ్రేయసే స్వయంగా తెలిపాడు. అయితే నాగ్‌పుర్‌లో అతను మెరుపు అర్ధశతకంతో ఆకట్టుకున్నాడు. కాబట్టి తనపై తర్వాతి మ్యాచ్‌కు వేటు వేసే పరిస్థితి లేదు. కాబట్టి గురువారమే వన్డే అరంగేట్రం చేసిన ఓపెనర్ యశస్వి జైస్వాల్ నే పక్కన పెట్టే అవకాశముంది. తన తొలి మ్యాచ్‌లో ఇన్నింగ్స్‌ను ఆత్మవిశ్వాసంతో ఆరంభించినప్పటికీ.. 15 పరుగులకే వెనుదిరిగాడు. శ్రేయస్ విఫలమై ఉంటే జైస్వాల్‌కు ఇంకో అవకాశం దక్కేదేమో. కానీ ఇప్పుడు అతణ్ని తప్పించడం భావ్యం కాదు. కాబట్టి అరంగేట్రం చేసిన తర్వాతి మ్యాచ్‌లోనే జైస్వాల్‌పై వేటు తప్పదు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి కెరీర్ చరమాంకంలో ఉన్నారు కాబట్టి 23 ఏళ్ల జైస్వాల్‌కు భవిష్యత్‌లో మరిన్ని అవకాశాలు లభిస్తాయనడంలో సందేహం లేదు. ఇప్పటికే టెస్టు జట్టులో కుదరుకున్న అతను.. నిలకడగా ఆడితే పరిమిత ఓవర్ల క్రికెట్లోనూ కీలక ఆటగాడిగా ఎదిగే అవకాశముంది.

విరాట్ సమస్య పెద్దదేమీ కాదు

కోహ్లి మోకాలి సమస్య గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని టీమ్ఇండియా వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ చెప్పాడు. మోకాలి నొప్పితో విరాట్ తొలి వన్డేకు దూరమైన సంగతి తెలిసిందే. "సమస్య పెద్దదేమీ కాదు. తొలి వన్డేకు ముందు రోజు ప్రాక్టీస్‌లో అతను సౌకర్యవంతంగానే కనిపించాడు. కానీ మ్యాచ్ రోజు మోకాలు కొంచెం వాచింది. అతను కచ్చితంగా రెండో వన్డేకు అందుబాటులోకి వస్తాడు" అని శుభ్‌మన్ తెలిపాడు. ఇక తొలి వన్డేలో 87 పరుగుల కీలక ఇన్నింగ్స్‌తో జట్టు విజయంలో కీలక పాత్ర పోషించిన శుభ్‌మన్.. ఆ మ్యాచ్‌లో శతకం గురించి ఆలోచించలేదని చెప్పాడు. సాధించాల్సిన పరుగులు తక్కువగా ఉండడంతో సెంచరీ కోసం వడివడిగా షాట్లు ఆడబోయి గిల్ ఔటయ్యాడన్న అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి.

# 5 ఐపీఓలు ప్రారంభం..

## తొలి గంటలోనే మొబిక్విక్ సబ్‌స్క్రిప్షన్ పూర్తి




మార్కెట్లో ఐపీఓల సందడి నెలకొంది. ఈరోజు ఏకంగా 5 ఐపీఓల సబ్‌స్క్రిప్షన్ మొదలైంది. మెయిన్ బోర్డు కేటగిరీ నుంచి విశాల్ మెగామార్ట్, సాయి లైఫ్ సైన్సెస్, మొబిక్విక్ ఐపీఓలు .. ఎస్ఎంఈ విభాగంలో పర్పుల్ యూనైటెడ్ సేల్స్, సుప్రీమ్ ఫెసిలిటీ మేనేజ్‌మెంట్ కంపెనీల సబ్‌స్క్రిప్షన్ బుధవారం మొదలైంది. వీటి పబ్లిక్ ఇష్యూ డిసెంబర్ 13తో ముగియనుంది. వీటిలో మొబిక్విక్ పబ్లిక్ ఇష్యూ తొలి గంటలోనే పూర్తిగా సబ్‌స్క్రైబ్ అవ్వడం గమనార్హం.

విశాల్ మెగామార్ట్

గురుగ్రామ్ ప్రధాన వేదికగా దేశవ్యాప్తంగా సూపర్‌మార్ట్‌లను నిర్వహిస్తున్న విశాల్ మెగామార్ట్ తొలి పబ్లిక్ ఇష్యూ సబ్‌స్క్రిప్షన్ మొదలైంది. కంపెనీ మార్కెట్ నుంచి రూ.8 వేల కోట్లు సమీకరించనుంది. ధరల శ్రేణిని రూ.74-78గా కంపెనీ నిర్ణయించింది. 190 షేర్లు లాట్‌గా నిర్ణయించారు. ఒక్కో లాట్‌కు రిటైల్ ఇన్వెస్టర్లు కనీసం రూ.14,820 వెచ్చించాల్సి ఉంటుంది. ఈ ఐపీఓ పూర్తిగా ఆఫర్ ఫర్ సేల్ ద్వారా జరగనుంది. తొలి పబ్లిక్ ఆఫర్‌లో యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి రూ.2,400 కోట్లు సమీకరించింది.

సాయి లైఫ్ సైన్సెస్

సాయి లైఫ్‌సైన్సెస్ తొలి పబ్లిక్ ఆఫర్ ఐపీఓ ద్వారా రూ.3,043 కోట్లు కంపెనీ సమీకరించనుంది. ధరల శ్రేణిని రూ.522-రూ.549గా నిర్ణయించింది. ఫ్రెష్ ఇష్యూ ద్వారా రూ.950 కోట్ల విలువైన షేర్లు, ఆఫర్ ఫర్ సేల్ ద్వారా 3.8 కోట్ల షేర్లను విక్రయించనున్నారు. కనీసం 27 షేర్లకు (లాట్) దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఇందుకోసం రూ.14,823 అవసరం అవుతాయి.

మొబిక్విక్ ఐపీఓ (

%గురుగ్రామ్‌కు చెందిన ఫిన్‌టెక్ సంస్థ మొబిక్విక్ (వన్ మొబిక్విక్ సిస్టమ్స్) ఐపీఓ ధరల శ్రేణిని రూ.265-279గా నిర్ణయించారు. తాజా షేర్ల జారీ ద్వారా ఈ పబ్లిక్ ఇష్యూ జరగనుంది. ఐపీఓ ద్వారా రూ.572 కోట్లు కంపెనీ సమీకరించనుంది. ఈ నిధులను ఫైనాన్షియల్, పేమెంట్ సర్వీసెస్ వృద్ధికి, మెషిన్ లెర్నింగ్, ఏఐ అందిపుచ్చుకోవడంతో పాటు టెక్నాలజీ మెరుగునకు, సాధారణ కార్పొరేట్ అవసరాలకు వినియోగించనుంది. అయితే, తొలి గంటలోనే ఈ ఐపీఓ పూర్తిగా సబ్‌స్క్రైబ్ అవ్వడం విశేషం. మొత్తం 1.18 కోట్ల షేర్లకు గానూ 1.39 కోట్ల బిడ్లు దాఖలు కావడం గమనార్హం.

పర్పుల్ యూనైటెడ్ సేల్స్ (

ఫ్యాషన్ బ్రాండ్ సంస్థ పర్పుల్ యూనైటెడ్ సేల్స్ కంపెనీ బుక్ బిల్డ్ ఇష్యూ ద్వారా రూ.32.8 కోట్లు సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ధరల శ్రేణి రూ.121-రూ.126గా నిర్ణయించింది. పూర్తి తాజా షేర్ల జారీ ద్వారా ఈ పబ్లిక్ ఇష్యూ జరగనుంది. 26,04,000 తాజా ఈక్విటీ షేర్లను జారీ చేయనుంది.

సుప్రీమ్ ఫెసిలిటీ మేనేజ్‌మెంట్

పుణెకు చెందిన ఫెసిలిటీ మేనేజ్‌మెంట్ కంపెనీ ఐపీఓ ద్వారా రూ.50 కోట్లు సమీకరించనుంది. ఐపీఓలో భాగంగా 65.79 కోట్ల తాజా ఈక్విటీ షేర్లను జారీ చేయనుంది. ధరల శ్రేణి రూ.72-రూ.76గా నిర్ణయించింది.

# త్వరలో దిల్లీకి టెస్లా..

## షోరూమ్ కోసం ప్రయత్నాలు..




టెక్ దిగ్గజం టెస్లా (దిల్లీలో అడుగుపెట్టేందుకు ప్రయత్నాలు వేగంగా జరుగుతున్నాయి. ఇప్పటికే షోరూమ్ కోసం రాజధానిలో గాలింపుచర్యలు చేపట్టినట్లు అమెరికాకు చెందిన ఓ ఆంగ్ల వార్తా సంస్థ వెల్లడించింది. వాస్తవానికి ఈ ఏడాది మొదట్లో భారత్‌లో పెట్టుబడుల ప్రణాళికను అది పక్కన పెట్టేసింది. కానీ, ఇప్పుడు అది పునరాలోచనలో పడినట్లు సమాచారం.

ఈ ఏడాది ఏప్రిల్‌లో మస్క్ ఓ సందర్భంలో మాట్లాడుతూ.. తాను భారత్ పర్యటనలో ప్రధాని మోదీతో భేటీ కానున్నట్లు వెల్లడించారు. ఆ సమయంలో భారత్‌లో దాదాపు రూ.25 వేల కోట్ల పెట్టుబడులు ప్రకటించే అవకాశం ఉందని ప్రచారం జరిగింది. కానీ, ఆ తర్వాత టెస్లా విక్రయాలు కుంగడంతో 10శాతం సిబ్బందిని తొలగించాలని కంపెనీ నిర్ణయించింది. అదే సమయంలో భారత్‌లో పెట్టుబడుల ప్రణాళికను పక్కనపెట్టింది.

తాజాగా కొన్ని నెలల నుంచి టెస్లా దిల్లీలో షోరూమ్ కోసం వేట మొదలుపెట్టినట్లు తెలుస్తోంది. అంతేకాదు.. డీఎల్‌ఎఫ్‌తో కూడా చర్చలు చేపట్టింది. ఇవి ఇంకా ప్రాథమిక దశలోనే ఉన్నాయి. అదే సమయంలో మిగిలిన రియల్ ఎస్టేట్ దిగ్గజాలతో కూడా ఆ సంస్థ సంప్రదింపులు చేపట్టినట్లు తెలుస్తోంది. దాదాపు 3,000 నుంచి 5,000 చదరపు మీటర్ల స్పేస్ కోసం ఆ సంస్థ యత్నిస్తోంది. ఇక్కడ కన్స్యూమర్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను ఏర్పాటుచేయాలని భావిస్తోంది. దీనికి మూడు రెట్ల స్థలాన్ని డెలివరీ, సర్వీస్ సెంటర్లు నిర్వహించేందుకు వెతుకుతోందని సమాచారం. దక్షిణ దిల్లీలోని డీఎల్‌ఎఫ్ అవెన్యూ మాల్, సైబర్ హబ్ ఆఫీస్, గురుగ్రామ్‌లోని ఓ రిటైల్ కాంప్లెక్స్ దాని పరిశీలనలోకి వచ్చాయి.

అవెన్యూ మాల్‌లో ఇప్పటికే జపాన్‌కు చెందిన యూనిక్లో, స్పెయిన్‌కు చెందిన మ్యాంగో, బ్రిటన్‌కు చెందిన మార్క్స్, స్పెన్సర్ ఔట్‌లెట్లు ఉన్నాయి. ఇక్కడ దాదాపు 8,000 చదరపు అడుగుల స్థలం ఉంది. ఈ అంశంపై టెస్లా, డీఎల్‌ఎఫ్ స్పందించలేదు.

ఇక భారత్‌లోకి కార్లను 100శాతం పన్ను రేటు చెల్లించి దిగుమతి చేసుకొని విక్రయిస్తుందా.. లేదా పెట్టుబడులకు హామీలు ఇచ్చి కొత్త విధానం ప్రకారం 15శాతం పన్ను చెల్లించి భారత్‌కు తెస్తుందా అనే అంశంపై స్పష్టత లేదు.

# ఆర్థికానికి ఏది మంచిదో అదే చేస్తా



ముంబయి: రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించాక.. అన్ని కోణాలను, అంశాలను అర్థం చేసుకుని, ఆర్థిక వ్యవస్థకు ఏది మంచిదో అదే చేస్తానని రెవెన్యూ కార్యదర్శి సంజయ్ మల్హోత్రా (56) పేర్కొన్నారు. బుధవారం (డిసెంబరు 11) ఆయన ఆర్‌బీఐ గవర్నర్‌గా పగ్గాలు చేపట్టనున్నారు. దేశంలో వృద్ధి రేటు మందగించడంతో పాటు, అధిక ద్రవ్యోల్బణం ఉన్న సమయంలో ఆయన ఈ కీలక బాధ్యతలు స్వీకరిస్తుండడం గమనార్హం. ద్రవ్యోల్బణాన్ని కట్టడి చేయడం కోసం, దాదాపు రెండేళ్లుగా కీలక రేట్లలో ఆర్‌బీఐ మార్పు చేయలేదు. ఆర్‌బీఐ ఒక్కటే ధరల పెరుగుదలను నియంత్రించలేదని, ప్రభుత్వ సహాయం కూడా అవసరమని మల్హోత్రా కూడా అభిప్రాయపడుతున్నారు. వృద్ధికి ఊతమిచ్చేందుకు కీలక రేట్లను తగ్గించాలన్న ఒత్తిడి మధ్య, ఆర్‌బీఐ 26వ గవర్నర్‌గా మల్హోత్రా రానున్నారు. జులై-సెప్టెంబరులో జీడీపీ ఏడు త్రైమాసికాల కనిష్ఠ స్థాయి అయిన 5.4 శాతంగా నమోదు కాగా, అక్టోబరులో ద్రవ్యోల్బణం 14 నెలల గరిష్ఠమైన 6.21 శాతానికి చేరింది.

మందగమనానికి రెపో రేటే కారణం కాదు.. దాస్: వృద్ధి మందగమనానికి కారణాలు చాలా ఉంటాయని.. కేవలం ఆర్‌బీఐ రెపో రేటు మాత్రమే అందుకు కారణం కాదని ఆర్‌బీఐ గవర్నర్‌గా మంగళవారం పదవీ విరమణ చేసిన శక్తికాంత దాస్ పేర్కొన్నారు. వరుసగా 11 ద్వైమాసిక పరపతి కమిటీ సమావేశాల్లో కీలక రేట్లను ఆర్‌బీఐ యథాతథంగా ఉంచిన సంగతి విదితమే. ఎప్పటికప్పుడు పరిస్థితులు, భవిష్యత్ అంచనాలను దృష్టిలో పెట్టుకునే 'సరైన నిర్ణయాల'ను పరపతి విధానాల్లో కనబరచినట్లు ఆయన అన్నారు. అందుబాటులో ఉన్న వనరుల రీత్యా అత్యుత్తమంగానే పనిచేసినట్లు ఎమ్‌పీసీ, ఆర్‌బీఐ, తాను భావిస్తున్నామన్నారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, వాణిజ్య మంత్రి పీయూశ్ గోయల్ మాత్రం వడ్డీరేట్లు తగ్గించాలని ఇటీవల బహిరంగంగానే వ్యాఖ్యానించారు కూడా.

యెస్ బ్యాంక్ సంక్షోభ సమయంలో: ఎస్‌బీఐ ఆధ్వర్యంలోని కన్సార్షియం సాయంతో ఆర్థిక వ్యవస్థపై యెస్ బ్యాంక్ సంక్షోభ ప్రభావాన్ని తగ్గించడానికి ప్రయత్నించామని దాస్ అన్నారు. ఆ ఉదంతంతో బ్యాంకులపై ఆర్‌బీఐ పర్యవేక్షణ మరింత పెరగాలన్న పాఠం నేర్చుకున్నామని పేర్కొన్నారు. తదుపరి ఆర్‌బీఐ పలు ఆంక్షలు తీసుకొచ్చింది. సైబర్ భద్రత కూడా భవిష్యత్‌లో అత్యంత అవసరమని ఆయన అన్నారు.

ఆర్థిక వ్యవహారాల కార్యదర్శిగా ఉన్న అజయ్ సేథ్‌కు రెవెన్యూ కార్యదర్శిగా అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ప్రభుత్వం మంగళవారం ఆదేశాలు జారీ చేసింది.

ముంబయిలోని ఆర్‌బీఐ ప్రధాన కార్యాలయంలో వీడ్కోలు చెబుతున్న గవర్నర్ శక్తికాంత దాస్

# ఐటీలోనే కొత్త ఉద్యోగాలు అధికం



హైదరాబాద్: నిరుద్యోగులకు కొంత ఉపశమనం కల్పించే అంశం ఇది. ఉద్యోగ నియామకాలపై వివిధ రంగాల కంపెనీలు సానుకూలంగా ఉన్నందున.. కొత్త సంవత్సరం ప్రారంభం నుంచే నియామకాలు బాగా పెరుగుతాయని మానవ వనరుల సేవల సంస్థ నివేదిక వెల్లడించింది. కొత్త ఉద్యోగాలు ఐటీ రంగంలోనే అధికంగా ఉంటాయని, ఆర్థిక సేవలు, స్థిరాస్తి రంగాలు కొంత ఫరవాలేదని తెలిపింది. మిగతా రంగాల్లో ఉద్యోగాల కల్పన తక్కువగా ఉంటుందని అంచనా. మ్యాన్‌పవర్‌గ్రూప్ నిర్వహించిన 'ఎంప్లాయ్‌మెంట్ అవుట్‌లుక్ సర్వే'లో ఈ విషయాలు వెల్లడయ్యాయి. దేశంలోని 3,000కు పైగా వ్యాపార సంస్థల నుంచి సేకరించిన సమాచారంతో రూపొందించిన ఈ నివేదిక ప్రకారం..

2025 జనవరి- మార్చిలో నియామకాల జోరు మొదలయ్యే అవకాశం ఉంది. దాదాపు 53% సంస్థలు పెద్దఎత్తున నియామకాలు చేపట్టబోతున్నట్లు వెల్లడించాయి. 31% సంస్థలు మాత్రం నియామకాలు స్థిరంగా ఉంటాయని చెప్పగా, 13% సంస్థలు మాత్రం తమ నియామకాలు ఇంతకుముందు కంటే తక్కువగా ఉంటాయని స్పష్టం చేశాయి.

రంగాల వారీగా

కొత్త ఉద్యోగాల్లో ఐటీ రంగానిదే అగ్రస్థానం. దాదాపు సగం కొత్త ఉద్యోగాలను ఐటీ కంపెనీలే కల్పిస్తాయి. ఆర్థిక సేవలు, స్థిరాస్తి సంస్థల నుంచి కొంత మెరుగ్గానే ఉద్యోగాల కల్పన ఉంటుంది. ఇతర రంగాల కంపెనీల్లో కొంత తక్కువగా కొత్త ఉద్యోగాలు ఉంటాయి. అధికంగా ఉద్యోగులను నియమించే సంస్థల్లో పెద్ద కంపెనీలు అగ్రభాగాన ఉంటాయి. చిన్న కంపెనీలు తక్కువ సంఖ్యలోనే కొత్త ఉద్యోగులను తీసుకునే అవకాశం ఉంది.

అధిక వృద్ధి మన దేశంలోనే

ప్రపంచ వ్యాప్తంగా ఉన్న పెద్ద ఆర్థిక వ్యవస్థల్లో అధిక వృద్ధి మన దేశంలోనే కనిపిస్తోందని, అదే ఇక్కడి కార్పొరేట్ సంస్థల ప్రణాళికల్లోనూ ఉందని మ్యాన్‌పవర్‌గ్రూప్ (భారత్, మధ్యప్రాచ్య దేశాలు) ఎండీ సందీప్ గులాటీ వివరించారు. కొత్త ఉద్యోగాల నియామకాల్లో అధిక విశ్వాసాన్ని స్థానిక కార్పొరేట్ సంస్థలు ప్రదర్శిస్తున్నాయని పేర్కొన్నారు. కృత్రిమ మేధ, ఇతర నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఐటీ కంపెనీలు అందిపుచ్చుకుంటున్నందునే, ఈ రంగంలో ఉద్యోగాల కల్పన అధికంగా ఉన్నట్లు తెలిపారు. దీనికి ఆర్థిక సేవలు, రియల్ ఎస్టేట్ రంగాలు కూడా జత కలుస్తాయని విశ్లేషించారు.

ఆసియా - పసిఫిక్‌లో

ఆసియా- పసిఫిక్ ప్రాంతంలో మనదేశంతో పాటు చైనా, సింగపూర్ దేశాల్లో ఉద్యోగ నియామకాలు అధికంగా ఉంటాయని ఈ నివేదిక వెల్లడించింది. హాంకాంగ్, ఆస్ట్రేలియా, జపాన్ దేశాల్లో నియామకాలు తక్కువగా ఉంటాయని పేర్కొంది.

# గూగుల్ 'విల్లో'..

## పరిష్కారం నిమిషాల్లో..

అంతర్జాతీయ సాంకేతిక దిగ్గజ సంస్థ గూగుల్, తాజాగా క్వాంటమ్ కంప్యూటింగ్ చిప్‌ను ఆవిష్కరించింది. దీని పేరు 'విల్లో'. శాంతా బార్బరాలో కంపెనీకి చెందిన ల్యాబ్‌లో దీనిని అభివృద్ధి చేశారు. అత్యంత సంక్లిష్ట గణిత సమస్యలకు కేవలం 5 నిమిషాల్లోపే ఇది పరిష్కారం చూపింది.

ప్రత్యేకత ఏమిటి?

ఇప్పటికే ఉన్న సూపర్ కంప్యూటర్లకు కూడా వేల కోట్ల(10 సెప్టిలియన్స్) ఏళ్లు పట్టే ఒక సమస్యను, ఈ చిప్ సులువుగా పరిష్కరించింది. ఒకటి పక్కన 25 సున్నాలు పెట్టినప్పుడు వచ్చే సంఖ్యను 10 సెప్టిలియన్స్‌గా వ్యవహరిస్తారు. విశ్వం వయసు కంటే ఇది అధికం. 30 ఏళ్లుగా క్వాంటమ్ ఎర్రర్ కరెక్షన్ అంశంలో సూపర్ కంప్యూటర్‌లో పరిష్కారం కాకుండా ఉన్న ఒక సమస్యను విల్లో చిప్ సులువుగా సమాధానం కనిపెట్టి ప్రకంపనలు సృష్టించింది. టెక్ ప్రపంచంలో ఇది అతిపెద్ద విప్లవమే.

ఎలా పనిచేస్తుందిసమాచారాన్ని అర్థం చేసుకోవడానికి సాధారణ చిప్‌లు బైనరీ భాష మీద ఆధారపడి పనిచేస్తాయి. బిట్స్ (0 లేదా 1)ను ఉపయోగిస్తాయి. 0 అంటే ఎలక్ట్రాన్ల ప్రవాహం లేకపోవడం, 1 అంటే వాటి ప్రసారం ఉండటం. 0, 1ని కలిపి బిట్ అంటారు. ఈ కోడ్‌లో 1 అనే అంకె రాయడానికి 001 అని రాయాలి.

భారత శక్తి

ఆదివారం, 9 ఫిబ్రవరి 2025

# పార్కు చేసిన బైక్ నుంచి రూ. 4.40 లక్షలు చోరీ

బెల్లంపల్లి, ఫి బ్రవరి8: పట్ట ణంలోని కూరగా యల మార్కెట్ వద్ద శుక్రవారం పార్కు చేసిన బైక్ నుంచి రూ. 4.40 లక్షలను ఇద్దరు గు ర్తుతెలియని వ్య క్తులు చోరీ చేశారు. వన్ టౌన్ ఎస్హెచ్వో దేవయ్య తెలిపిన వివరాల ప్రకారం బెల్లంపల్లి మండలం బట్వాన్పల్లి గ్రామానికి చెందిన దుర్గం వెంకటస్వామి అనే వ్యక్తి ం పట్టణంలోని ఎస్బీఐలో రూ. 4.40 లక్షలు విత్డ్రా చేశాడు. డబ్బులను తన ద్విచక్రవాహనం ట్యాంకు కవర్లో పెట్టుకుని కూరగాయలు కొనేందుకు కూరగాయల మార్కెట్ ఎదుట బైక్ను పార్క్ చేశాడు. ఈ సమయంలో ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు నెంబరు ప్లేటు లేని ద్విచక్రవాహనంపై వచ్చి పార్కింగ్ చేసిన బైక్లో నుంచి రూ. 4.40 లక్షలను ఎత్తుకెళ్లిపోయారు. వెంకటస్వామి కూరగాయలు కొనుక్కుని బైక్ వద్దకు వచ్చి ట్యాంకు కవర్లో డబ్బులు లేకపోవడంతో వన్టౌన్ పోలీస్స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తు న్నామని ఎస్హెచ్వో తెలిపారు. కాగ తన అన్న కూతురు వివాహం మరికొద్ది రోజుల్లో ఉండడంతో బ్యాంకు నుంచి డబ్బులు విత్డ్రా చేసినట్లు బాధితుడు వెంకటస్వామి ఆవేదన వ్యక్తం చేశాడు.

పార్కింగ్ చేసిన బైక్ ట్యాంకు కవర్ నుంచి రూ. 4.40 లక్షలు చోరీ చేసిన దుండగులు ముందస్తు ప్రణాళికతోనే చేసినట్లు నిర్ధారణ అయ్యింది. వెంకటస్వామి బ్యాంకు నుంచి డబ్బులు విత్డ్రా చేసినప్పటికీ నుంచి తన బైక్ వెనకాలనే దుండగులు క్యాప్ ధరించడంతో పాటు ముఖం కనిపించకుండా మాస్కులు ధరించి అనుసరించారు. చోరీకి అవకాశం కోసం చూస్తుండగా కూరగాయల మార్కెట్ వద్ద బైక్పార్క్ చేయడంతో ఇదే అదునుగా భావించి బైక్ ట్యాంకు కవర్లో నుంచి డబ్బులు ఎత్తుకెళ్లిన దృశ్యాలు సీసీ కెమెరాలో నమోదయ్యాయి. బ్యాంకు పరిసర ప్రాంతాల్లో, కూరగాయల మార్కెట్ చౌరస్తా వద్ద నంబరు ప్లేట్ లేని ద్విచక్రవాహనంపై అనుసరించి డబ్బులను దొంగలించిన సీసీ కెమెరా పుటేజీలను పోలీసులు పరిశీలించారు.

# పంట చేలల్లో సౌర విద్యుత్

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధాన మంత్రి కిసాన్ సురక్షా ఊర్జ ఏవం ఉత్థాన్ మహాభియాన్ (పీఎం కుసుమ్) పథకం ద్వారా రైతుల పంట పొలాల్లో సౌర విద్యుత్ ఉత్పత్తి యూనిట్లు ఏర్పాటు చేయనున్నారు. తెలంగాణ పునరుద్ధరణీయ ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ (టిజిరెడ్కో) దీని అమలుకు నోడల్ ఏజెన్సీగా ఉన్నది. ఈ సంస్థ రైతుల నుంచి దరఖాస్తులను ఆహ్వానించింది. రైతులకు అదనపు ఆదాయవనరులను సమకూర్చడం ద్వారా వారిని ఆర్థికంగా



బలోపేతం చేసేందుకు ఉద్దేశించిన ఈ పథకం కింద రాష్ట్రంలో 4,000 మెగావాట్ల సౌర విద్యుత్ను ఉత్పత్తి చేయాలని నిర్ణయించారు. ఇందులో 3,000 మెగా వాట్ల విద్యుత్ను రైతులు, సమష్టి, వ్యవసాయ క్షేత్రాల నిర్వహణ సంస్థలు, రైతుల సమూహం ద్వారా, 1000 మెగావాట్లను మహిళా సంఘాల ద్వారా ఉత్పత్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 400 మెగావాట్లు, కరీంనగర్ జిల్లాలో 100 మెగావాట్లు ఉత్పత్తి చేయాలని నిర్ణయించారు. జిల్లాలో రెండేసి మహిళా సంఘాలను ఎంపిక చేసి వాటి ద్వారా సౌర విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా ప్రభుత్వ స్థలాలు అందుబాటులో ఉన్న ప్రాంతాలను గుర్తించి, ఆయా ప్రాంతాల్లో మహిళా సంఘాలకు యూనిట్లను కేటాయిస్తున్నారు. కరీంనగర్ జిల్లా రామడుగు మండలం దత్తోజిపేట, వీణవంక మండలం ఘన్ముకులలో మహిళా సంఘాల ద్వారా సౌర విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను నెలకొల్పాలని నిర్ణయించారు.

# సిరిసిల్ల బ్రాండ్తో వస్త్రాల ఉత్పత్తికి ప్రణాళిక

సిరిసిల్ల, ఫిబ్రవరి 8 సిరిసిల్ల బ్రాండ్ తో వస్త్రాలు ఉత్పత్తి చేసే ప్రణాళిక తయారుచేయాలని, డెయిరీ ఉత్పత్తులు, టెక్స్టైల్ రంగాల్లో ఎగుమతుల కోసం చిత్తశుద్ధితో కృషి చేయాలని కలెక్టర్ సందీప్కుమా ర్ ఝా అన్నారు. జిల్లా స్థాయి ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భం గా కలెక్టర్ మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లా నుంచి ఎగుమతులు చేయడానికి వీలుగా అవకాశం ఉన్న రెండు, మూడు ఉత్పత్తులను గుర్తించి, వాటిని ప్రోత్స హించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. నాబార్డ్, ఎంఎస్ఎంఈలు జాతీయ డెయిరీ డెవలప్మెంట్ బోర్డు తో సమన్వయం చేసుకుంటూ పాల ఉత్పత్తులు, సిరి సిల్ల బ్రాండ్తో వస్త్రాల తయారీకి ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. సిరిసిల్ల జిల్లాలో యాక్టివ్గా ఉన్నా ఎఫ్పీవోలకు ఎక్కువగా మార్కెటింగ్ అందేలా చూడా లని సూచించారు. వస్త్ర పరిశ్రమ నుంచి ఎగుమతులు చేసేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించి నివేదికలు అందించాలని అన్నారు. టెక్స్టైల్ రంగంలో ప్రపంచ వ్యాప్తంగా ఎక్కడ ఎంతమేరకు డిమాండ్ ఉంది, ఏలాం టి వస్త్ర ఉత్పత్తులు ఎగుమతి చేయవచ్చు వంటి వివరా లను పరిశీలించాలని అన్నారు. చేనేత కార్మికులతో సమావేశాలు నిర్వహించడం, శిక్ష ణ అందించాలని పేర్కొన్నారు. యూనిక్ సెల్లింగ్ పాయింట్ ఉండాలని అన్నారు. జిల్లాలో ఉన్నా బీఎంసీ పూర్తి స్థాయిలో నడిచేలా చూడాలని దీనికి అవ సరమైన సహాయసహకారాలు అందిస్తామని అన్నారు. పాడి రైతులతో సంప్రదింపులు జరిపి కార్యాచరణ తయారు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు డైరెక్టర్ జనరల్ మంత్రిత్వ శాఖ కార్యదర్శి కేవీఎస్ శైలజ, టెక్స్టైల్ పార్క్ పరిశ్రమల అసోసియేషన్ అధ్యక్షుడు అన్నల్దాస్ అనిల్, జిల్లా పరి శ్రమల శాఖ అధికారులు పి హన్మంతు, ఎంఏ భారతి, లీడ్ బ్యాంక్ మేనేజర్ మల్లికార్జున్, పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్రెడ్డి, చేనేత జౌళి శాఖ ఏడీ సాగర్, విజయ డెయిరీ డీడీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఐక్య ఉద్యమాలతోనే ఇండ్ల స్థలాలు సాధ్యం

## దశల వారి ఉద్యమాలకు జర్నలిస్టులు సిద్ధం కావాలి

## జర్నలిస్టు హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు

## యుద్ధభేరి మోగించిన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు



ఖమ్మం బ్యూరో, భారత శక్తి, ఫిబ్రవరి 8 : మూడు దశాబ్దాల జర్నలిస్టుల సొంతింటి కల సహకారం చేసుకునేందుకు జర్నలిస్టులు ఐక్యతతో ఉద్యమాలకు సిద్ధం కావాలని ఖమ్మం స్తంభాద్రి జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు పిలుపునిచ్చారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు అధ్యక్షతన శనివారం జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సాధనకోసం జరిగిన యుద్ధభేరి సన్నహాక సమావేశంలో సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు పాల్గొని ప్రసంగించారు. అనేక ఏండ్లుగా జర్నలిస్టులు ఇళ్ల స్థలాల కోసం ఎదురుచూస్తున్నారని కానీ జరుగుతున్న పరిణామాలు తీవ్ర ఆందోళన కలిగించటం బాధాకరమని అన్నారు. ఇప్పటికే అనేకమార్లు మంత్రులను, అధికారులను సంప్రదించామని కానీ అనుకున్న లక్ష్యం ఇంకా నెరవేరలేకపోవడం బాధను కలిగిస్తుందన్నారు. మూడు ప్రధాన జర్నలిస్ట్ యూనియన్లు అయిన ఐజేయు, టీజేఎఫ్, ఫెడరేషన్ తో పాటు హౌసింగ్ సొసైటీ కృషితో అధికారుల ఆమోదంతో ఏ అడ్డంకి లేకుండా ఇండ్ల స్థలాలు వచ్చాయనుకున్న సందర్భంలో కుంటి సాకులతో అడ్డు పడడం తీవ్ర నిరాశలకు లోనయ్యామని అన్నారు. మూడు ప్రధాన యూనియన్లు, హౌసింగ్ సొసైటీ తో పాటు ప్రెస్ క్లబ్ కమిటీతో కలసి ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు ప్రెస్ క్లబ్ వేదికగా యుద్ధభేరి మోగించారు. ఈ కార్యక్రమంలో ఐజేయు ఉపాధ్యక్షులు మోహినుద్దీన్, టీజేఎఫ్ నగర ఉపాధ్యక్షులు అమరవరపు కోటేశ్వరరావు, పసుపులేటి సత్యనారాయణ, హెచ్ఎంటీవీ గణేష్, సీనియర్ సబ్ ఎడిటర్ అచ్చిరెడ్డి, ప్రెస్ క్లబ్ కోశాధికారులు నామా పురుషోత్తం, బిక్కి గోపి, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, జర్నలిస్ట్ నాయకులు టీఎస్ చక్రవర్తి, ఎస్.కె జానీపాషా, మేడి రమేష్, గోవింద్, సంతోష్, పాశం వెంకటేశ్వర్లు, పానకాలరావు, అంతోటి శ్రీనివాస్, ఖాసిం, ప్రభాకర్ రెడ్డి, మందుల వెంకటేశ్వర్లు, వేల్పుల నాగేశ్వరరావు, నరేష్, ఇనంపల్లి వెంకటేశ్వర్లు, అప్పారావు, వెంకట్ రెడ్డి, బాబు, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, బిక్షం, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ జర్నలిస్టుల సంక్షేమానికి డబ్ల్యూజేఐ కృషి:రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావికంటి శ్రీనివాస్

కరీంనగర్, ఫిబ్రవరి 8(భారత శక్తి):పత్రికారంగం ఎంతగానో విస్తరించినప్పటికీ, గ్రామీణ జర్నలిస్టుల స్థితిగతుల్లో ఎలాంటి మార్పు లేకుండా పోయిందని వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూజేఐ)రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావికంటి శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం సిరిసిల్ల జిల్లా కేంద్రంలో బీఎంఎస్ అనుబంధ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని లాంఛనంగా ఆయన ప్రారంభించారు. టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా కోశాధికారి గంగు సతీష్, సంయుక్త కార్యదర్శి దీకొండ అశోక్, కార్యవర్గ సభ్యుడు సిద్దోజు ప్రశాంత్ లు ఆ యూనియన్ లో తమ పదవులకు రాజీనామా చేసి రావికంటి శ్రీనివాస్ సమక్షంలో డబ్ల్యూజేఐ లో చేరారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ఒకటి రెండు ప్రధాన దినపత్రికలు మినహాయిస్తే, మెజారిటీ పత్రికలు గ్రామీణ జర్నలిస్టులకు లైన్ అకౌంట్లు కూడా ఇవ్వలేని దుస్థితి నెలకొని ఉందన్నారు. పనివేళలు, వేతనాలు లేని వ్యవస్థ జర్నలిజం రంగంలో కొనసాగుతుండడం దురదృష్టకరమన్నారు. గ్రామీణ జర్నలిస్టుల స్థితిగతులను అటు ప్రభుత్వాలు, ఇటు యాజమాన్యాలు విస్మరించాయని ఆయన ఆరోపించారు. గ్రామీణ జర్నలిస్టుల స్థితిగతుల్లో మార్పు తీసుకువచ్చేందుకు ప్రభుత్వం, యాజమాన్యాలపై ఒత్తిడి పెంచాల్సిన బాధ్యత జర్నలిస్టు సంఘాలపై



ఉందన్నారు. దురదృష్టవశాత్తు ఈ బాధ్యతను ఆయా సంఘాలు విస్మరించాయన్నారు.

తాము గ్రామీణ జర్నలిస్టుల సంక్షేమానికి పాటుపడతామని తెలిపారు. క్రమశిక్షణ, విలువలు, జర్నలిస్టుల సంక్షేమం కోసం డబ్ల్యూజేఐ నిబద్ధతతో పనిచేస్తుందని యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాడూరు కరుణాకర్, కార్యదర్శి శివరాత్రి ప్రమోద్ కుమార్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా డబ్ల్యూజేఐకి జర్నలిస్టుల నుండి విశేష ఆదరణ లభిస్తోందని చెప్పారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో సంఘాన్ని శక్తివంతంగా తీర్చిదిద్దడానికి కృషి చేయాలని కోరారు. సభ్యత్వ నమోదు ప్రారంభ కార్యక్రమంలో బొడ్డు పరుశరాములు, కటకం సంతోష్, కంకణాల శ్రీనివాస్,అల్లె రమేష్, నాయిని బాబు, రాపల్లి భాస్కర్, బుస్స రామనాథం, ఆకునూరి శంకర్, మడుపు మేఘనాధ రెడ్డి, భాస్కర్, దొంతుల రాజేశం తదితరులు పాల్గొన్నారు.

# భైంసా లో అక్రమంగా 362 క్వింటాళ్ల బియ్యం తరలిస్తున్న పీడీఎస్ బియ్యం పట్టివేత,






భారత శక్తి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 8: నిర్మల్ జిల్లా భైంసా లో పీడీఎస్ బియ్యం వ్యాపారుల గుండెల్లో రైళ్లు పరుగేతుతున్నాయి. పీడీఎస్ బియ్యాన్ని పాలిష్ చేసే సన్నగా చేసి అమ్మే వ్యాపార లింకులను నిర్మల్ జిల్లా పోలీసులు చేదించారు. ఏకంగా 362 క్వింటాళ్ల బియ్యం స్వాధీనం చేసుకున్నట్లు నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల వెల్లడించారు. శుక్రవారం రాత్రి సుమారుగా 9 గంట ప్రాంతం లో భైంసా లోని నిర్మల్ ఎక్స్ రోడ్ వద్ద కారు మలుపు తిరుగుతూ ఉండగా మహారాష్ట్ర వైపు నుంచి నిర్మల్ వైపుకు వస్తున్నటువంటి 12 టైర్ల పెద్ద లారీ దాని లోపల ఎక్కువ మొత్తంలో ఉన్న సరుకు తో దానిని ఢీ కొట్టి ఆగిపోవడం జరిగింది. అ కార్ యజమాని భైంసా లో కంప్లైంట్ ఇవ్వటం జరిగింది. లారీ డ్రైవర్ అనుమానాస్పదంగా సమాధానాలు చెప్పటం వల్ల జిల్లా ఎస్పీ కి సమాచారం అందించిన భైంసా పోలీస్ సిబ్బంది. వెంటనే స్పందించిన జిల్లా ఎస్పీ డాక్టర్.జానకి షర్మిల ఊటా ఉటిన ఒక ప్రత్యేక టీం నీ భైంసా కి పంపటం జరిగింది. ప్రత్యేక టీం ఎస్పి సూచనల మేరకు దానిలో ఉన్న బియ్యాన్ని పరిశీలించి అది పీడీఎస్ బియ్యాన్ని పాలిష్ చేసి సన్నగా చేసినవిగా గుర్తించారు. ఎస్పి సూచనలతో మొత్తం 362 సంచుల్లో ఉన్న 36 టన్నుల బియ్యాన్ని సీజ్ చేయటం జరిగిందనీ అన్నారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ జిల్లా నిర్మల్ జిల్లాలో గ్రామాల నుండి పీడీఎస్ రైస్ ని తక్కువ రేటుకు కొని జిల్లాలో వీరి ఆటలు సాగటం లేదు అని మహారాష్ట్ర లో అజ్ఞాత ప్రాంతంలో కొన్ని మిల్లుల్లో ఆ రైస్ని సన్నగా పాలిష్ చేసి తిరిగి కొన్ని బ్రాండ్ల పేరుతో అమ్మటానికి జిల్లాకి తీసుకు వస్తున్నారు. ఇట్టి వారి పైన చట్ట పరంగా కఠిన చర్యలుంటాయని తెలిపారు. ఈ కేసు లొ ఇంకా లోతుగా విచారణ కోసం భైంసా ఏ ఎస్పి అవినాష్ కుమార్ ఐపిఎస్ నీ నియమించి దీని వెనుక ఎవరున్నారో తెలుసుకుని కేసు చేయటం జరిగిందని తెలిపారు. చక చక్యంగా వ్యవరించిన ప్రత్యేక టీం లో పనిచేసినటువంటి పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# అభివృద్ధికి నోచుకోని కేవీకే

బెల్లంపల్లి, ఫిబ్రవరి 8: రైతులకు మెరుగైన సేవలు, ఆధునిక సాంకేతికతను చేరువచేయడంతో పాటు వివిధ అంశాల్లో మెరుగైనసేవలు అందించాలనే సంకల్పంతో మంచిర్యాల, కుమరంభీం ఆసిఫాబాద్ జిల్లాల రైతుల కోసం ఏర్పాటైన కృషి విజ్ఞాన కేంద్రం(కేవీకే) అభివృద్ధికి నోచుకోవడం లేదు. బెల్లంపల్లిలో కృషి విజ్ఞాన కేంద్రం ప్రారంభమైన ఏడేళ్ల నుంచి అభివృద్ధి కోసం నిధులు రావడం లేదు. దీంతో కేవీకే ఆవరణలో సాగుచేసిన పంటలకు రక్షణ కోసం ఎలాంటి ఫెన్సింగ్, ప్రహరీ లేకపోవడంతో పంటలు పశువులపాలవు తున్నాయి. భూమి చదును లేకపోవడంతో విత్తనోత్పత్తి చేయలేని పరిస్థితి నెలకొంది.

బెల్లంపల్లిలో 2018లో కృషి విజ్ఞాన కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. 50 ఎకరాల విస్తీర్ణంలో ఈ కేంద్రం ఏర్పాటైంది. ఇందులో రెండు కోట్ల రూపాయలతో కృషి విజ్ఞాన కేంద్రం భవనంతో పాటు రూ. 80 లక్షలతో రైతువసతి గృహాన్ని ఏర్పాటు చేశారు. ప్రొఫెసర్ జయశంకర్, రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో రైతులకు ఏడేళ్లుగా సేవలందిస్తోంది. కేవీకే ద్వారా రైతులకు ఆధునిక పద్ధతులపై శిక్షణ, చీడపీడల నివారణ, నూతన వంగడాలను అందించడం వంటివి కేవీకే శాస్త్రవేత్తలు చేస్తున్నారు.

# విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట

భీమారం, ఫిబ్రవరి 8 విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుం దని కలెక్టర్ కుమార్దీపక్ అన్నారు. మండల కేంద్రం లోని కేజీబీవీ పాఠశాలను సంద ర్శించారు. విద్యార్థినీలతో మాట్లాడారు. పదో తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలని సూచించారు. ఉపాధ్యాయులు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ ఉ త్తమ ఫలితాలు వచ్చేలా కృషి చేయాలన్నారు. అనంతరం భోజనశాలను పరిశీలించి మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్ను



ఆదేశించారు. సంబంధిత అధికారులు నిర్మాణాలను పరిశీలించాల న్నారు. అనంతరం పోతనపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించారు. నాణ్యమైన భోజనం అందిం చాలని సూచించారు. అనంతరం నర్సింగాపూ ర్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సం దర్శించారు. తాగునీరు, విద్యుత్, మూత్రశాల ను, తరగతి గదులను ఆధునీకరించేందుకు ప్రభుత్వం నిధులను మంజూరు చేసిందని, దీన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ కనకలక్ష్మీ, మహేష్, ఆర్ఐ స్రవంతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


# ఆప్ను చీపురుతో ఊడ్చేశాం.. బండి సంజయ్ షాకింగ్ కామెంట్స్

కరీంనగర్: ఢిల్లీ ఎన్నికల ఫలితాలపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ స్పందించారు. ఢిల్లీ ప్రజలు చీపురుతో ఆమ్ ఆద్మీ పార్టీని ఊడ్చేశారని విమర్శించారు. ప్రజాస్వామ్య బద్ధమైన పాలన ఢిల్లీ ప్రజలు కోరుకున్నారని చెప్పారు. ఇవాళ(శనివారం) కరీంనగర్లో బీజేపీ పట్టభద్రుల సంకల్పయాత్ర జరిగింది. కేంద్రమంత్రులు కిషన్రెడ్డి, బండి సంజయ్ ఈ యాత్రలో పాల్గొన్నారు. బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడారు. అవినీతి, కుంభకోణాలు, జైలు పార్టీలు తమకు వద్దని ప్రజలు అనుకున్నారని బండి సంజయ్ కుమార్ తెలిపారు.

ఢిల్లీలో కాషాయ జెండా ఎగురుతుందని ముందు నుంచి ఊహించిందేనని అన్నారు. మేధావివర్గం అంతా బీజేపీకి ఓటు వేశారని తెలిపారు. తెలంగాణలో కూడా అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో జరుగుతున్న మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో విజయం సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని మేధావివర్గం, ఉద్యోగ, ఉపాధ్యాయులు ఆలోచించి ఓటు వేయాలని కోరారు. శాసనసభలో ప్రజా సమస్యలపై ప్రశ్నించేది బీజేపీ ఒక్కటేనని బండి సంజయ్ పేర్కొన్నారు.

# ఉపాధి కార్మికుల బకాయిలు విడుదల చేయాలి

సిరిసిల్ల టౌన్, ఫిబ్రవరి8: దేశ వ్యాప్తంగా ఉపాధిహామీ కార్మికుల బకాయిలు రూ.6వేల కోట్లను కేంద్రంలో ని బీజేపీ ప్రభుత్వం వెంటనే విడదల చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు అన్నారు. శ సిరిసిల్ల పట్టణం కార్మిక భవనంలో విలేకరుల సమావేశంలో వేణు మాట్లాడారు. ఉపాధిహామీ పథకంలో దాదాపు లక్ష మంది కార్మికులు పని చేస్తున్నారని గత మూడు నెలలు నుంచి బకాయిలు చెల్లించడం లేదని అన్నారు. ఉపాధిహామీపై ఆధారపడి లక్షలాది కుటుం బాలు జీవనోపాధి పొందుతుండగా, కేంద్ర ప్రభుత్వం దాన్ని నిర్వీర్యం చేయడానికి ప్రయత్నిస్తోందని ఆరోపించారు. దేశ వ్యాప్తంగా ఉన్న ఉపాధిహామీ కార్మికులకు చెల్లించాల్సిన రూ. 6వేల కోట్లు బకాయిలను ఉద్దేశపూర్వకంగా కేంద్ర ప్రభుత్వం విడదల చేయడం లేదని అన్నారు. వామపక్షాల



ఆధ్వర్యంలో పురుడు పోసుకున్న ఉపాధిహామీని దెబ్బతీయడానికి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తోందని ఆగ్ర హం వ్యక్తం చేశారు. ఈ సీజన్లో ఉపాధిహామీని నమ్ముకునే కార్మికులు పని చేస్తున్నారని, 15 రోజుల లోపు బకాయిలు చెల్లించాల్సి ఉ ండగా, నెలలు తర బడి కూలీ డబ్బులు పెండింగ్లో ఉండడంతో కార్మి కులు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మొన్న జరిగిన పార్లమెంట్ సమావే శంలో ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఉపాధిహామీకి కేవలం రూ. 80వేల కోట్లు మాత్రమే కేటాయించి ఉపాధిహామీ కార్మికు లకు కేంద్రం అన్యాయం చేసిందని ఆరోపించారు. పూర్తి స్థాయి లో ఉపాధిహామీ పని కార్మికులకు ఉ పాధి కల్పించాలంటే దాదా పు రూ. 2లక్షల కోట్లు అవసరమన్నారు.

# రాష్ట్ర బీసీ మంత్రి గారు... హాస్టల్ సందర్శన లేనట్టేనా

## 16మండలాల్లో రెగ్యులర్ ఏం ఈ ఓ పోస్టుల ఖాళీ

## ప్రజా పాలనలో విద్యారంగం నిర్వీర్యం

## ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శ్రీకాంత్ నిలదిత




కరీంనగర్, ఫిబ్రవరి 8(భారత శక్తి):రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలనలో విద్యారంగ సమస్యలను నిర్వీర్యం చేసిందనీ, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జిల్లాలోని బీసీ హాస్టళ్ల సందర్శన లేనట్టేవుందనీ భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్ నిలదీశారు. శనివారం ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంకమ్మ తోటలోని జిల్లా కార్యాలయంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచినా విద్యారంగానికి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడంలో పూర్తిగా విఫలమైందనీ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే విద్యారంగానికి 15 శాతం రాష్ట్ర బడ్జెట్లో నిధులు ఇస్తామని చెప్పి మాట తప్పి విద్యారంగానికి కేవలం 6% మాత్రమే కేటాయిస్తున్న పరిస్థితి రాష్ట్రంలో ఉందనీ మండిపడ్డారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు అనేక సమస్యలతో , స్కాలర్షిప్ , ఫీజు రీయింబర్స్మెంట్ రాక ఇబ్బందులు పడుతావుంటే, రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. సంవత్సరకాలం గడిచినా ఇంతవరకు విద్యారంగానికి విద్యాశాఖ మంత్రిని కేటాయించిన దాఖలాలు కాంగ్రెస్ ప్రభుత్వానికి లేనట్లున్నాయని విమర్శించారు. విద్యారంగం సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అనే మాదిరిగా తయారు అయ్యాయని, దానికి రాష్ట్ర ప్రభుత్వమే కారణమన్నారు. ఎక్కడిక్కడ సమస్యలు పేరుకు పోతున్నా రాష్ట్ర ప్రభుత్వం కనీసం చర్చలు పెట్టిన దాఖలాలు రాష్ట్రంలో లేవనీ ఆరోపించారు. ప్రభుత్వ పాఠశాలలో చాలావరకు ఉపాధ్యాయ పోస్టులు ఖాళీ ఉన్నాయనీ, కరీంనగర్ జిల్లాలో 16 మండలాలు ఉంటే ఒక్క మండలానికి రెగ్యులర్ ఎంఈఓ లేని పరిస్థితి నెలకొందని విమర్శించారు. తక్షణమే ఖాళీగా ఉన్న మండల విద్యాధికారి పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే శాతవాహన యూనివర్సిటీలో దాదాపు 40 పైగా ప్రొఫెసర్ పోస్టులు ఖాళీగా ఉన్న ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. కరీంనగర్ జిల్లా వాసి, బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్ జిల్లాలో ఉన్న బీసీ కళాశాల హాస్టల్ లో అన్ని అద్దె భవనాల్లో కొనసాగుతున్న పరిస్థితి ఉందనీ, ఇంతవరకు మంత్రి హోదాలో సందర్శించింది లేదని ఆరోపించారు. అదేవిధంగా ఎస్ఆర్ఆర్ కళాశాల మాజీ విద్యార్థి అయినా గాని ఎస్ ఆర్ ఆర్ కళాశాల విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నా మంత్రి పొన్నం ప్రభాకర్ పట్టించుకోకపోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే జిల్లావ్యాప్తంగా ఉన్న విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనియెడల రానున్న రోజుల్లో మంత్రుల, ఎమ్మెల్యేల క్యాంప్ ఆఫీసులను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు నాగుల శ్రీజ జిల్లా ఉపాధ్యక్షుడు ఎల్కతురీ షాక్ నాయకులు శివ, కవిత, అంజలి తదితరులు పాల్గొన్నారు.

# స్వదేశీ మేళాకు మొదలైన భూమి పూజ  పనులు

**స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించే లక్ష్యంతో మేళా నిర్వహణ**

**భారీ ఎత్తున సందర్శించనున్న స్వదేశీ మేళా**

**5 వేల మందితో భారీ ఎత్తున స్వదేశీ జాగరణ మంచ్ 'జాబ్ మేళా : స్వదేశీ మేళా కన్వీనర్ రాజేశ్వరరావు**

కరీంనగర్, ఫిబ్రవరి 8(భారత శక్తి):

స్వదేశీ జాగరణ మంచ్ ఆధ్వర్యంలో ఈ నెల 11 నుండి 16 వరకు కరీంనగర్ లోని అంబేద్కర్ స్టేడియంలో తలపెట్టిన 'స్వదేశీ మేళా' కోసం శనివారం భూమి పూజ నిర్వహించారు . ఈ సందర్భంగా స్వదేశీ మేళా బాధ్యులు చల్మెడ రాజేశ్వరరావు , ముక్క హరీష్ బాబు లు మాట్లాడుతూ స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించాలనే లక్ష్యంతో మేళ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. 6 రోజుల పాటు జరిగే ఈ స్వదేశీ మేళాలో దాదాపు 2 లక్షల మంది పాల్గొనేలా పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ప్రధానంగా దేశీయ ఉత్పత్తులను ప్రదర్శించనున్నారు. 210కి పైగా స్టాల్స్ ను ఏర్పాటు చేస్తామని, ఉద్యోగాల కల్పన కోసం 120 కంపెనీలు స్వదేశీ మేళాలో స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నాయని తెలిపారు.. ఈనెల 9వ తేదీన ఉదయం 6 గంటలకు కరీంనగర్లోని పలు ప్రాంతాల మీదుగా సైకిల్ ర్యాలీ ని, 10 తేదీన 5 కె రన్ కార్యక్రమాన్ని చేపడుతున్నట్టు తెలిపారు. స్వదేశీ మేళా ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్వదేశీ మేళా బాధ్యులు మాధవరావు, నిరంజనా చారి , ఊట్కూరి రాధాకృష్ణారెడ్డి, గంప వెంకట్, కళ్లెం వాసుదేవ రెడ్డి , గోపికృష్ణ, పాక సత్యనారాయణ, నాగమల్ల వేణుమాధవ్, పుల్లూరి సంతోష్ అభిలాష్, అభిలాష్, మునీందర్, వేద పండితులు శ్రీ మంగళంపల్లి శ్రీనివాస్ శర్మ తదితరులు పాల్గొన్నారు.



# పి డి ఎస్ యు సురేష్ జిల్లా అధ్యక్షుడి నుండి రాష్ట్ర కార్యదర్శిగా నియామకం

(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, ఫిబ్రవరి 08: ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థుల ఐక్యత సంఘం ఆధ్వర్యంలో ఈనెల ఫిబ్రవరి 4 5 తేదీలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పట్టణ కేంద్రంలో పిడిఎస్ యు తెలంగాణ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ నిర్వహించడం జరిగింది. ఈ జనరల్ కౌన్సిల్లో కామారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా ఉన్న సురేష్ ని రాష్ట్ర కార్యదర్శిగా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ, విద్యార్థుల అసమాన త్యాగాల మీద ఏర్పడిన విద్యార్థి సంఘం తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను ఇచ్చినందుకు విద్యారంగ సమస్యలపై ప్రజా సమస్యలపై కార్మిక సమస్యలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై రాజీలేని సమరశీల పోరాటాలు నిర్వహిస్తానని సురేష్ పేర్కొన్నారు. అంతేకాకుండా మార్పు పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు విద్యార్థుల ఫీజుబకాయలు ఇవ్వకపోవడం ప్రభుత్వ వసతి గృహాలలో మెనూ ప్రకారం నిధులు విడుదల చేయకుండా విద్యార్థులను పౌష్టికాహారానికి దూరం చేయడం సరికాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమ విధానం మార్చుకోకపోతే విద్యార్థులు అందరిని చైతన్యం చేసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.



# దశదిన కర్మలకు హాజరైన మాజీ ఎంపీటీసీ రామూర్తి.



మణుగూరు, ఫిబ్రవరి 08 (భారతశక్తి): పట్టణంలోని సింగరేణి కార్మికుడు సుంకనపల్లి నాగరాజు తనయుడు మధు దశదిన కర్మలకు మాజీ ఎంపీటీసీ రావులపల్లి రామూర్తి హాజరై చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రాజీవ్ నగర్ కాలనీ లో నివాసం ఉంటున్న సింగరేణి కార్మికుడు సుంకనపల్లి నాగరాజు తనయుడు మధు వ్యక్తిగత కారణాలతో ఆత్మహత్య చేసుకున్న విషయం అందరికి తెలిసిందే. శనివారం దశదిన కర్మలు కావడంతో సీనియర్ రాజకీయ విశ్లేషకులు రావులపల్లి రామూర్తి ఆధ్వర్యంలో డాక్టర్ మర్రి బాలకృష్ణ, అడ్వకేట్ గద్దల సాంబశివరావు, జర్నలిస్ట్ కనుకు రమేష్, సింగరేణి కార్మికులు కాజీపేట కృష్ణ, కుమార స్వామి, మునిగాల రమేష్, సురేందర్, మేకల ఈశ్వర్, జి కుమార స్వామి పాల్గొని నివాళులు అర్పించారు.

# మోధీ విజన్ కు ఢిల్లీ ఫలితాలే నిదర్శనం: మాజీ మేయర్ సునీల్ రావు



కరీంనగర్, ఫిబ్రవరి 8(భారత శక్తి):దేశ ప్రధాని మోది విజన్ తో రాబోయో రోజుల్లో భారతదేశంలోనీ అన్ని రాష్ట్రాల్లో బిజెపికి తిరుగులేని మెజార్టీ ఇస్తారని, దానికి నిదర్శనమే ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు పార్టీకి పూర్తిస్థాయిలో మెజారిటీనీ ప్రజలు అందించారని, బిజెపి నాయకులు, మాజీ మేయర్ సునీల్ రావు డిల్లి ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. శనివారం మీడియా సమావేశంలో మేయర్ మాట్లాడుతూ దేశ భవిష్యత్తు బీజేపీదే అనేందుకు ఈ ఎన్నికల ఫలితాలే ప్రతిపక్ష పార్టీలకు సమాధానం ఇస్తున్నాయన్నారు. ఢిల్లీ ప్రజలు ఆప్ పార్టీని చీపురుతో చెత్త ను ఊడ్చినట్టు ఊడ్చేశారనీ ఆరోపించారు. కాంగ్రెస్ కు అక్కడ గుండు సున్న వచ్చిందనే విషయాన్ని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గుర్తించుకోవాలను సూచించారు. భవిష్యత్తు లో తెలంగాణ గల్లి నుంచి డిల్లి దాక బిజెపి కాషాయ జెండనే రెపరెప లాడుతుందనీ. 70 అసెంబ్లీ సీట్లలో దాదాపు 50 సీట్లకు దగ్గరగా బిజెపి ఎంఎల్ఏ లు గెలిచారనీ చెప్పారు.ఇది చారిత్రాత్మకమైన తీర్పని, సుమారు 27ఏళ్ల తరువాత డిల్లీ గడ్డమీద బిజెపి జెండా ఎగుర బోతుందనీ సంతోషం వ్యక్తం చేశారు.ఇదే పంథా కరీంనగర్ లో భవిష్యత్తులో రిపీట్ అవుతుందనీ, కేంద్ర మంత్రి బండి సంజయ్ సారథ్యంలో ఏ ఎన్నికలు వచ్చినా బిజెపి పక్షాన ప్రజలు నిలబడుతారనీ ఆశాభావం వ్యక్తం చేశారు.

# మహిళా కాంగ్రెస్ పట్టణ, మండల అధ్యక్షులు నియామకం

## రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలి ద్వారా నియామక పత్రాలు అందజేత



కరీంనగర్, ఫిబ్రవరి 8(భారత శక్తి):కరీంనగర్ జిల్లా మహిళా కాంగ్రెస్ జిల్లా, పట్టణ, మండల అధ్యక్షురాళ్ళుగా నియమించగా వారికి జిల్లా అధ్యక్షురాలు సత్య ప్రసన్న తో కలిసి రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతా రావు వారికి అందజేశారు..శనివారం హైదరాబాదులోని గాంధుబవంలో మహిళా కాంగ్రెస్ సమావేశం జరిగింది. ఈ సమావేశం అంతరం కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా మహిళా కమిటీలను ప్రకటించి, నియామక పత్రాలు అందజేశారు. హుజురాబాద్ టౌన్ ఎముల పుష్పలత, జమ్మికుంట టౌన్ పూదరి రేణుక, చొప్పదండి టౌన్ గుంటి స్వరూపలను, చిగురుమామిడి మండలానికి పోలు స్వప్న, హుజురాబాద్, పుల్ల రాధమ్మ, చొప్పదండి చులుముల స్వప్న, రాచపల్లి సరిత తిమ్మాపూర్ రాచపల్లి సరితలను, కరీంనగర్ జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాల్లుగా ఎండీ హసీనా, మారుపాక మంజుల, ఎన్నం రజితా రెడ్డి, కాల్వ స్వప్న లను మనకొండూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా కవ్వ పద్మ లను నియమించారు. ఈ పదవులన్నీ మహిళా కాంగ్రెస్ కమిటీ మెంబర్ షిప్ ఆధారంగా నియమించడం జరిగిందనీ సునితారావు తెలిపారు..కాంగ్రెస్ పార్టీకి, ప్రభుత్వానికి ఎల్లపుడూ సహాయ సహకారాలు అందించాలని ఆదేశించారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా పీఓ, ఏపీఓ, ఓపిఓ లకు మొదటి దఫా శిక్షణా కార్యక్రమ నిర్వహణ



(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, ఫిబ్రవరి 08: మెదక్ - నిజామాబాద్ - ఆదిలాబాద్ - కరీంనగర్ పట్టభద్రుల, ఉపాధ్యాయ నియోజక వర్గ ఎన్నికల దృష్ట్యా శిక్షణ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతున్నదని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పీఓ, ఏపీఓ, ఓపిఓ లకు మొదటి దఫా శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ఎన్నికలను పకడ్బందీగా, ఎన్నికల మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్వహించాలని తెలిపారు. ఈ నెల 27 న జరగనున్న మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ కరీంనగర్ పట్టభద్రుల, ఉపాధ్యాయ నియోజక వర్గాలకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల కోసం కేటాయించిన సిబ్బంది బాధ్యతగా విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు. శిక్షణ తరగతులో తెలిపిన ప్రకారంగా విధులకు హాజరుకావాలని తెలిపారు. ఈ నెల స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్నికల సామాగ్రి పంపిణీ చేయడం జరుగుతుందని, ఆయా పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన ప్రిసైడింగ్ అధికారులు, పోలింగ్ అధికారులు ఆయా సామాగ్రిని తీసుకొని పరిశీలించి కొని, కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు ఏర్పాటు చేసిన వాహనాల్లో వెళ్ళాల్సి ఉంటుందని తెలిపారు. పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న తదుపరి ప్రిసైడింగ్ అధికారి, పోలింగ్ సిబ్బంది ఎజెంట్లకు సీటింగ్ ఏర్పాట్లు, సీక్రెట్ కంపార్ట్మెంట్ ఏర్పాటు చేయాలని తెలిపారు. 27 న జరిగే ఎన్నికలు ఉదయం 8 గంటల నుండీ సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించాల్సి ఉంటుందని తెలిపారు. పోలింగ్ కు ముందు మాక్ పోలింగ్ ఎజెంట్ల సమక్షంలో నిర్వహించాలని, బ్యాలెట్ బాక్స్ లకు సీలింగ్ వేయాలని తెలిపారు. పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల లోపు బయటి వ్యక్తుల ఎవరిని కూడా అనుమతించకూడదని, 200 మీటర్ల లోపు ప్రచార కార్యక్రమాలు నిర్వహించకూడదని తెలిపారు. ప్రతీ 2 గంటలకు ఒకసారి పోలింగ్ వివరాలు ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ప్రకటించాలని తెలిపారు. పోలింగ్ ముగిసిన అనంతరం ప్రిసైడింగ్ అధికారి డైరీ సిద్ధం చేయాలని, అన్ని రిపోర్టులు తో పాటు, సీల్ వేసిన బ్యాలెట్ బాక్స్ లను రిసెప్షన్ కౌంటర్ లో అందజేయాలని తెలిపారు. ఈ శిక్షణలో ప్రిసైడింగ్ అధికారులు, పోలింగ్ అధికారులు నిర్వహించాల్సిన బాధ్యతలు, విధుల గురించి మాస్టర్ ట్రెయినర్స్ రామకృష్ణ, లక్ష్మణ్ లు వివరించారు. బ్యాలెట్ బాక్స్ సీలింగ్, వినియోగం పై ప్రాక్టికల్ గా వివరించారు. రెండవ శిక్షణ త్వరలో ఏర్పాటు చేయడం జరుగుతుందని సీపీఓ రాజారాం తెలిపారు. శిక్షణ తరగతులు హాజరు కాని ఉద్యోగులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఆర్డీఓ మన్నె ప్రభాకర్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడి దయానంద్, తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో నీటి అవసరాలపై ప్రత్యేక దృష్టి: జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి




కడప, ఫిబ్రవరి 8(భారత శక్తి ) : వేసవిలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో నీటి అవసరాలపై ప్రత్యేక దృష్టి సారించి.. తాగునీటి కొరత లేకుండా ముందస్తు ప్రణాళికలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలులో.. వేసవిలో పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో తాగునీటి అవసరాల సన్నద్ధతపై సంబంధిత మున్సిపల్, ఇంజనీరింగ్ అధికారులతో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేసవిని దృష్టిలో ఉంచుకుని పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని అన్ని ప్రాంతాలకు ఎలాంటి కొరత లేకుండా తాగునీటి సదుపాయం, అలాగే గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు నీటి కొరత లేకుండా ముందస్తు ఏర్పాట్లు సిద్ధం చేయాలన్నారు. మార్చి 20వ తేదీ లోపు పులివెందుల పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని అన్ని ప్రాంతాల్లో సమృద్ధిగా తాగునీరు అందేలా పెండింగ్ లో ఉన్న తాగునీటి సరఫరా పనులను పూర్తి చేయాలన్నారు. అందుకు సంబంధించి చేపట్టాల్సిన పనులకు ప్రతిపాదనలను అందజేసి త్వరితగతిన పనులను పూర్తి చేయాలన్నారు. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా అధిక నీటి ఎద్దడి పరిస్థితులు లేకపోయినప్పటికీ ఈ వేసవిలో అన్ని గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి అవసరాలకు సరిపడా ప్రత్యామ్నాయ ఏర్పాట్లకు సంబంధించి ప్రణాళికలను రూపొందించాలని ఆర్ డబ్ల్యూ ఎస్ ఇంజినీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పట్టణ, ప్రాంతాల్లో తాగునీటి అవసరాలతో పాటు రూరల్ ప్రాంతాల్లో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. జల్ జీవన్ మిషన్ ద్వారా చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుండి పులివెందుల మున్సిపాలిటీకి తాగునీరందించే పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పులివెందుల ఆర్డీవో చిన్నయ్య, ఆర్ డబ్ల్యుఎస్ ఎస్ఈ వీరన్న, ఈఈ విజయ్ భాస్కర్, పులివెందుల మున్సిపల్ కమిషనర్ రాముడు, ఈ ఈ చిదానంద రెడ్డి, పబ్లిక్ హెల్త్ ఈఈ రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

Printed,Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed at Sri Muktheswara Publications, D.No. 10-1-70/A, Lingojiguda, Opp. H.P Gas Agency, Karmanghat, Saroornagar ,RangaReddy( Dist.), Hyderabad - 500035, Telangana .Published at Plot No.43,Flat No.210,Raja Rjeswari APTS,HUDA Complex,Saroornagar,Ranga Reddy(Dist),Hyderabad.500035, Telangana
Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy